Pubilshed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 | సంచిక : 250 | మంగళవారం | ఏప్రిల్ 28, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 03 | Issue No : 250 | Tuesday | 28 APRIL 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## విద్యుత్ కొనుగోలు ఛార్జీలను యూనిట్‌కు రూ.4.60కు తగ్గించేలా ప్రణాళికలు

### రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పాదన పెంచడమే లక్ష్యం



- ఇంధన రంగంలో పరిశోధనకు ప్రత్యేక ఎనర్జీ యూనివర్శిటీ
- ఈవీ వాహనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన
- పీఎం సూర్య ఘర్, కుసుమ్ పథకాల అమలులో లక్ష్యాలను చేరుకునేలా కార్యాచరణ
- విద్యుత్ శాఖ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష

2 లో

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

ప్రజా ప్రయోజనాల కోసమే సంస్కరణలు తెస్తున్నామని ఆ సంస్కరణల అమలు కోసం టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసే అంశంపై నిరంతరం అధ్యయనం, జరుగుతూనే ఉండాలని స్పష్టం చేశారు. సోమవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ శాఖ పై సీఎం చంద్రబాబు సమీక్షించారు. వేసవిలో విద్యుత్ సరఫరా, 2026-27 ఏడాదిలో పవర్ ప్రొక్యూర్మెంట్ ప్లాన్, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించారు.

వేసవిలో ప్రతి రోజూ 275 నుంచి 285 మిలియన్ యూనిట్ల డిమాండ్ ఉంటుందని అంచనా వేసినట్టు అధికారులు చెప్పారు. ఈ నెలలో ఇప్పటి వరకు 6397 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను వినియోగించు కున్నామని వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే సుమారు 14 శాతం మేర విద్యుత్ వినియోగం పెరిగిందని తెలిపారు.



## ఆప్ ఎంపీల విలీనానికి రాజ్యసభ ఛైర్మన్ ఆమోదం

న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగు రాజ్యసభ ఎంపీల విలీనానికి సోమవారం రాజ్యసభ ఛైర్మన్ సి.పి రాధాకృష్ణన్ ఆమోదించారు. దీంతో బిజెపి ఎంపీల సంఖ్య 113కి పెరిగింది. ఆప్ బలం 3కి పడిపోయింది.కాగా, గత శుక్రవారం (ఏప్రిల్ 24) అశోక్ కుమార్ మిట్టల్, సందీప్ పాఠక్, రాఘవ్ చద్దా, హర్భజన్ సింగ్, స్వాతి మలివాల్, రాజేంద్ర గుప్తా మరియు విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నీలు బిజెపిలోకి వెళ్లనున్నట్లు చద్దా ప్రకటించారు.

## దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రత..

### అకోలాలో 46.9 డిగ్రీలు నమోదు

- నాగ్‌పూర్, విదర్భలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వేడిగాలులు
- దేశంలోని అన్ని ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని సూచన

న్యూఢిల్లీ: మహారాష్ట్రలోని అకోలా జిల్లాలో దేశంలోనే అత్యధికంగా 46.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగ్‌పూర్, విదర్భలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వేడిగాలులు వీచాయి. ఈ సంవత్సరం మార్చి నెల నుంచే ఎండలు మండిపోతున్నాయి. ఈ ఏప్రిల్ నెలలో ఉష్ణోగ్రతలు దాదాపు అన్ని ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటాయి. దీనితో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు.

- మిగతా 2లో..





## బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కీలక నిర్ణయం

ప్రజాభూమి ప్రతినిధి, తెలంగాణ : బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర స్థాయి కమిటీ మినహా అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిండెంట్ కెటిఆర్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. త్వరలో అన్నీ స్థాయిల కమిటీలను నియమించాలని ఆదేశించారు. కమిటీల నియామక బాధ్యతల్ని కెసిఆర్‌కు అప్పగించారు. కొత్త కమిటీలకు శిక్షణా తరగతులు నిర్వహించాలని సూచించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ కార్యవర్గ సమావేశం జరిగింది.

2 పేజీలో..



## ఢిల్లీ ఎక్సైజ్ కేసులో కోర్టుకు రాను

- అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ: ఢిల్లీ ఎక్సైజ్ శాఖ కేసులో తాను వ్యక్తిగతంగా కానీ, లాయర్ ద్వారా కానీ కోర్టుకు హాజరుకానని సోమవారం ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వెల్లడించారు. ఢిల్లీ హైకోర్టు జస్టిస్ స్వరణ కాంత శర్మకు రాసిన లేఖలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు.

- మిగతా 2లో..

## ‘జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్’...

### విశాఖ ఎయిర్ పోర్ట్‌లో మంత్రి నారా లోకేష్ కు ఘనస్వాగతం

- విశాఖపట్నం చేరుకున్న ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్
- విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికిన టీడీపీ నేతలు, కార్యకర్తలు
- ‘జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్’ అంటూ ప్లకార్డులతో స్వాగతించిన యువత
- ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొననున్న లోకేష్
- గూగుల్ ప్రతినిధులతో సమావేశం కానున్న ఐటీ శాఖామంత్రి



ప్రజాభూమి ప్రతినిధి, విశాఖపట్నం : రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం విశాఖపట్నం చేరుకున్నారు. నగర పర్యటన నిమిత్తం విమానాశ్రయానికి వచ్చిన ఆయనకు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ప్రతిఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు.టీడీపీ నేత చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో యువత వినూత్నంగా మంత్రికి స్వాగతం పలికింది.

‘జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్ (వైజాగ్)’ అంటూ ప్లకార్డులు ప్రదర్శించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.నగర పర్యటనలో భాగంగా మంత్రి లోకేష్ పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో జరగనున్న ఏయూ శతాబ్ది ఉత్సవాలకు ఆయన హాజరవుతారు.

2 లో

## టెక్నాలజీతో నాణ్యమైన వైద్యసేవలు

- వందల కిలో మీటర్ల దూరం నుంచి అందుబాటులోకి స్పెషలిస్టుల సేవలు
- దేశంలోనే తొలి టెలి-రోబోటిక్ సర్జరీ చేసిన నారాయణ-జీఎస్ఎల్ ఆస్పత్రులకు సీఎం అభినందన

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : టెక్నాలజీని సమర్థంగా వినియోగిస్తే వైద్య సేవలను ప్రజలకు మరింత సులభతరం చేయవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమ వారం క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబును నారాయణ మెడికల్ కాలేజీ-

- మిగతా 2లో..



## చేసేదేమీ లేక ‘గూగుల్’ క్రెడిట్ చోరీకి యత్నిస్తున్నారు

- పంచుమర్తి అనురాధ

- విశాఖకు గూగుల్ రావడం వెనుక లోకేష్ కృషి ఉందన్న అనురాధ
- గూగుల్ ప్రాజెక్టును వైసీపీ అడ్డుకోవాలని చూసిందని ఆరోపణ
- ఇప్పుడు క్రెడిట్ దొంగిలించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని ఆగ్రహం
- వాళ్లు గంజాయి తెస్తే, తాము గూగుల్ తెచ్చామన్న అనురాధ
- మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై ప్రశ్నల వర్షం


2 పేజీలో..



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : విశాఖపట్నంకు ప్రపంచ ప్రఖ్యాత సంస్థ గూగుల్ ఏఐ హబ్ రావడం వెనుక ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అవిరళ కృషి ఉందని, అయితే ఇప్పుడు ఆ క్రెడిట్‌ను దొంగిలించేందుకు

## ఇరాన్ క్షిపణి దాడులు..

- యూఏఈకి ఐరన్ డోమ్ వ్యవస్థను పంపించిన ఇజ్రాయెల్
- ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులను అడ్డుకోవడానికి సాయం కోరిన యూఏఈ
- ఐరన్ డోమ్ వ్యవస్థతో పాటు ఆపరేట్ చేసేందుకు సైన్యాన్ని పంపిన ఇజ్రాయెల్
- ఇజ్రాయెల్ ప్రధానికి యూఏఈ అధ్యక్షుడు ఫోన్



ఇరాన్ : ఇరాన్‌తో యుద్ధం జరుగుతున్న తరుణంలో, ఇజ్రాయెల్ తన ప్రధాన రక్షణ వ్యవస్థ ఐరన్ డ్రోమ్ వ్యవస్థను మొదటిసారి విదేశాలకు పంపించింది.

- మిగతా 2లో..



- కవిత పార్టీ అవసరమే లేదు: రేవంత్ రెడ్డి
- చచ్చిన శవానికి ఎంత అలంకరణ చేసినా వేస్ట్ అన్న రేవంత్
- రాష్ట్రంలో కొత్త పార్టీ అవసరమే లేదని వ్యాఖ్య
- బీఆర్ఎస్ ఉంటుందో, ఊడుతుందో అని ఎద్దేవా

## బీఆర్ఎస్ ఓ ‘చచ్చిన శవం’..

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ :

కొత్త ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిపోయిందని ఆయన అన్నారు. “చనిపోయిన శవానికి ఎంత అలంకరణ చేసినా ప్రయోజనం ఉండదు.. బీఆర్ఎస్ పరిస్థితి కూడా ఇప్పుడు అలాగే ఉంది” అంటూ విరుచుకుపడ్డారు. పదేళ్ల అహంకార పూరిత పాలన వల్లే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారని, దాని మనుగడే ప్రశ్నార్థకమైందని వ్యాఖ్యానించారు. ఇదే క్రమంలో కల్వకుంట్ల కవిత ప్రకటించిన కొత్త పార్టీపై పరోక్షంగా సెటైర్లు వేస్తూ.. రాష్ట్రంలో కొత్త పార్టీ పెట్టాల్సిన అవసరమే లేదని, అసలు ఉన్న పార్టీయే (బీఆర్ఎస్) ఉంటుందో, ఊడుతుందో తెలియని స్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త పార్టీలకు ప్రజలు అవకాశం ఇవ్వరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

# శాంతి చర్చల పేరుతో దొంగాట !

ప్రపంచం శాంతిగా ఉండడం అటు అమెరికాకుకు, ఇటు ఇజ్రాయిల్‌కు ఇష్టం లేనట్లుగా ఉంది. తానో శాంతి కాముకుడినని చెప్పుకున్న ట్రంప్ చేస్తున్న చర్యలు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచాన్ని అశాంతిలోకి నెట్టాయి. దాదాపు రెండు నెలలు కావస్తుందో. ఇరాన్‌పై దాడిని ప్రారంభించిన ఫిబ్రవరి 28 నుంచి ఏప్రిల్ 28 వరకు ..పరిస్థితులు గమనిస్తూ ఇద్దరూ రావణ కుంభకర్ణుల్లా ప్రపంచం మీద విరుచుకు పడుతున్నారు. ఇరాన్ ప్రత్యక్షంగా మిగతా దేశాలు పరోక్షంగా తీవ్రంగా దెబ్బతింటున్నాయి. అయినా రక్తం మరిగిన పులిలా ఈ ఇద్దరూ తమ పంతాన్ని వీడడం లేదు. యుద్ధ ముగింపు కోసం ఆడుతున్న నాటకాలు ప్రజలు గమనిస్తు న్నారు. శాంతి చర్చల పేరిట ఇరాన్‌ను గుప్పిట పెట్టుకోవాలని చూస్తున్నారు. గల్ఫ్ చమురు ఉత్పత్తిలో ఎదురవుతున్న అంతరాయం అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను కుదిపేస్తోంది. మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తలెత్తడానికి ముందు ఉత్పత్తి అయిన ముడి చమురుతో పోలిస్తే రోజుకు సుమారు 14.5 మిలియన్ బ్యారల్స్ ఉత్పత్తి నిలిచిపోయింది. అంటే ఘర్షణకు ముందు జరిగిన ఉత్పత్తిలో 57 శాతం పడిపోయిందని తెలుస్తోంది. పనిలోపనిగా భారత్ చైనాలను నరక కూపాలని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన మూర్ఖత్వాన్ని బయటపెట్టాయి. ఇరాన్‌పై ఒత్తడి పెంచడం తప్ప ఇప్పటి వరకు జరిగిన చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. రసాయన ఆయుధాలు ఉన్నాయని గతంలో ఇరాక్‌పై దాడి చేసి, ఇరాక్ అధ్యక్షుడు సద్దం హుస్సేన్‌ను బలి తీసుకున్నారు. అక్కడ రసాయన ఆయుధాలు లేవని తేలింది. ఇప్పుడు ఇరాన్‌లో యురేనియం ఉందని, అణ్వాయుధాలు ఉన్నాయని బుకాయించి ఇరాన్‌పై పనిగట్టుకుని దాడి చేశారు. దేశాధినేత ఖమేనని మట్టుపెట్టారు. రెండు నెలలుగా ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం ఏర్పడ్డా పట్టించుకోవడం లేదు. స్వదేశంలో ట్రంప్‌కు విపరీతమైన వ్యతిరేకత వస్తున్నా లెక్క చేయడం లేదు. ఈ క్రమంలో ఇస్లామాబాద్ వేదికగా శాంతి చర్చలు ముందుకు సాగడం లేదు. అమెరికా, ఇజ్రాయిల్ డబుల్‌గేమ్ ఆడుతున్నాయనే చర్చ నడుస్తోంది. ఓ వైపు శాంతి చర్చలంటూ దౌత్యం నడుపుతూ.. మరోవైపు అరేబియా సముద్రంలో అమెరికా యుద్ధ నౌకల్ని మోహరింప జేస్తోంది. హర్మూజ్‌పై పట్టు సాధించే ప్రయత్నం చేస్తోంది. ఇరాన్‌ను దిగ్బంధించే యత్నాలను యానుకో లేదు. ఇరాన్, అమెరికా మధ్య చాలా అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరినా, కొన్ని విషయాలు ఒప్పందానికి అడ్డంకిగా మారాయని తెలుస్తోంది. ముఖ్యంగా 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధిని నిలిపివేయాలన్న అమెరికా డిమాండ్‌ను ఇరాన్ అంగీకరించాల్సిందేనని ట్రంప్ పట్టుబడుతున్నారు. ఇదే అంశంపై విలేకరులతో మాట్లాడుతూ ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయకూడదన్నదే తమ ఏకైక లక్ష్యమని ట్రంప్ వెల్లడించారు. లెబనాన్‌లో కాల్పుల విరమణ ప్రకటించినా, ఇజ్రాయిల్ వైమానిక దాడులతో జనావాసాలపై విరుచుకుపడుతూనే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికాతో శాంతి చర్చలపై అనిశ్చితి నెలకొన్నదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం, బెదిరింపుల నడుమ ఆ దేశంతో చర్చలు అసాధ్యమని తేల్చి చెప్పారు. ఇదే విషయాన్ని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పెజెష్కియాన్ ఫోన్‌లో మాట్లాడారు.శాంతి చర్చలపై ఇరాన్ వైఖరిని స్పష్టం చేశారు. ఇరాన్ తన సార్వభౌమాధికారాన్ని వదులుకోదని, అలాగే ఒత్తిళ్లకు తలొగ్గి ఒప్పందాలు చేసుకోబోదని పెజెష్కియాన్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఉద్రిక్తతలకు అమెరికానే కారణమని పెజెష్కియాన్ పేర్కొన్నారు. అమెరికా అనుసరిస్తున్న చర్యలే చర్చలకు ప్రధాన అడ్డంకి ఆయన పాక్ ప్రధానితో చెప్పినట్లు ఓ మీడియా వెల్లడించింది. ఏప్రిల్ 13 నుంచి ఇరాన్ ఓడరేవులను అమెరికా నౌకాదళం దిగ్బంధించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం వల్ల ఇరాన్ ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇలాంటి దిగ్బంధనాల నడుమ పరస్పర నమ్మకాన్ని పునరుద్ధరించడం అసాధ్యమని పేజెష్కియాన్ వెల్లడించారు. అందుకే ఇరు దేశాల మధ్య చర్చలు జరగాలంటే ముందుగా అమెరికా ఆంక్షలను తొలగించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదన్న తన షరతును ట్రంప్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఇరాన్ తమను టెలిఫోన్‌లో సంప్రదించవచ్చునని, వారు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మాట్లాడవచ్చునని ట్రంప్ చెప్పారు. హార్ముజ్ జలసంధి నుంచి మందుపాతరలను తొలగించే పనిలో అమెరికా నౌకాదళం నిమగ్నమైందని ట్రంప్ తెలిపారు. ఇస్లామాబాద్ నుంచి వెళ్లిపోయిన తర్వాత ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాఘ్చీ స్పందించారు. ఇప్పటికే తాము ఒక ఫ్రేమ్ వర్క్‌ను పాకిస్తాన్‌కు అందించామని తెలిపారు. యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేందుకు ఇది ఒక మంచి మార్గమని ఆయన చెప్పారు. శాంతి చర్చలపై అమెరికాకు నిజంగా ఆసక్తి ఉందా అన్నది అనుమాన మేనని కూడా అన్నారు. ఇకపోతే త్రిడి, బెదిరింపు, స్వాధీనాల నడుమ ఒప్పందం ఎలా సాధ్యపడుతుందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రశ్నించారు. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో జరిపిన టెలిఫోన్ సంభాషణ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్య చేశారని ఇరాన్‌కు చెందిన మెహర్ వార్తా సంస్థ తెలిపింది. చర్చలు, కాల్పుల విరమణ సందర్భాల్లో అమెరికా పదేపదే ఉల్లంఘనలకు పాల్పడుతూనే ఉన్నదని, నిర్బంధాలకు తెగబడుతోందని ఆయన అన్నారు. ఇరాన్ ఓడరేవులపై నిషేధం కాల్పుల విరమణ అవగాహనకు తూట్లు పొడవడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ శుద్ధి చేసిన 400 కిలోల యురేనియంను తనకు అప్పగించాలని అమెరికా కోరుతుండగా ఇరాన్ ససేమిరా అంటోంది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా ఆంక్షలు ఎత్తివేసే వరకూ హార్ముజ్ జలసంధిని దిగ్బంధిస్తామని ఇరాన్ తేల్చి చెప్పింది. ఒప్పందం కుదిరే వరకూ నిర్బంధం కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటున్నారు. మొత్తంగా చర్చల పీటముడి వీడేలా లేదు. ప్రపంచం ప్రశాంతంగా నిద్రపోయేలా కూడా లేదు.

# విద్యుత్ కొనుగోలు ఛార్జీలను యూనిట్‌కు రూ.4.60కు తగ్గించేలా ప్రణాళికలు

విద్యుత్ వినియోగం పెరగడానికి వేసవితో పాటు పారిశ్రామిక వినియోగం కూడా పెరిగిందని అధికారులు వివరించారు. వచ్చే ఆరు నెలల కాలానికి విద్యుత్ కొనుగోళ్ల ప్రణాళికలను సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. ఏప్రిల్ 2025లో విద్యుత్ కొనుగోలు ధర రూ. 5.20 ఉండగా.. మార్చి 2026 నాటికి రూ. 4.90కు తగ్గించామని అధికారులు చెప్పారు. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల అమలవుతున్న తీరును అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.



**పునరుత్పాదక విద్యుత్ పై దృష్టి**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."విద్యుత్ కొనుగోళ్ల వ్యయం తగ్గాలి. ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో.. అలాంటి చర్యలన్నింటి పైనా అధికారులు దృష్టి పెట్టాలి. విద్యుత్ రంగంలో ఏయే దేశాల్లో ఎలాంటి కొత్త ఆవిష్కరణలు అమలు అవుతున్నాయో అధ్యయనం చేయాలి. ఈ ఏడాది చివరి నాటికి విద్యుత్ కొనుగోలు ధరను రూ. 4.60కు తగ్గించాలి. ఈ దిశగా విద్యుత్ శాఖాధికారులు దృష్టి సారించాలి. విద్యుత్ రంగంలో సహా ఏ రంగంలో నైనా ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతోనే సంస్కరణలు అమలు చేస్తున్నాం. ప్రజలకు మేలు చేయాలంటే టెక్నాలజీ వినియోగం అత్యంత అవసరం. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ నిరంతరం గుర్తు చేసుకోవాలి. విద్యుత్ లో రీసెర్చ్ అండ్ అనాలసిస్ కు పెద్ద పీట వేయాలి. దీని కోసం ట్రాన్స్ కో, జెన్కో వంటి సంస్థలు తమకున్న సీఎస్సార్ నిధులు కేటాయించాలి. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం నుంచి బడ్జెట్ కేటాయింపులు జరిపేలా చర్యలు తీసుకుంటాం.

పంప్డ్ స్టోరేజీ విధానంలో విద్యుత్ ఉత్పత్తిపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలి. ఎనర్జీ యూనివర్శిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. పొల్యూషన్ తగ్గేలా... పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాలి. 2028-29 నాటికి సగాని పైగా విద్యుత్ ఉత్పత్తి రెన్యూవబుల్ ఎనర్జీ ద్వారా వచ్చేలా చూడాలి. పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ఇప్పటి వరకు 52396 సోలార్ రూఫ్ టాప్ కనెక్షన్లు ఇచ్చాం. దీన్ని మరింత వేగవంతం చేయాలి. ఇకపై ప్రతి నెల 2 లక్షల పీఎం సూర్య ఘర్ కనెక్షన్లు ఇచ్చేలా చూడాలి. పీఎం కుసుమ్ పథకంలో భాగంగా ఇప్పటి వరకు 2.94 లక్షల కనెక్షన్లు ఇచ్చాం. మొదటి విడత పీఎం కుసుమ్ పథకాన్ని డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలి. ఇక ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, కొనుగోళ్లపై పెద్ద ఎత్తున ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి." అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్, విద్యుత్, ట్రాన్సుకో, జెన్కో, వివిధ డిస్కంలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# టెక్నాలజీతో నాణ్యమైన వైద్యసేవలు

ఆస్పత్రులు, జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ-ఆస్పత్రుల యజమాన్యాలకు చెందిన ప్రతినిధులు కలిశారు.

ఇటీవల తమ రెండు ఆస్పత్రులు కలిసి టెలి-రోబోటిక్ సర్జరీ నిర్వహించినట్టు సీఎం చంద్రబాబు దృష్టికి తెచ్చారు. టెలి-రోబోటిక్ సర్జరీ జరిగిన తీరును ఆయా మెడికల్ సంస్థల యాజమాన్యాలకు చెందిన ప్రతినిధులు సింధూర, గన్ని భాస్కరరావు సీఎంకు వివరించారు. నెల్లూరులోని నారాయణ హాస్పిటల్‌లో ఉన్న రోగికి రాజమహేంద్రవరం జీఎస్ఎల్ ఆస్పత్రి వైద్యులు రోబో ద్వారా సర్జరీ చేశామని... అలాగే జీఎస్ఎల్‌లో ఉన్న రోగికి నారాయణ ఆస్పత్రి వైద్యులు దూరం నుంచే శస్త్రచికిత్స నిర్వహించారని తెలిపారు. దేశంలోనే తొలిసారి ఈ తరహా సర్జరీ నిర్వహించినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా రెండు ఆస్పత్రుల యజమాన్యాలను సీఎం చంద్రబాబు అభినందించారు. టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే



దూరంగా ఉన్నా సరే నాణ్యమైన వైద్య సేవలు అందించవచ్చని ఈ సంస్థలు నిరూపించాయని సీఎం అన్నారు. రెండు రోజుల వ్యవధిలో నాలుగు సర్జరీలను విజయవంతంగా పూర్తి చేయడం విశేషమన్నారు. వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న రోగులకు కూడా ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించిన డాక్టర్లు ఎక్కడి నుంచైనా సర్జరీ చేయగలిగే ఈ సాంకేతికత భవిష్యత్తులో వైద్య సేవల రూపురేఖలను పూర్తిగా మార్చేస్తుందని సీఎం పేర్కొన్నారు.

# చేసేదేమీ లేక 'గూగుల్' క్రెడిట్ చోరీకి యత్నిస్తున్నారు: పంచుమర్తి అనురాధ

వైసీపీ నీచంగా ప్రయత్నిస్తోందని ఏపీ శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒకప్పుడు గూగుల్ ప్రాజెక్టును అడ్డుకునేందుకు కోర్టుల్లో పిటిషన్లు వేసి, వ్యతిరేకించిన వారే నేడు సిగ్గులేకుండా క్రెడిట్ కోసం పాకులాడుతున్నారని, 'క్రెడిట్ చోరీ' వైసీపీ సిద్ధాంతమని ఆమె విరుచుకుపడ్డారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ,

"ఉత్తరాంధ్రను ఆర్థికంగా, సాంకేతికంగా అగ్రగామిగా నిలపాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం. 2014లోనే విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా మార్చేందుకు ఆయన పునాదులు వేశారు. ఆయన కృషితో ఎన్నో అంతర్జాతీయ సంస్థలు తరలివచ్చి, వేలాది మంది యువతకు ఉద్యోగాలు వచ్చాయి. కానీ, 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్ర అభివృద్ధి పూర్తిగా స్తంభించింది. ప్రశాంతమైన విశాఖ నగరాన్ని గంజాయి, భూకబ్జాలు, కిడ్నాపులు, లిక్కర్ మాఫియాలకు అడ్డాగా మార్చారు. ప్రజలు భయంతో బతికే దుస్థితి కల్పించారు. ఐదేళ్ల పాటు విశాఖను సర్వనాశనం చేశారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**యువనేత కృషితోనే గూగుల్ సాకారం**

"2024లో చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అయ్యాక 'విజన్ 2047'లో భాగంగా విశాఖను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దే పనికి శ్రీకారం చుట్టారు. ఐటీ మంత్రి నారా లోకేష్, పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపి, గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో సఫలీకృతులయ్యారు. కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా, 610 ఎకరాల భూమి కేటాయించి, శంకుస్థాపనకు సిద్ధం చేయడం 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు నిదర్శనం. ఈ ప్రాజెక్టుతో విశాఖ 1 గిగావాట్ డేటా హబ్‌గా, ప్రపంచానికి డేటా సేవలు అందించే కేంద్రంగా మారనుంది. ఏఐ, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక రంగాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా 1.80 లక్షల ఉద్యోగాలు రానున్నాయి" అని అనురాధ వివరించారు.

**అప్పుడు అడ్డుకొని, ఇప్పుడు క్రెడిట్ అడుగుతారా?**

గూగుల్ ప్రాజెక్టును ఆపేందుకు గతంలో వైసీపీ విశ్వప్రయత్నాలు



చేసిందని అనురాధ ఆరోపించారు. "భూసేకరణను అడ్డుకోవాలని, రాయితీలు ఇవ్వొద్దని కోర్టుల్లో కేసులు వేశారు. విశాఖలో వచ్చేది గూగుల్ కాదని, అదొక గిడ్డంగి అని తక్కువ చేసి మాట్లాడారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతని, రాయితీలు ఇవ్వడంలో తప్పేంటని కోర్టు కూడా వైసీపీ నేతలకు మొట్టికాయలు వేసింది. అన్ని అడ్డంకులు దాటుకొని వస్తున్న ఈ ప్రాజెక్టు క్రెడిట్ ఇప్పుడు వాళ్లెలా తీసుకుంటారు?" అని ఆమె నిలదీశారు.

**గుడివాడ అమర్‌నాథ్‌కు సూటి ప్రశ్నలు**

మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను ఉద్దేశిస్తూ అనురాధ పలు ప్రశ్నలు సంధించారు. "అమర్‌నాథ్, మీ ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమనైనా తెచ్చారా? చంద్రబాబు తెచ్చిన వాటిని తరిమికొట్టిన మాట వాస్తవం కాదా? విశాఖను గంజాయి అడ్డాగా మార్చలేదా? మీ నాయకుడి విలాసాల కోసం రూ.600 కోట్లతో రుషికొండను బోడిగుండు చేసి ప్యాలెస్ కట్టలేదా? 22ఏ భూములను కబ్జా చేసి ఉత్తరాంధ్రను దోచుకోలేదా? భూ వివాదంలో మీ ఎంపీ కుటుంబాన్నే కిడ్నాప్ చేసిన ఘటన మర్చిపోయారా?" అని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం నారా లోకేష్ 5 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో పనిచేస్తున్నారని, ఈ అభివృద్ధి యాత్రను ఇక ఎవరూ ఆపలేరని ఆమె స్పష్టం చేశారు.

## 'జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్'...

ఈ వేడుకలకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు ప్రముఖులు విచ్చేస్తున్నారు. వారికి సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి లోకేష్ స్వాగతం పలుకుతారు.అనంతరం, ఈ రోజు రాత్రి నోవాటెల్ హోటల్‌లో గూగుల్ ప్రతినిధుల గౌరవార్థం ఏర్పాటు చేసిన తేనీటి విందులో మంత్రి లోకేష్ పాల్గొంటారు. ఐటీ శాఖామంత్రిగా ఆయన గూగుల్ ప్రతినిధులతో భేటీ కానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. రేపు (ఏప్రిల్ 28) విశాఖలో గూగుల్ డేటా సెంటర్ కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, విశాఖ నగరంలో కోలాహలం మిన్నంటుతోంది.

## బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కీలక నిర్ణయం

ఈ సమావేశంలో కెసిఆర్ మాట్లాడారు. తెలంగాణలో రైతుల పరిస్థితి దిగజారుతోంది. రాష్ట్రంలోని ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు. ప్రభుత్వానికి ధాన్యం కొనడానికి చేతకావడం లేదు. కాంగ్రెస్‌ది చిల్లర ప్రభుత్వం'అని ధ్వజమెత్తారు. మరోవైపు, కర్నాటక బిజెపి ఎంపి తేజస్వి సూర్య తెలంగాణపై చేసిన వ్యాఖ్యలపై కెసిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తేజస్వి సూర్య అలా మాట్లాడుతుంటే ఒక్కరూ నోరుమెదపలేదు. బిఆర్ఎస్ ఎంపి లు సభలో ఉంటే రణరంగం అయ్యేది. ఒక్క తెలంగాణ బిజెపి ఎంపి నోరు మెదపలేదు అని అన్నారు.

## దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రత...

ఈ వారం మొత్తం దేశంలోని అనేక ప్రాంతాల్లో రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని నాగ్‌పూర్‌లోని వాతావరణ శాఖ తెలిపింది. ఈ సంవత్సరం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 నుంచి 46 డిగ్రీల వరకు చేరుకోవచ్చని, కొన్ని ప్రాంతాల్లో 47 డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం దేశంలోనే అత్యధికంగా అకోలాలో 46.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపింది. అమరావతి (మహారాష్ట్ర)లో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడించింది. వాతావరణ శాఖ డేటా ప్రకారం, వార్ధాలో 46.4 డిగ్రీలు, యవత్మాల్‌లో 46 డిగ్రీలు, నాగ్‌పూర్‌లో 45.4 డిగ్రీలు, చంద్రాపూర్‌లో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. విదర్భ ప్రాంతంలో తీవ్రమైన వడగాలులు వీచాయని తెలిపింది. ఈ ప్రాంతంలో మంగళవారం వరకు ఈ వడగాలుల ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్న సమయాల్లో బయటకు రాకూడదని అధికారులు సూచించారు.



# ఢిల్లీ ఎక్సైజ్ కేసులో కోర్టుకు రాను

తన అంతరాత్మ ప్రకారమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేజ్రీవాల్ లేఖలో పేర్కొన్నారు.

ఈ నిర్ణయాన్ని తాను కోపంతోనే, అమర్యాదగానో తీసుకున్నది కాదని, బాధతో, వినయంతో తీసుకున్నట్లు చెప్పారు. న్యాయ వ్యవస్థపై తనకు నమ్మకం ఉందన్నారు. న్యాయ ప్రక్రియలో తాను సాధారణ పౌరులు ఎదుర్కొనే సమస్యలను లేవనెత్తినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో జస్టిస్ స్వరణ కాంత శర్మను తప్పించాలని కోరుతూ ఇటీవల కేజ్రీవాల్ కోరారు. అయితే ఆయన చేసిన అభ్యర్థనను ఏప్రిల్ 20వ తేదీన హైకోర్టు తిరస్కరించింది.

అఖిల భారతీయ అధివక్త పరిషత్ కార్యక్రమాలకు జస్టిస్ స్వరణ కాంత హాజరవుతున్నారని, ఆ సంస్థకు అధికార ప్రభుత్వంతో లింకులు ఉన్నాయని, అందుకే ఆ ఎక్సైజ్ కేసులో ఆ జడ్జీని తప్పించాలని కోరుతున్నట్లు గతంలో కేజ్రీవాల్ పేర్కొన్నారు. న్యాయమూర్తి ఇలాంటి కార్యక్రమాలకు హాజరవుతుంటే, నాకు న్యాయం జరుగుతుందని నేను ఎలా ఆశిస్తానని ఆయన అన్నారు. ఈ కేసులో ఎటువంటి పరిణామాలనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఇది గాంధేయ సత్యాగ్రహం రీతిలో సాగుతుందన్నారు.



## ఇరాన్ క్షిపణి దాడులు..

ఐరన్ డోమ్ వ్యవస్థతో పాటు సైనిక సిబ్బందిని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కి పంపించింది. యుద్ధం కారణంగా గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలు, ఇతర ఆస్తులపై ఇరాన్ దాడులు చేస్తోంది. ఇందులో భాగంగా యూఏఈపై నిరంతర క్షిపణి, డ్రోన్ దాడులు చేస్తోంది.ఇరాన్ దాడులను యూఏఈ తన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో అడ్డుకుంది. కానీ కొన్ని ఇరాన్ ఆయుధాలు కీలక మౌలిక వసతులపై దాడులు చేయడంతో యూఏఈ మిత్ర దేశాల సాయం కోరింది. దీనితో ఇజ్రాయెల్ తన ఐరన్ డోమ్ వ్యవస్థను యూఏఈకి పంపించింది. దానిని ఆపరేట్ చేసి రాకెట్లు, డ్రోన్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తమ దళాలను కూడా పంపించింది. ఇరాన్ దాడులు పెరగడంతో యూఏఈ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జయేద్ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూకు ఫోన్ చేశారు. ఆ తర్వాత ఐరన్ డోమ్ వ్యవస్థను యూఏఈకి తరలించాలని ఆదేశాలు వెళ్లాయి. దీనితో ఇరాన్‌కు ప్రధాన టార్గెట్‌గా మారిన అబుదాబికి భారీ ఊరట



లభించింది. దీనితో ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులను యూఏఈ ఈ ఐరన్ డోమ్ సహాయంతో అడ్డుకుంటోంది.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
మంగళవారం, ఏప్రిల్ 28, 2026


# పెట్రోల్ డీజిల్ సజావుగా సరఫరాకు పటిష్టమైన చర్యలు

**రెవెన్యూ పోలీస్ వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యేక టీమ్ ల ఏర్పాటు..**
**అపోహలను నమ్మి అవసరాలకు మించి కొనుగోళ్ళు చేయ్యదు..**
**40 శాతం అధికంగా సరఫరా చేసేందుకు ఆయిల్ కంపెనీలు సిద్ధం..**
**ఇంధన సరఫరా పరిస్థితిపై క్షేత్ర స్థాయిలో బంకులను పరిశీలిస్తున్నాం...**
**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
జిల్లాలో పెట్రోల్, డీజిల కు కొరత లేదని, ఆయిల్ కంపెనీల నుండి సాధారణ సరఫరా కంటే 40 శాతం అధికంగా సరఫరా చేస్తున్నారని వదంతులను నమ్మి అవసరాలకు మించి కొనుగోళ్ళు చేయడంతో ఇబ్బంది ఎదురవుతుందని పెట్రోల్, డీజిల్ ను సజావుగా సరఫరా చేసేందకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.పెట్రోల్ డీజిల్ సరఫరా పరిస్థితిని పరిశీలించేందుకు సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటించారు. తొలుత కొండపల్లి లోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ కంపెనిల నిల్వ కేంద్రాల ను సందర్శించి సంబంధిత అధికారుల నుండి స్టాక్ పరిస్థితిపై సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మైలవరం, విస్సన్నపేట తిరువూరు మండలాలలో పెట్రోల్ బంకులను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులు, పెట్రోల్ బంకుల నిర్వాహకులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్ డీజిల్ సరఫరా అంతరాయం లేకుండా కొనసాగేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 186 పెట్రోల్ బంకులు పనిచేస్తున్నాయన్నారు. సాధా రణంగా ప్రతి రోజు బంకులకు ఆయిల్ కంపెనీల నుండి 3 లక్షల లీటర్ల పెట్రోల్ 5 లక్షల లీటర్ల డీజిల్ సరఫరా చేయడం జరిగేదన్నారు. ఇంధన కొరత ఉందని రేట్లు పెరుగుతాయన్న దుష్ప్రచారం ముఖ్యంగా సోషల్ మీడియా వేదికల్లో జరుగు తున్న అసత్య ప్రచారాలు ప్రజల్లో అనవసర ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి అపోహలను ప్రజలు నమ్మవద్దని స్పష్టం చేశారు. అపోహలను నమ్మి అవసరాలకు మించి కొనుగోళు చేయడంతో పెట్రోల్ డీజిల్ సరఫరాలలో ఇబ్బంది ఎదురవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పెట్రోల్ బంకులలో 10 నుండి 40 శాతం వరకు ఇదనంగా సరఫరా చేసేందుకు ఆయిల్ కంపె నీలు సంసిద్ధత వ్యక్తం చేశాయన్నారు.

సరఫరా చేసిన డీజిల్ పెట్రోలు సజావుగా వినియోగదారులకు అందజేసేందుకు రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులతో ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రత్యేక టీమ్ లు



పెట్రోల్ బంకులను సందర్శిస్తూ, నిల్వలు, సరఫరా, వినియోగ పరిస్థితులను సమీక్షిస్తున్నాయని వివరించారు. జిల్లాకు అవసరమైన ఇంధనాన్ని సమయానికి అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడా సరఫరా లోటు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అవసరమైతే అదనపు ట్యాంకర్ల ద్వారా సరఫరా పెంచేందుకు చర్యలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.ప్రజలు అపోహలకు లోనై అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అధికంగా కొనుగోలు చేయడం వల్ల తాత్కాలికంగా పెట్రోల్ బంకుల వద్ద ఒత్తిడి పెరిగి, ఇతరులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉంటుందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, అవసరానికి తగినంత మాత్రమే ఇంధనం కొనుగోలు చేయాలని సూచించారు.జిల్లాలో ఇంధన సరఫ రా పూర్తిగా నియంత్రణలో ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం, ఆయిల్ కంపెనీలు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో సరఫరా వ్యవస్థను సమర్థంగా నిర్వహిస్తున్నామని చెప్పా రు. ఇంధన సరఫరాపై ఎలాంటి సమస్యలు ఎదురైనా సంబంధిత అధికారులకు తెలియజేయాలని, ఇందుకోసం కంట్రోల్ రూము ఏర్పాటు చేయడం జరిగిందని వినియోగదారులకు ఇబ్బంది తలెత్తిన పక్షంలో 91549 70454 నందు సంప్రదించవచ్చని సూచించారు. మరో ఒకటి రెండు రోజులలో డీజిల్ పెట్రోల్ అమ్మకాలు సాధారణ స్థితికి చేరుతాయని జిల్లాకలెక్టర్ డా.జి. లక్ష్మీశ తెలిపారు.

## పురమిత్ర యాప్ దుర్వినియోగం

**ప్రభుత్వం ప్రవేశపెట్టిన పురమిత్ర యాప్ ని సైతం లెక్కచేయకుండా తుంగలో తొక్కేసిన వార్డు సౌకర్యాల కార్యదర్శి జగదీష్ చేయని పనిని చేసినట్టు చూపించిన ఘనుడు**

ప్రజాభూమి నందిగామ:
నందిగామ పట్టణంలోని 18 వ వార్డు డివిఆర్ కాలనీ 9వ సచివాలయం పరిధిలో గత నెల వీధి దీపం వెలగడం లేదని పురమిత్ర యాప్ లో ఫిర్యాదు చేయడం జరిగింది, ఫిర్యాదుకు సంబంధిత సచివాలయం సెక్రెటరీ సమస్యను పరిష్కరించకుండా పరిష్కరించినట్టు పురమిత్ర యాప్ లో బ్లాక్ ఫోటో అప్లోడ్ చేసి ఫిర్యాదును మూసివేయడం జరిగింది. అటు ప్రభుత్వాన్ని ఇటు ప్రజలను మోసం చేస్తున్న సచివాలయం వార్డు సౌకర్యాల కార్యదర్శి . ప్రజల సమస్యలను దృష్టిలో




పెట్టుకొని ప్రభుత్వం పురమిత్ర యాప్ ను ప్రవేశపెడితే ఇటువంటి సెక్రెటరీలు దాన్ని దుర్వినియోగపరుస్తున్నారు. ప్రజలకు పురమిత్ర యాప్ పై ఎంతో నమ్మకం ఉంది కానీ ఇటువంటి సెక్రెటరీలు ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేస్తు న్నారు. ఇటువంటి సెక్రెటరీలు తప్పు చేయడానికి కారణం ఉన్నత అధికారుల పర్యవేక్షణ కొరవడింది అని కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ఇప్పటికీ కాలనీలో వీధి దీపాలు లేక చీకటి పడితే ఒక పక్కన గ్రామ సింహాలు పరో పక్కన చీకటి ప్రజలు నాన ఇక్కట్లు పడుతున్నారు. కాలనీ వాసులు వీధిదీపాలు వెలగడం లేదని సచివాలయం కి వెళ్లి వెనుతిరిగిన సంఘటన ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ చూస్తూనే వీధి దీపాల విషయంలో ఇంత నిర్లక్ష్యమా అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి ఇటువంటి సెక్రెటరీ పై తగు చర్యలు తీసుకొని కాలనీ వాసుల సమస్యలను పరిష్కారం చేసి న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

## నందిగామలో నూతన బిగ్ సి షోరూం ను ప్రారంభించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ప్రజాభూమి నందిగామ :
నందిగామ పట్టణం గాంధీ సెంటర్లో నూతన బిగ్ సి షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె షోరూం ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.





స్థానిక ప్రజలకు ఆధునిక సాంకేతిక పరికరాలు, నాణ్యమైన సేవలు అందించేందుకు ఈ షోరూం ఉపయోగపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.అలాగే వ్యాపార రంగం అభివృద్ధి చెందడం ద్వారా పట్టణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్ లక్ష్మీ షా కు వినతి పత్రం

**నందిగామలో రామలింగేశ్వర స్వామి భూముల ఆందోళన పై కలెక్టర్ లక్ష్మీ షా కు వినతి పత్రం అందించిన హిందూ సంఘాల నాయకులు,శివ భక్తులు**

ప్రజాభూమి నందిగామ :
ఎన్టీఆర్ జిల్లా నందిగామలో రామలింగేశ్వర స్వామి దేవాలయానికి చెందిన కోనేరు భూములపై ఆక్రమణల అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. శివుని భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారి పరిస్థితి ఏమైందో నందిగామ ప్రజలకు తెలుసని, ఇలాంటి ప్రయత్నాలు చేసిన ఎంతో మంది నామరూపాలు లేకుండా



పోయారని స్థానికులు చెబుతున్నారు.కోనేరు చుట్టూ ఉన్న ఆక్రమణలను తొలగించి దేవాలయ భూములను కాపాడాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాలు, శివ భక్తులు గత మూడు రోజులుగా ఆర్డీవో ప్రత్యేక కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు.ఈ నేప థ్యంలో, ఈరోజు ఆర్డీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ను కలిసిన హిందూ సంఘాల నాయకులు, శివ భక్తులు వినతిపత్రం సమర్పించారు. కోనేరు పరిసరాల్లో ఉన్న ఆక్రమణలను తొలగించాలని, ఇందుకు సంబంధించి హైకోర్టు ఆదేశాలు కూడా ఉన్నాయని కలెక్టర్కు వివరించారు.దేవాలయ భూముల పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## గోవులను రక్షించుకుందాం రండి...గోవులను జాతీయ ప్రాణిగా ప్రకటించాలి...

**బిజెపి ఆధ్వర్యంలో గోవుల సంరక్షణ కోసం గో సన్మాన్ అభియాన్ కార్యక్రమం**



ప్రజాభూమి పోరుమామిళ్ల :
గోవులను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని గోవుల అక్రమ రవాణాను అరికట్టి, వాటిని రక్షించుకుందాం అంటూ బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. హిందువులు గోవులను దైవంగా భావించి పూజలు చేస్తారు. అలాంటి గోమాతలను అక్రమంగా రవాణా చేస్తున వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాశినాయన మండల బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన నరసాపురంలోని గోవుల సంరక్షణ కోసం గో సన్మాన్ అభియాన్ కార్యక్రమాన్ని బిజెపి ఆధ్వర్యంలో తహసిల్దార్ లక్ష్మీనారాయణ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు బిజీవేముల నారాయణ రెడ్డి,భారతీయ జనతా యువ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గోవులను అక్రమంగా తరలిస్తూ వధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .గోవుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. దేవతగా పూజించే గోవులను చంపడం చట్టప్రకారం నేరమని చెప్పారు. వాటి రక్షణ కోసం తగు చర్యల తీసుకోవాలని నిర్దాక్షిణ్యంగా వధకు గురవుతున్న గోవుల ప్రాణాలను రక్షించాలని, భారత ప్రభుత్వం కఠినమైన చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఎదురు భాస్కర్ రెడ్డి, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షుడు పోలేరు, బిజెపి నాయకులు నాగార్జున రెడ్డి, ప్రతాప్ రెడ్డి, అభిలాష్,శివ, చిన్న ఓబయ్య పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# వరదలై పారుతూ నేల పాలవుతున్న తాగునీరు

ప్రజాభూమి నందిగామ :
నందిగామ మండలం అంబారుపేట ఎన్ హెచ్ 65 జాతీయ రహదారి వద్ద కీసర నుండి నందిగామ కు వచ్చే ముఖ్యమైన త్రాగునీరు పైప్ లైన్ లీకేజీ అయి వారం రోజులకు పైగా అవుతుంది.జాతీయ రహదారి రోడ్ సైడ్ అలా నీళ్లు ఉండటం వల్ల ప్రమాదలు జరిగే అవకాశాలు ఉన్నాయి అంటు వాపోతున్నారు వాహనదారులు *వరదలై పారుతున్న పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు మున్సిపల్ శాఖ అధికారులు. ప్రభుత్వం వేసవికాలంలో నీటి కొరత రాకుండా తగు చర్యలు తీసుకోవాలని హుకుం జారీ చేసిన ఇటువంటి పైప్ లైన్ లీకేజీ వల్ల నేలపాలు అవుతున్న త్రాగునీటిని పట్టించుకోకపోవడంపై గల కారణాలు ఏంటి ? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. *ఈ అధికారులు ఎక్కడా త్రాగునీరు పైప్ లైన్ లీకేజీ అయినా రోజులు తరబడి నెలలు తరబడి గుంతలు తవ్వి పని చేయకుండా అలాగే వదిలేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి త్రాగునీరు వృథా అవ్వకుండా లీకేజీను త్వరితగతిన పూర్తిచేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు వాహనదారులు కోరుకుంటున్నారు





## సివిల్స్ లో సత్తా చాటిన ట్రాఫిక్ సిఐ కుమార్తె హర్షిత మేధర

**గాంధీజీ నగరపాలక హైస్కూల్.పూర్వ విద్యార్థులు ఆత్మీయ సత్కారం**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో గణపతి రావు రోడ్ లో ఏఎస్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో.సివిల్ సర్వీస్.పరీక్షల్లోజాతీయస్థాయి 520వ ర్యాంకు సాధించిన హర్షిత గాంధీజీ నగరపాలక కళాశాల 1988. 1989 బ్యాచ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు పూర్వ విద్యార్థి అయిన విజయవాడ ట్రాఫిక్ విభాగంలోపని చేస్తున్న మేధర.సుధాకర్ .కుమార్తె అయినా హర్షిత కు పూర్వ గాంధీజీ.విద్యార్థులు ఘనంగాసన్మానించుకున్నారు హర్షిత విద్యాభ్యాసం అంతా విజయవాడలోనే కొనసాగినది ఆమె తల్లి చంద్ర లీల గృహిణి 20201లో బీటెక్ పూర్తి (కంప్యూటర్ సైన్స్) పూర్తి చేసిన హర్షిత సివిల్స్ పై తల్లిదండ్రుల ప్రోత్సహంతో దృష్టి సారించినది నాలుగవ ప్రయత్నంలో విజయం సాధించిన హర్షితకు శాలువాతో పూల బొకేతో సన్మానించినారు ఈ కార్యక్రమంలో .రాష్ట్ర వైఎస్ఆర్సిపి మైనారిటీ కార్యదర్శి బాజీ బాబా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కుమార్ స్వామి సెక్రటరీ సతీష్ కుమార్. ఎస్.కె కాజా మధు తిలక్రాం సింగ్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ హరి పాషా చంద్ర నయర్ బాషా నాగరాజు నాగరాజు వానపల్లి కృష్ణారావు అప్పారావు అక్బర్ మల్లీ దేవేంద్ర అంజద్ భాషా కాజా షబ్బీర్ అలీ అన్వర్ ఆదిల్ షావుకారు సయ్యద్ అబ్దుల్ నాజర్ శుభాకాంక్షలు తెలియజేసినారు.





## రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడుకి ఘన నివాళులు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద రాజా వాసి రెడ్డి వెంకటాద్రి నాయుడుకి ఘన నివాళులర్పించారు కమిషనర్ ధ్యానచంద్ర. సోమవారం ఉదయం రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చిత్రపటానికి పూలను మాలలు అర్పించి సిబ్బందితో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యాన చంద్ర మాట్లాడుతూ రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు, అమరావతి ప్రాంత అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన గొప్ప పరిపాలకుడు మరియు దాతృత్వ గుణం కలిగిన నాయకుడని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, సామాజిక అభివృద్ధి కోసం రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నేటి తరానికి రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జీవితం స్ఫూర్తిదాయకమని, ప్రజాసేవలో నిబద్ధతతో పని చేయాల్సిన అవసరాన్ని రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చూపించిన మార్గం ద్వారా గ్రహించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఏ రవీంద్రరావు, డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ కే. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, సూపరింటెంట్ ఇంజనీర్ (వర్క్స్) వి. చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ.శ్రీధర్, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాల కృష్ణ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డి.హరీష్, బయాలజిస్ట్ వి.కామేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంక్ గుడమ్ (గిడ్డంగి) శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కాగిత కృష్ణ ప్రసాద్


ప్రజాభూమి పెడన
ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ మరియు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గు న్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతుల సంక్షేమం మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కీలకమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ సంఘాల పాలకవర్గం సమర్థవంతంగా పనిచేయడం ద్వారా రైతులకు మెరుగైన సేవలు, ఆర్థిక సహాయం అందించవచ్చని, తెలిపారు..కేడీసీసీ బ్యాంకు చైర్మన్ శ్రీ నెట్టెం రఘురాం మాట్లాడుతూ, సహకార సంఘాల ద్వారా రైతులకు సకాలంలో రుణ సౌకర్యాలు, వ్యవసాయ ఇన్పుట్లు అందించడంలో పాలకవర్గ సభ్యుల బాధ్యతలు అత్యంత కీలకమని అన్నారు. ఆర్థిక వ్యవహారాలు, రైతులకు అందించే సేవలు మరియు ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై వివరణాత్మక ప్రజెంటేషన్లు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



## లైబ్రరీని పునర్నిర్మాణం చేయాలి. బాజీ బాబా

**ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్. ఎస్.ఇలక్కియా. నిమర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి మైనారిటీ కార్యదర్శి. బాజీ బాబా**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
విజయవాడపశ్చిమనియోజకవర్గం 55వ డివిజన్ వించిపేట నైజాంగేట్.సెంటర్లో గల సానిటరీ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ప్రక్కన గత దశాబ్దాల నుండి డివిజన్లో పేద మధ్య తరగతి పిల్లలకు పెద్దలకు లైబ్రరీ పేపర్ పుస్తక.ఆఫీస్.లైబ్రరీరెండుసంవత్సరాల నుండి ఆ లైబ్రరీని మూసేసి ఆ స్థానంలో జనన మరణ కార్యాల య ము తెరిచినారు గత ప్రభుత్వంలో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు నేడువేసవి సెలవులలో పిల్లలకు పెద్దలకు కంప్యూటర్ శిక్షణ పుస్తక పఠనము వేసవి సెలవుల్లో ప్రత్యేక శిక్షణా తరగతులు పెట్టేవారని తెలియజేశారు కూటమి ప్రభుత్వంవచ్చినతర్వాత.ఆకార్యక్రమాలకు గాలికి వదిలేసినారు కావున జిల్లాజాయింట్. కలెక్టర్ మరియుఉమ్మడికృష్ణాజిల్లాగ్రంధాలయసంస్థవారు.లైబ్రరీనూతనంగాయధాస్తితంగా నడపవలసిన గా విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు షేక్ సుభాని జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ ఉస్మాన్ తదితరు నాయకులు పాల్గొన్నారు.



## జిల్లాలో కీలక బాధ్యతలు నిర్వహించే స్థానాలలో ప్రభుత్వ ఉద్యోగుల కొరత

**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం, రామచంద్రపురం కొత్తపేట ఆర్డీవోలకు వారి ఉద్యోగ నయామకాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో హైకోర్టులో వారికి వ్యతిరేకంగా తీర్పు రావడంతో వారు కోర్టు ఆదేశాల మేరకు ప్రధాన కార్యదర్శి వారిని ఆశ్రయించి వేరే పోస్టులలో నియమించడంతో స్థానికంగా మూడు ఆర్డీవో పోస్టులు రెండు నెలలుగా ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా పది మాసాలు క్రితం జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి పదవి విరమణ చేయడంతో ఖాళీ అయిన పోస్టులో ఇప్పటి వరకు ఎవరిని నియమించలేదు. ప్రస్తుతం ఏపీ గవర్నమెంట్ లో ప్రతి శాఖలో నూటికి 35 శాతం సిబ్బంది మాత్రమే ఉద్యోగ విధులు నిర్వహించడం జరుగుతోంది. 4 సంవత్సరాల క్రితం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడినప్పటికీ ఉమ్మడి జిల్లా కేంద్రం కాకినాడ నుండి దాదాపు 20 శాఖలు స్థానికంగా జిల్లా కార్యాల యాలను ఏర్పాటు చేయలేదు.

కేవలం ప్రతి సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి ఆయా కార్యాలయాల నుండి ఎవరో ఒక ఉద్యోగిని అమలాపురం పంపించి కాలయాపన చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ వారు ఒక్కరే మొత్తం విధులు బాధ్యతలు నిర్వహించడం అదేవిధంగా పర్య వేక్షించడం ఆయనకు పెద్ద సవాలుగా మారిం ది. ఇటీవలనే మొన్నటి వరకు విధుల్లో కొనసా గిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి పదోన్నతి పై అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్గా నియమిం పబడ్డారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పోస్టులో కేవలం పక్షం రోజుల కాల వ్యవధిలో వైఖోమ్ నిధియా దేవి వారిని నియమించడం జరిగింది.

అదే విధంగా జిల్లాలో పలు జిల్లా, డివిజన్ మండల స్థాయిలలో పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం కీలక పోస్టులలో ఖాళీగా ఉన్న ఉద్యోగుల నియ మాకా ఓలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అదేవిధంగా జిల్లా ప్రజానీకం తమ తమ సమస్యలు పరిష్కరించుకోవడంలో ఉద్యోగుల కొరత సమస్య తీవ్రంగా ఉందని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ఖాళీగా ఉన్న పలు ముఖ్య ఉద్యోగాల భర్తీకై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని జిల్లా ప్రజానీకం ముక్తకంఠంతో కోరుతున్నారు.

## బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల్లో భద్రతా ఏర్పాట్లపై అవగాహన కార్యక్రమం



**ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి ఎస్సై శుభ శేఖర్ ఆధ్వర్యంలో స్థానిక బ్యాంక్ మేనేజర్లు మరియు ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల ప్రతినిధులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకులు మరియు ఫైనాన్స్ సంస్థల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాల ఏర్పాటు, సమగ్ర భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరంపై వివరించారు. అలాగే నిధుల భద్రత, అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండటం, రాత్రి సమయాల్లో ప్రత్యేక జాగ్రత్తలు పాటించడం వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. ఎటువంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్యాంక్ మరియు ఫైనాన్స్ సంస్థల మేనేజర్లు పాల్గొన్నారు.

## సూపర్ ఎలినినోను ఎదుర్కొనేందుకు రైతు సిబ్బందికి శిక్షణ



**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలంలో రైతుసేవా కేంద్ర సిబ్బంది, గ్రామ వ్యవసాయ-ఉద్యాన సహాయకులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి రెండు రోజుల శిక్షణలో భాగంగా మొదటి రోజు కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి జే. భవాని శిక్షణలో పాల్గొనలేకపోవడంతో, నూజివీడు వ్యవసాయాధికారి పలగాని చెన్నారావు ఆధ్వర్యంలో శిక్షణ జరిగింది. సూపర్ ఎలినినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్ సీజన్లో పాటించాల్సిన సాగు విధానాలు, వర్షాభావం--ఎండ పరిస్థితుల్లో నేల, నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం అమ్మవారిగూడెంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి పంటల సరళిపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కె. జ్యోతి ప్రియాంక, ప్రకృతి వ్యవసాయ ఇంచార్జి అల్లన్నా రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏప్రిల్ 29న మండల సర్వసభ్య సమావేశం

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 29వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అబ్దుల్ సలాం తెలిపారు. ఈ సమావేశం మండల అధ్యక్షురాలు గోళ్ళ అనూష అధ్యక్షతన జరుగుతుందని చెప్పారు. మండ లంలోని వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ స్థాయిలో అమలవుతున్న పథకాల పురోగతిపై సమీక్ష జరగనుంది. అలాగే ప్రజల సమస్యలు, గ్రామ పంచాయతీల అవసరాలపై చర్చించనున్నారు. సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు.

## వేసవి బడి ప్రారంభం



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల పైడిమెట్టలో సోమవారం వేసవి బడి ప్రారంభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు తెలిపారు. ఈ కార్యక్రమ గౌరవ జిల్లా కలెక్టర్ వారి మానస పుత్రిక అని చెప్పారు. దీని ప్రధాన ఉద్దేశ్యం స్లో లెర్నర్స్ ను ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు పాఠశాలకు రప్పించి వారిలో తెలుగు, ఆంగ్లం, గణితం వృద్ధి చెందించుటకు తగిన కృత్యాధార బోధన చేయడం జరుగుతుంది. దీనికి గాను స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన విద్యామిత్రలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యామిత్రలుగా కొప్పాక బేబీ, ముప్పిడి సత్యవతి ముందుకు వచ్చినట్లు చెప్పారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన విద్యామిత్రలను గ్రామస్తులు అభినందించారు. పేరెంట్స్ కూడా ప్రతి రోజు క్రమం తప్పకుండా తమ పిల్లలను వేసవి బడికి పంపాలని ప్రధానోపాధ్యాలు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు విత్తం నాని, అంగన్వాడీ నుండి రాజా కుమారి, ఆరోగ్య శాఖ నుండి విజయ కుమారి, తల్లిదండ్రులు ఆశాప్రవీన్, లక్ష్మీ, ఆశ తదితరులు ఉన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ట్రైనీ కలెక్టర్ ప్రియా

**ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ**

కాకినాడ జిల్లా నూతన అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ కలెక్టర్) గా నియమితులైన ప్రియా సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జరుగుతున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హారేంధిర ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.



## నిడదవోలులో ఐడీబీఐ బ్యాంక్ నూతన శాఖను ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్

- అన్ని వర్గాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు చేరువ కావాలని సూచన
- ఐడీబీఐ యాజమాన్యానికి మరియు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దుర్గేష్

**ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు**

అన్ని వర్గాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు చేరువ కావాలి అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు పట్టణంలోని గణపతి సెంటర్ సమీపంలో ఏర్పాటు చేసిన ఐడీబీఐ బ్యాంక్ నూతన బ్రాంచ్‌ను సోమవారం మంత్రి దుర్గేష్ ఘనంగా ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ దేశంలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న బ్యాంకుల్లో ఐడీబీఐ ఒకటిగా పేరుగాంచిందని, అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు నిడదవోలులో తన శాఖను విస్తరిం




చడం సంతోషకరమని అన్నారు. ఈ బ్యాంక్ ద్వారా స్థానిక వ్యాపారస్తులు, రైతులు, యువత, మహిళలకు గొప్ప మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారికి తగిన ఆర్థిక వెసులుబాటు కల్పించాలని సూచించారు. కేవలం బ్యాంకింగ్ లావాదేవీలకే పరిమితం కాకుండా, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద నిడదవోలులో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని బ్యాంక్ ప్రతినిధులను కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు బ్యాంకులు తమ వంతు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. బ్యాంక్ అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇస్తూ.. ఐడీబీఐ యాజమాన్యానికి మరియు సిబ్బందికి మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపూడి శాఖా గ్రంథాలయంలో 'వేసవి శిక్షణ శిబిరాలు'

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

తాళ్లపూడి మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో నేటి నుండి జూన్ 6వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు - 2026 నిర్వహించబడుతాయని గ్రంథాలయ అధికారి నరేష్ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మరియు సంచాలకుల ఆదేశాల మేరకు, ఉమ్మడి పశ్చి మగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఈ శిబిరాలు జరగనున్నాయి. ఈ నెల 28 నుండి జూన్ 06 ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యక్రమాలు నిర్వహించబడును. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు మరియు పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచేందుకు ఈ క్రింది పోటీలు మరియు కార్యక్రమాలు నిర్వహిస్తారు. పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, పోటీలు, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు ఇతర సృజనాత్మక కృత్యాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ శిబిరంలో నిర్వహించే వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముగింపు వేడుకల సందర్భంగా బహుమతులు అందజేయడం జరుగుతుంది. "వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా, గ్రంథాలయానికి వచ్చి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి.

తాళ్లపూడి గ్రామంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల విద్యా ర్థినీ విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని గ్రంథాలయ అధికారి నరేష్ కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ శిబిరాలకు పంపించి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా రాజా వాసిరెడ్డి జయంతి

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల పైడిమెట్ట నందు సోమవారం రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు బహదూర్ జయంతి నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన మండల విద్యాధికారులు బాలామణి, నెహ్రూజీలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు వాసిరెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ 2 నెహ్రూజి మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వాసిరెడ్డి జయంతి ఈరోజు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎం ఈ ఓ 1 బాలామణి మాట్లాడుతూ ఇలాంటి జయంతులు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో మన దేశ పూర్వ రాజులు, జమిందారులు వారి పరిపాలనా విషయాలు, వారి రూపాలు విద్యార్థులు తెలుసుకోవడానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వాసిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు దుర్గారావు వాసిరెడ్డి గురించి వివరించారు. ఈయన 1761 ఏప్రిల్ 27న జన్మించారు. వాసిరెడ్డి అమరావతిని రాజధానిగా చేసుకొని కృష్ణా, గుంటూరు ప్రాంతాన్ని పాలించిన జమీందారు. నాయక రాజులలో ప్రసిద్ధి చెం



దిన ప్రభువు. అమరావతి సంస్థాన పాలకుడు. కవి పండిత పోషకుడు. మంచి పరిపాలనాదక్షుడు. పిండారీలను అణచివేసిన వాడు. నూతన జనావాసాలను నిర్మించినవాడు అని చెప్పారు. విద్యార్థులు వాసిరెడ్డి చిత్రపటాన్ని, ఆయన పరిపాలనా విధానాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు బాలామణి, నెహ్రూజి, విద్యామిత్ర కొప్పాక బేబీ, గ్రామ పెద్ద కొప్పాక అబ్బులు విద్యార్థులు ఉన్నారు.

## పెట్రోల్ బంకులపై ఆర్డీవో , డీఎస్పీల ఆకస్మిక తనిఖీలు

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

కొవ్వూరు ఆర్డీవో కె. ఆనందరావు, డీఎస్పీ దేవ కుమార్ ఇతర శాఖల అధికారులతో కలిసి సోమవారం కొవ్వూరు మరియు పరిసర ప్రాంతాల్లో పెట్రోల్ బంకులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తొలుత కొవ్వూరు రోడ్ కం రైలు వంతెన సమీపంలోని పెట్రోల్ బంకును పరిశీలించిన అధికారులు, అనంతరం కాపవరం, కొవ్వూరు అర్బన్ ప్రాంతాలు, దొమ్మేరు వరకు పర్యటిస్తూ మధ్యలో ఉన్న పెట్రోల్ బంకులను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెచ్పిసిఎల్, ఐఓసీల కు చెందిన మొత్తం




ఎనిమిది పెట్రోల్ బంకులను పరిశీలించినట్లు ఆర్డీవో కె ఆనంద రావు తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా స్టాక్ రిజిస్టర్లు, అండర్‌గ్రౌండ్ ట్యాంకుల్లో ఉన్న ఇంధన నిల్వలను ప్రత్యక్షంగా పరిశీలించామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంధన సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ దేవకుమార్, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహశీల్దార్ సునీత, కొవ్వూరు అర్బన్ సిఐ పి. విశ్వం తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచమంతా కీర్తించే మహామేధావి బాబా సాహెబ్ అంబేద్కర్

- డా.బి.ఆర్.అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని అనుసరించడమే ఆయనకిచ్చే ఘన నివాళి.
- కొత్తపేట బాబానగర్ లో జరిగిన డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే బండారు, ఎంపీ హరీష్.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహోన్నత వ్యక్తి డా.బి.ఆర్ అంబేద్కర్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా కొత్తపేటలోని బాబానగర్ కాలనీలో సోమవారం జరిగిన ఉత్సవాల్లో అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ తో కలిసి ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు. ముందుగా వారిరువురు డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ బాబా నగర్ కాలనీలో



యువత ఎంతో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా ఎమ్మెల్యే బండారు పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం ఆదర్శనీయమని, ఆయన ఆశయ సాధన కోసం మనమంతా పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అట్టడుగు వర్గాలు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించాలన్నారు. ఆయన మనకు అందించిన రాజ్యాంగాన్ని గౌరవించుకుంటూ, ఆ రాజ్యాంగం నీడలో మనమంతా అభివృద్ధి చెందేలా అడుగులు వేయాలన్నారు. ఆయన అందించిన రాజ్యాంగాన్ని గౌరవించడమే మనం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అర్పించే ఘనమైన నివాళులులన్నారు. పార్లమెంటులో కోనసీమ అభివృద్ధి కోసం, రైల్వే లైన్ అభివృద్ధి, జాతీయ రహదారులు, ఇతర ప్రాజెక్టుల అభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేస్తున్న ఎంపీ హరీష్ మాధుర్ కు అభినందనలు తెలి యజేశారు. ఇంతటి ఉన్నతమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన స్థానిక యువతను అభినందించారు.


## ఆత్రేయపురంలో స్వచ్ఛ భారత్ మిషన్‌పై మండల స్థాయి శిక్షణా కార్యక్రమం



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాలపై మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ అధ్యక్షత వహించారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ వెంకట రామన్ మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) కింద ఘన వ్యర్థాల నిర్వహణ, ద్రవ వ్యర్థాల నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ, తడి-పొడి చెత్త వేరు చేయడం, కంపోస్టు తయారీ, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే గ్రామ పరిశుభ్రత చర్యలు, మరుగుదొడ్ల వినియోగం, నిర్వహణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం అవసరమని చెప్పారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో పనిచేసే సిబ్బంది ప్రజలతో మమేకమై పరిశుభ్రతపై అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓలు పి.వి.ఆర్.కె. రాజు, కె. రమేష్ బాబు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి. రామ స్వరూప్, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఇంధన కొరతపై అపోహలు వద్దు - తహసీల్దార్



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలంలో ఇంధన సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని తహసీల్దార్ తెలిపారు. మండలంలోని అన్ని పెట్రోల్ బంకులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, డీజిల్ మరియు పెట్రోల్ సరఫరా సమృద్ధిగా జరుగుతోందని, రేపు ఉదయం నాటికి అవసరమైన ఇంధనం పూర్తిగా అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. ప్రస్తుతం కొంతమంది ప్రజలు భయాందోళనలకు లోనై అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేయడం వల్ల కృత్రిమ కొరత ఏర్పడుతున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితి మరింత సమస్యలకు దారి తీసే అవకాశం ఉందని సూచించారు. అందువల్ల మండల ప్రజలు ఎవరూ ఆందోళన చెందకుండా, అవసరమైన మేరకే ఇంధనాన్ని కొనుగోలు చేసి వినియోగించాలని కోరారు. అందరూ సహకరిస్తే ఇంధన సరఫరా వ్యవస్థ నిరంతరంగా సజావుగా కొనసాగుతుందని తెలిపారు.

## పీజీఆర్ఎస్‌కు 423 అర్జీలు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో పరిష్కారించాలి

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**

పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.

జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగాయి. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, సీపీవో పీ.త్రినాథ్, డీఎల్డీవో వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 423 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి గడువులోగా పరిష్కారించాలన్నారు. ఆయా



ప్రజా సమస్యలపై స్పష్టమైన నివేదిక అర్జీదారులకు ఇవ్వాలని ఆదేశించారు. అర్జీలు పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

**రెవెన్యూ క్లినిక్‌కు 9 అర్జీలు..**

రెవిన్యూశాఖలో సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలు పైన జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్వో డా.టి.తిప్పే నాయక్.. కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏలోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం 09 అర్జీలు అందాయని డీఆర్వో తిప్పే నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించి ఈ అర్జీలను గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమాలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య ప్రవేశ పరీక్షలో సత్తా చాటిన కుంజా నోక్షిత

### రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ కైవసం



**ప్రజాభూమి ప్రతినిధి - ఏటపాక**

ఇటీవల విడుదలైన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కుంజా నోక్షిత అద్భుత ప్రతిభ కనబరిచి , చింతూరులోని ఏకలవ్య మోడల్ స్కూల్ సీట్ సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీ పరీక్షలో 91 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఏటపాక మండలం గన్నవరం గ్రామానికి చెందిన కుంజా శ్రీనివాస రావు - సమ్మక్క దంపతుల కుమార్తె అయిన కుంజా నోక్షిత చిన్నప్పటి నుండి చదువులో ఎంతో చురుగ్గా ఉండేవారు.గవర్నమెంట్ స్కూల్ లో చదివి ఈ ఘనత సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కుంజా నోక్షిత తల్లిదండ్రులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో అతను ఇంకా ఉన్నతస్థాయికిఎదగాలని ఆకాంక్షించారు.

## పేదలకు అన్నదానం



**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి**

దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ అధినేత ప్రత్తిపాటి నాగరాజు తండ్రి ప్రత్తిపాటి రాంబాబు జ్ఞాపకార్థం 200 మంది పేదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నాగరాజు తెలిపారు. కొవ్వూరు గోష్పాదా క్షేత్రం దగ్గర, రాజమండ్రి పుష్కర్ ఘాట్ దగ్గర ఉన్న యాచకులకు, పేదవారికి భోజనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు. దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్తిపాటి నాగరాజు చేసే సేవా కార్యక్రమాలు వారి తల్లిదండ్రులు ఎంతో ప్రోత్సహించేవారు. దేవుడే నీ ధ్వారా పేదలకు సహాయం చేపిస్తున్నారని తల్లి దండ్రులు ఎప్పుడు చెప్పేవరని, కొడుకు చేసే సేవా కార్యక్రమాలు ను చూసి ఎంతో అందపడేవరని తెలియజేసారు.

# జిల్లాలో ఇంధన కొరతపై కలవరం వద్దు

- బంకులు మూసివేతపై భయపడొద్దు
- సరఫరా సజావుగా కొనసాగుతోంది"..
- "ఇంధనంపై వదంతులకు కట్టడికి జిల్లా వ్యాప్తంగా ముమ్మరతనిఖీలు
- వివిధ ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో జిల్లా అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు సంప్రదింపులు
- నిరంతర సరఫరాకు ఆదేశాలు జారీ
- జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్

**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ రూరల్**

కాకినాడ జిల్లాలో పెట్రోల్, డీజిల్ ఇంధన కొరత కారణంగా పలు పెట్రోల్ బంకులు మూసివేయడంపై భయాందోళనలు అవసరంలేదని ఇంధన సరఫరా సజావుగా కొనసాగుతుందని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అన్నారు. ఇంధన కొరత, జిల్లాలో పలు పెట్రోల్ బంకులు మూసివేతపై ప్రజల్లో నెలకొన్న భయాందోళనలను నివారించేందుకు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ



భరత్ పెట్రోల్ బంకులు, వివిధ కంపెనీల రిటైల్ అవుట్లెట్ యూనిట్లను తనిఖీ చేశారు. కాకినాడ రూరల్ మండలం వాకలపూడి లైట్స్ హౌస్ సమీపంలోని ఐఓసీఎల్, బిపీసీఎల్, నయారా ఇతర పెట్రోలు బంకుల రిటైల్ అవుట్ లైట్ యూనిట్ లను జేసీ అపూర్వ భరత్.. కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు ఇతర అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బంకుల్లోని ఇంధన నిల్వలు, సరఫరా స్థితి, పంపిణీ వ్యవస్థను ప్రత్యక్షంగా పరిశీలించిన సంబంధిత ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇంధన కొరతపై వినియోగదారులు కలవరం చెందాల్సిన పని లేదన్నారు. జిల్లాలో కొన్నిచోట్ల బంకులు తాత్కాలికంగా మూసివేయడం సాంకేతిక లేదా నిర్వహణ సంబంధిత కారణాలు సరఫరా లోపం కారణంగానే మూసి వేయడం జరుగుతుందన్నారు. ఇంధనంపై వదంతులకు కట్టడికి జిల్లా వ్యాప్తంగా ముమ్మరతనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని ఆయా ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తూ జిల్లాలోని వినియోగదారుల అవసరాలకు తగిన విధంగా నిరంతరం సరఫరా చేసేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రజలు వదంతులను నమ్మవద్దని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఇంధన సరఫరా పూర్తిగా నియంత్రణలో ఉందని జేసీ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా పెట్రోల్ బంకుల్లో ఇంధన సరఫరాపై వచ్చిన వార్తలను దృష్టిలో ఉంచుకుని కాకినాడ మరియు పెద్దాపురం డివిజన్ల పరిధిలోని వివిధ మండలాల్లో క్షేత్రస్థాయి అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టామన్నారు. ప్రతి బంకులో అందుబాటులో ఉన్న నిల్వలు, రోజువారీ సరఫరా, విక్రయ పరిస్థితులపై సమగ్రంగా పరిశీలించి నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు జేసి తెలిపారు.

## కాకినాడ కలెక్టరేట్‌లో ఘనంగా రాజా వాసిరెడ్డి అమరావతి పాలకుడు వెంకటాద్రి నాయుడు జయంతి

### రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చిత్ర పటానికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**

అమరావతి పాలకుడు, మహానుభావుడు రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతిని సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. అధికారులతో కలిసి రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు పాలనాదక్షత, ప్రజాహితం పట్ల ఆయనకున్న నిబద్ధత నేటితరానికి ఆదర్శంగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. 1761



ఏప్రిల్ 27న అచ్చమాంబ, జగ్గ భూపతి దంపతులకు జన్మించిన ఆయన, అమరావతిని రాజధానిగా చేసుకుని గుంటూరు కృష్ణా, ప్రాంతాలను పరిపాలించారన్నారు. అమరావతి ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషి విశేషమని, ముఖ్యంగా అనేక దేవాలయాల నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని పెంపొందించారని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఆయన జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారిక రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాల చేపట్టడం ద్వారా రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు లాంటి ఎందరో మహానుభావులు సేవలు నేటి తరానికి చేరవేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో, జిల్లా పర్యాటక అధికారి లక్ష్మణరావు, అదనపు పర్యాటక అధికారి వి.త్రిమూర్తులు, కాకినాడ డిఎల్డీవో పి. వాసుదేవరావు, కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో వేదాంత కంపెనీ నిర్లక్ష్యం

### జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన డాక్టర్ పినిపే శ్రీకాంత్

**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం**

ఉప్పలగుప్తం మండలం, సూరసేన యానాం గ్రామంలోని స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విషయంలో ఓ.ఎన్.జి.సి (వేదాంత) కంపెనీ అనుసరిస్తున్న మొండి వైఖరిని ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో జరిగిన 'జెంటిల్ మెన్ ఒప్పందం' ప్రకారం. 2024 నుంచి ప్రతి ఏటా 25 ఉద్యో గాల చొప్పున,మూడు సంవత్సరాలలో (2024-2026) మొత్తం 75




ఉద్యోగాలు స్థానికులకు కల్పించాల్సి ఉంది. అయితే, కంపెనీ యాజమాన్యం ఈ ఒప్పందాన్ని తుంగలో తొక్కి, ఉద్యోగాల కల్పనలోనూ మరియు గ్రామ అభి వృద్ధిలోనూ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని,కలెక్టర్ తక్షణమే స్పం దించి వేదాంత కంపెనీతో మాట్లాడి, ఆ 75 ఉద్యోగాలను స్థానిక యువతకు వెంటనే ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గెడ్డం సంపద రావు ,జిల్లా కార్యదర్శి పొగాకు శ్రీను,గ్రామ కమిటీ అధ్యక్షులు లంకె శ్రీను,ఎంపీటీసీ పెట్టా అప్పారావు,గెడ్డం కిరణ్, రేవు రాజేష్, తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ఏ బంకు లోనూ పెట్రోల్, డీజిల్ ఆయిల్ కొరత తలెత్తకూడదు.

### ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్.

**ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.**

జిల్లాలోని ఏ బంకు లోనూ పెట్రోల్, డీజిల్ ఆయిల్ కొరత పరిస్థితి తలెత్తకుండా ట్యాంకర్లు బంకులకు పంపేలా చర్యలు తీసుకోవాలని ఆయిల్ కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి డీజిల్ కొరత అంశంపై జిల్లాలో పలు ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో కలెక్టర్ సోమవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పెట్రోల్ బంకులలో పెట్రోల్, డీజిల్ తగినంత నిల్వలు ఉండేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో ఏ బంకు లోనూ పెట్రోల్, డీజిల్ నిల్వలు పూర్తిగా



అయిపోకుండా చూడాలని, ఆయిల్ నిల్వలను ముందుగానే గుర్తించి వెంటనే ట్యాంకర్లు ఇండెంట్ చేసి ట్యాంకర్లు బంకు లకు చేరుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. డీజిల్ కొరత ఏర్పడవచ్చన్న ఆందోళనలతో ప్రజలు ఎక్కువ మొత్తం పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేస్తున్నారని, పెట్రోల్, డీజిల్ కొరత లేదన్న నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు. అందుకోసం ప్రజల అవసరాలకు సరిపడా పెట్రోల్, డీజిల్ సరఫరా చేయవలసిన బాధ్యత ఆయిల్ కంపెనీలపై ఉందన్నారు. ట్యాంకర్ల కోసం బంకు యజమానులు ఇండెంట్ పెట్టిన వెంటనే ట్యాంకర్లు బంకు కు వచ్చేలా ఆయిల్ కంపెనీలు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పెట్రోల్ , డీజిల్ డిమాండ్ కు తగ్గట్టుగా సరఫరా జరిగేలా ఆయిల్ కంపెనీలు చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, ట్రైనీ కలెక్టర్ సిహెచ్ శ్రవణ్ కుమార్ రెడ్డి, పౌర సరఫరాల అధికారులు, ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం, నయారా ఆయిల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందాలి

### ఏపి చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులు గాంధీబాబు

**ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు**



శనివారంపేటలో సోమవారం జువెనైల్ వెల్ఫేరు డిపార్ట్మెంటు ద్వారా నిర్వహించబడుతున్న బాయ్స్ హోమ్, అబ్జర్వేషన్ హోమ్‌లను సందర్శించి అక్కడ పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలను, వారి రోజువారి నివేదికలను, వారి అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సేవలు అన్ని వారికి సక్రమంగా అందుతున్నాయా లేదా అన్నది ఏపి చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులు శ్రీ గాంధీబాబు పర్యవేక్షించడం జరిగింది. తదుపరి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారి కార్యాలయం సందర్శించి అక్కడకి వస్తున్న ఆదరణ సంరక్షణ అవసరమైన బాలలు పట్ల వారు ఆచరిస్తున్న స్నేహపూర్వక విధానాల గురించి, వారి ముందు ప్రొడ్యూస్ చేయబడిన కేసులు యొక్క వివరాలు గురించి మరియు బాలల సంరక్షణ కోసం వారు తీసుకుంటున్న నిర్ణయాలు గురించి తదితర అంశాలను విపులంగా చర్చించడం జరిగినది. అదేవిధంగా స్థానిక విద్యానగరు నందు ఉన్న మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించ బడుతున్న శిశుగృహ హోంను సందర్శించడం జరిగినది. అక్కడ ప్రస్తుతము ఆశ్రయం పొందుతున్న ఎనిమిది మంది బాలలు యొక్క వ్యక్తిగత కేసు స్టడీలను పరిశీలించి వాటిపైన తదుపరి సిడబ్ల్యుసి వారు తీసుకునే నిర్ణయాలు పైన ఆరోగ్యపరంగా తీసుకోబోవు చర్యలు గురించి వివరంగా సమీక్షించడం జరిగినది. ఏపి చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులు గాంధీబాబు కొన్ని సూచనలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి పి.శారద, జిల్లా బాలల సంరక్షణ అధికారి డా. సి.హెచ్. సూర్యచక్రవేణి, చైల్డ్ వెల్ఫేరు కమిటీ సభ్యులు పి.వెంకటేశ్వర రావు , కె.హైమావతి, రాజేశ్వరరావు, జువెనైల్ వెల్ఫేర్ హోమ్ సూపర్డెంటు శ్రీవల్లి, జిల్లా ప్రొబేషనరీ ఆఫీసరు కుమారి జ్యోతి, శిశుగృహ మేనేజరు కె.భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి - ఆందోళన అవసరం లేదు

### : ఎమ్మెల్యే బడేటి చంటి

**ప్రజాభూమి - ఏలూరు**



నగరంలో వినియోగదారులకు సరిపడినంత ఇంధన నిల్వలు ఉన్నాయని, ప్రజలెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. సోమవారం ఏలూరు తూర్పువీధిలోని ఒక పెట్రోల్ బంకును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వాహనాదారులకు కాకుండా బాటిళ్లలో పెట్రోల్ నింపుతున్న దృశ్యాలను గమనించిన ఆయన తీవ్రంగా ఖండించారు. ముందుగా క్యూలో ఉన్న వాహనాల్లోనే పెట్రోల్ నింపాలని బంకు నిర్వాహకులు, సిబ్బందికి సూచించారు. అనంతరం మాత్రమే బాటిళ్లలో నింపాలని తెలిపారు.బంకులోని కార్యాలయానికి వెళ్లి ఆయిల్ నిల్వల వివరాలను అడిగి తెలుసుకున్న ఆయన, వాహనదారులను రహదారిపై నిలబెట్టకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఒక దశలో స్వయంగా బయటకు వచ్చి క్యూలో ఉన్న వాహనాలకు మాత్రమే పెట్రోల్ నింపేలా సిబ్బందిని ప్రోత్సహించారు.పెట్రోల్ బంకు వద్ద వాహనదారులకు మద్దతుగా నిలిచిన ఎమ్మెల్యే బడేటి చంటి చొరవను, ప్రత్యేక శ్రద్ధను స్థానికులు ప్రశంసిస్తున్నారు.

## జేసీ నైదియా దేవిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు

**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నైదియా దేవిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి, దుశ్శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు.

## జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన కుమారి ఇందిర

### అభినందించిన వైసిపి నాయకులు

**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం**



అమలాపురం నియోజక వర్గం ఉప్పలగుప్తం గ్రామానికి చెందిన వైసిపి బిసి విభాగం మండల అధ్యక్షుడు యనమదల పల్లంరాజు కుమార్తె ఇందిర పవర్ లిఫ్టింగ్ లో అతి చిన్న వయసులో ఎనిమిదో తరగతి చదువుతూ జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా సోమవారం ఆయన నివాసం వద్ద మాజీ మంత్రివర్యులు, పి ఏ సి సభ్యులు, అమలాపురం పార్లిమెంట్ కో-ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ అమలాపురం నియోజకవర్గం అసెంబ్లీ కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ యనమదల ఇందిరను సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేసారు. భవిష్యత్తులో ఇందిర మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించి మన దేశానికి, మన నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస రావు,మండల అధ్యక్షులు బద్రి బాబ్జి ,సంసాని నాని ,దొమ్మేటి శ్యామ్ ప్రసాద్ ,గొవ్వల రాజేష్ ,తిరుకోటి సతీష్ ,విత్తనాల మూర్తి ,చెల్లుబోయిన నాని ,పాటి శ్రీరామ్ ,మరియు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కనులపండువగా సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం

### పట్టు వస్త్రాలు సమర్పించిన సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్

**ప్రజాభూమి ప్రతినిధి - ఏటపాక**



మండలంలోని చోడవరం గ్రామంలో శ్రీ సత్యనారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, కనులపండువగా జరిగింది. లోకకల్యాణార్థం నిర్వహించిన ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఉదయం నుంచే ఆలయంలో విశేష పూజలు ప్రారంభమయ్యాయి. స్వామివారికి, అమ్మవారికి పంచామృత అభిషేకాలు, విశేష అలంకరణలు చేశారు. అనంతరం మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్చారణల మధ్య అర్చకులు కళ్యాణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు..ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 28 ఏప్రిల్ 2026


## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో అన్నప్రసాదం



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో 132వ సోమవార అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగినది. పుట్లూరు మండలం లోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో గల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో 132వ సోమవార అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ అభివృద్ధి కోసం నిర్వహించబడింది. ఈ కార్యక్రమములో దాతలు ఆర్. ఓబులేశ్ మరియు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ఎక్స్ కో-కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు. ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున భక్తాలు వచ్చి అన్న ప్రసాదం స్వీకరించవలసిందిగా దాతలు కోరారు.

## ధర్మ పరిరక్షణ ప్రభువులు ఆదర్శనీయులు

**-ఘనంగా రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి**
**-రాష్ట్ర ప్రభుత్వ అధికారిక ఉత్సవంగా నిర్వహణ**
**-ఎన్ఎన్వీఆర్ కళాశాలలో జయంతోత్సవాలు**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ధర్మ పరిరక్షణ కోసం కృషిచేసిన వారందరూ సమాజంలో ప్రజలందరికీ ఆదర్శనీయులని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి పేర్కొన్నారు. సోమవారం ఎన్ఎస్పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అలనాటి రాజవంశానికి చెందిన ప్రభువు, ధర్మ పరిరక్షకులు, దాతృత్వానికి మారుపేరుగా నిలిచిన రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 266వ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, ఉన్నత విద్యాశాఖ సూచనల మేరకు రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతిని అధికారిక రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ధర్మ పరిరక్షణ, దాతృత్వం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన పిండారీ దోపిడీ ముఠాలను నిర్మూలించి ప్రజల రక్షకునిగా నిలిచారని తెలిపారు. ధర్మపాలకుడిగా ప్రజల మన్ననలు పొందిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. ప్రస్తుతం అమరావతిని పరిపాలన రాజధానిగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఇదే ప్రాంతాన్ని ఒకప్పుడు పరిపాలించిన రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతికి ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.వెంకటేశులు, ఐక్య కోఆర్డినేటర్ డా.శ్రీలక్ష్మి, అధ్యాపకులు భోజప్ప, డా.రవి నాయక్, సీనియర్ అసిస్టెంట్ , సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని సూగూరు సర్కిల్ లో ఉన్న జనప్రియ క్లినిక్ సమాచార కేంద్రంలో ఈనెల 29వ తేదీన ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బెంగళూరు కు చెందిన బాప్టిస్ట్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరుగుతుందన్నారు. అంగవైకల్యంతో బాధ పడుతున్న చిన్న పిల్లలకు ఉచితంగా చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే పక్షవాతంతో బాధ పడుతున్న ప్రతి ఒక్కరికీ ఉచిత చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. దీనికి తోడు కంటికి సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు, శస్త్ర చికిత్సలు బాప్టిస్ట్ ఆసుపత్రి లో ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. చికిత్సల కోసం వచ్చే బాధితులు తమ ఆధార్ కార్డు ఒరిజినల్ తీసుకొని రావాలన్నారు. ఆయా వ్యాధులతో బాధపడుతున్న బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

## దళిత టిడిపి నాయకుడి మృతి పట్ల సంతాపం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు, అనాధ శవాల ఖననంలో తన వంతు సహకారం అందిస్తున్న టైలర్ గంగాధర్ మృతి పట్ల పలువురు నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. టైలర్ గంగాధర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. దీంతో ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వివిధ పార్టీ వారు ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లైవ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఉదయ్ కుమార్, విజయ్ కుమార్, టిడిపి నాయకులు శివకుమార్, నరసింహమూర్తి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి అవకతవకలపై ధర్నా



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడి సహాయకురాలి నియామకంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఎరుకుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కేబీ శంకరయ్య నేతృత్వంలో జరిగిన ఈ నిరసనలో బాధితురాలు ఎరుకల భారతి తన ముగ్గురు పిల్లలతో కలిసి పాల్గొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ పరిధిలోని 20వ వార్డు బోయపేట-1 అంగన్వాడి కేంద్రం సహాయకురాలి నియామక ప్రక్రియలో అనేక లోపాలు చోటుచేసుకున్నాయని నాయకులు ఆరోపించారు. అన్ని అర్హతలు, ధ్రువపత్రాలు సమర్పించినప్పటికీ భారతికి తక్కువ మార్కులు కేటాయించారని తెలిపారు. సంబంధిత కేంద్రానికి చెందిన అభ్యర్థిని పక్కనపెట్టి వేరే వార్డుకు చెందిన వ్యక్తికి అవకాశం కల్పించారని విమర్శించారు. అభ్యర్థుల వివరాల నమోదులో కూడా తప్పులు జరిగాయని, కులవర్గ వివరాలు సరిగా నమోదు చేయలేదని పేర్కొన్నారు. ఈ విషయమై పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరిగినా సంబంధిత అధికారులు స్పందించలేదని, ఫోన్ చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కార్యాలయం ఎదుట ధర్నాకు దిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మూడు ప్రధాన డిమాండ్లు వినిపించారు. హిందూపురం ఐసీడీఎస్ కార్యాలయానికి రెగ్యులర్ సీడీపీఓను నియమించాలని, నియామక ప్రక్రియలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్, పీడీ జోక్యం చేసుకుని ఎంపిక ప్రక్రియను పునఃపరిశీలించి ఎరుకల భారతికి న్యాయం చేయాలని కోరారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే మరింత ఉధృతంగా నిరసనలు, పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కేద్రి వెంకటరమణ, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు జె.వెంకటేష్, తాలూకా అధ్యక్షులు కొత్తపల్లి హనుమంతరాయప్ప, యువ నాయకులు మంజునాథ్, శ్రీనివాసులు, బెల్బాటం బాబు, బాబావలి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలపై ఆందోళన అవసరం లేదు.. ఎవరూ ప్యానిక్ అవ్వవద్దు..: జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్..

- జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఏమాత్రం లేదని, తగినన్ని నిల్వలు అందుబాటులో ఉన్నాయి..
- జిల్లాలో సాధారణంగా రోజువారీ పెట్రోల్ విక్రయాలు 257 కిలోలీటర్లు ఉండగా, శనివారం నాటికి అది 466 కిలోలీటర్లకు (సుమారు 150 శాతం అధికం) చేరింది.
- డీజిల్ రోజువారి సగటు విక్రయాలు 383 కిలోలీటర్ల నుండి 611 కిలోలీటర్లకు పెరిగాయి..



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ఆదివారం కూడా పెట్రోల్ విక్రయాలు సాధారణం కంటే రెట్టింపు స్థాయిలో (539 కిలోలీటర్లు) జరిగాయి. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ద్వారా సరఫరాను ఇప్పటికే 30 శాతం పెంచడం జరిగింది. జిల్లా కలెక్టర్. పెట్రోల్, డీజిల్ స్టాక్ ఉండదనే ఆందోళనతో వాహనదారులు ఒకేసారి పెద్ద మొత్తంలో ప్యానిక్ కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ సూచన. పెట్రోల్ బంక్ అవుట్ లెట్ల నందు స్టాక్ ఉండి వినియోగదారులకు సరఫరా చేయకుంటే సంబంధిత బంకులపై కఠిన చర్యలు తీసుకుంటాం. జిల్లాలో 211 అవుట్ లెట్లలో 7 గత కొంతకాలంగా పనిచేయడం లేదు. మిగిలిన 204 ఔట్లెట్లో 16 అవుట్ లెట్లలో ఇంధనం డ్రైడ్ అవుట్ అయ్యి సప్లయి లేదు.. 8 నుండి 10 గంటల్లోపు కంపెనీ అవుట్ లెట్ల నుంచి నిల్వలు పునరుద్ధరించబడతాయి.. ప్రజలు, వినియోగదారులు ప్యానిక్ అవ్వవద్దు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్. కొంతమంది బల్క్ వినియోగదారులు (నిర్మాణ సంస్థలు, కమర్షియల్ వాహనదారులు) రిటైల్ అవుట్‌లెట్ల నుండి ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నట్లు దృష్టికి వచ్చింది.. ఇది చట్టవిరుద్ధం.. దీనిపై నిఘా ఉంచాలని తహశీల్దార్లకు, పోలీసులకు ఆదేశాలు జారీ చేసాం. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్, పెట్రోలియం యాక్ట్, జీఎస్టీ యాక్ట్ వంటి చట్టాల కింద కఠిన చర్యలు తీసుకుంటాం జిల్లా కలెక్టర్..రైతులు, వాహనదారులు తదితర వినియోగదారులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి. బల్క్ సప్లయిస్ తీసుకుంటున్న వారి వివరాలు నమోదు చేయాలని చెప్పాం.. ప్రతి అవుట్ లెట్ల వద్ద నిరంతర పర్యవేక్షణ కోసం రెవెన్యూ అధికారి, పోలీస్ అధికారిని 24ఇ7 నియమించాం. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసాం.. బ్లాక్ మార్కెట్ కి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.. జిల్లా కలెక్టర్ జిల్లాలో డీజల్, పెట్రోల్ సంబంధిత అంశాలపై ఫిర్యాదు చేయదలచినవారు ఈ క్రింది కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్లకు, టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించగలరు. కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్లు, టోల్ ఫ్రీ నంబర్ల వివరాలు.. జజజ చీశీ.8500292992, 08554-220009, 1800-425-8804, 08554-234122, 08554-231722, 08554-239822 ప్రజలు, మీడియా వారు క్షేత్రస్థాయిలో ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే జిల్లా కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చును. పెట్రోలియం చట్టం కింద లైసెన్స్ లేకుండా ఇంధనాన్ని నిల్వ చేయడం నేరం.. భారీ పరిమాణంలో ఇంధనాన్ని కొనుగోలు చేసే వారిపై కమర్షియల్ టాక్స్ విభాగం ద్వారా చర్యలు ప్రెస్ మీట్ లో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చూడాలని ట్రాక్టర్ కు తాడు కట్టి నిరసన తెలిపిన సిపిఐ మండల కార్యదర్శి డి పెద్దయ్య



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండల కేంద్రంలోనిబస్ స్టాప్ సర్కిల్ నందు డీజిల్, పెట్రోల్ కొరత లేకుండా చూడాలని ట్రాక్టర్లకు తాడు కట్టి లాగి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగినది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి డి, పెద్దయ్య మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గంటల తరబడి బంకుల వద్ద బారులు తిరుతున్న ప్రజలు, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రం స్తంభించే పరిస్థితి ఏర్పడుతున్నది. రాష్ట్రంలో డీజిల్ సంక్షోభం డీజిల్ పెట్రోల్ సరఫరా పై దృష్టి పెట్టని ప్రభుత్వం, గ్యాస్ తరహాలో నే డీజిల్ ఇక్కట్లు పలుచోట్ల నో స్టాక్ బోర్డులు. అనంతపురం జిల్లా కరువు జిల్లా వర్షపాతం తక్కువైన జిల్లా అందులో పుట్లూరు మండలం మరీ దారుణం వర్షాలు సక్రమంగా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు ఆర్టికల్చర్ పంటలను కాపాడుకొనుటకై దూర ప్రాంతాల నుంచి ట్యాంకర్ల ద్వారా నీరు తోలుతూ పండ్ల తోటలను కాపాడుకోవడం జరుగుతున్నది. అలాగే భూములు వర్షాలు రాకమునుపే మడకలు, సేద్యాలు చేసుకునే ఇలాంటి సమయంలో డీజిల్ దొరక్కపోతే రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అలాగే సామాన్య ప్రజలు రోజు పని చేసుకోవడానికి పట్టణాలకు వివిధ గ్రామాలకు బైకులపై పోయి వస్తుంటారు. పెట్రోల్ దొరకక పనులలకు పోలేక ఇంటి వద్దనే ఉండాల్సి వస్తున్నది. సామాన్యుడు, అలాగే రైతులు బ్రతకాలంటే పెట్రోల్,డీజిల్ ఎంతో అవసరం. పక్క రాష్ట్రాలలో లేని కొరత మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎక్కువ ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ చొరవ తీసుకొని డీజిల్ పెట్రోల్ కొరతను అత్యవసర పరిస్థితిగా గుర్తించి, యుద్ధ ప్రతిపాదికన ఈ సమస్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూపుట్లూరు మండల కేంద్రంలో ట్రాక్టర్లకు తాడుతో కట్టి లాగి నిరసన తెలపడం జరిగినది. కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు, పెద్దన్న, దావీదు, రాజు, ఓబుల పతి, రాఘవేంద్ర, రమేష్, నారాయణ, రైతు నాగలింగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖాయిలా పడ్డ జిల్లా ప్రభుత్వాసుపత్రి...!

**-వేధిస్తున్న వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది కొరత -పనిభారంతో సెలవులకు సిద్ధమవుతున్న నర్సింగ్ సిబ్బంది**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్య సాయి జిల్లాలోని జిల్లా స్థాయి ఆసుపత్రి హిందూపురం పట్టణంలో ఉంది. ఈ ఆసుపత్రికి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉన్నారు. మరీ ముఖ్యంగా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి హిందూపురం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయినప్పటికీ జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వైద్యులే కాదు వైద్య ఆరోగ్య సిబ్బంది పూర్తిస్థాయిలో లేక... ఉన్న సిబ్బందిపై పని భారం ఎక్కువ కావడంతో ప్రస్తుత సిబ్బంది సెలవుల్లో వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని జిల్లా స్థాయి హోదా కలిగిన హిందూపురం జిల్లా ఆసుపత్రిలో వైద్య ఆరోగ్య సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఈ ఆసుపత్రి 200 పడకల సామర్థ్యం ఉన్నప్పటికీ దాదాపు 250 నుంచి 300 వరకు ఇన్ పేషంట్స్ వైద్య సేవలు నిత్యం పొందుతుంటారు. ఇక సీజనల్ వ్యాధుల సంక్రమణ సమయంలో కేవలం ఒక్క చిన్న పిల్లల వార్డులోని దాదాపు 150 మంది వరకు చిన్నారులను అడ్మిట్ చేసుకొని వైద్య సేవలను అందిస్తారు. ఇంతటి సామర్థ్యం గల ప్రభుత్వ ఆసుపత్రికి నిబంధనల మేరకు 42 మంది వైద్యులు ఉండాల్సి ఉంటే 32 మంది మాత్రమే ఉన్నారు. ఇంకా పదిమంది వైద్యుల కొరత వేధిస్తోంది. ఈ పదిమందిలో జనరల్ మెడిసిన్ సంబంధించి సివిల్ సర్జన్, ఇద్దరు గైనకాలజిస్టులు, ఒకరు అనస్టిషియా, ఎముకల వైద్య నిపుణులు ఒకరు, రేడియాలజీ వైద్యులు ఒకరు, ఆర్ ఎం ఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వైద్య ఆరోగ్య సిబ్బంది పోస్టులకు సంబంధించి హెడ్ నర్సు, స్టాఫ్ నర్సులు కలుపుకొని 47 మంది ఉండాల్సిన చోట 37 మంది మాత్రమే ఉన్నారు. ఇందులో హెడ్ నర్స్ ఒకరు, స్టాఫ్ నర్సులు 9 మంది ఖాళీగా ఉన్నాయి. ఎం ఎన్ ఓ, ఎఫ్ ఎన్ ఓ 18 పోస్టులు మంజూరు కాగా 16 మంది మాత్రమే ఉన్నారు. రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే ఎక్సరే విభాగంలో డార్క్ రూమ్ అసిస్టెంట్ పోస్టులు ముగ్గురు ఉండాల్సిన చోట ఒక్కరే ఉన్నారు. దంత విభాగంలో ల్యాబ్ అటెండెంట్ పోస్ట్ ఖాళీగా ఉంది. వీరితోపాటు కార్యాలయ సిబ్బందిలో సైతం రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులన్ని 200 పడకల ఆసుపత్రి సామర్థ్యానికి మంజూరైనటువంటివి. అయితే హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో నిత్యం 1200 నుంచి 1300 వరకు ఓపి, 250 నుంచి 300 వరకు ఇన్ పేషెంట్ రోగులకు వైద్య సేవలను అందిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సామర్థ్యానికి తగ్గట్టు పోస్టులు మంజూరు అయితే అదనంగా వైద్యులతో పాటు 20 మందికి పైగా స్టాఫ్ నర్సులు ఉండాల్సి ఉంది. రోగుల సంఖ్య విపరీతంగా పెరగడం, ఉన్న సిబ్బందిపై విపరీతమైన పనిభారం పడడంతో వైద్య ఆరోగ్య సిబ్బంది సెలవులపై వెళ్లడానికి సిద్ధమవుతున్నారు.

**విధులు నిర్వహించలేకపోతున్నాం**
**- స్టాఫ్ నర్సుల ఆవేదన**

హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రిలోషఫ తాము శవిధులు నిర్వహించలేకపోతున్నామని స్టాఫ్ నర్సులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరంలో మూడు నెలలు నైట్ డ్యూటీ చేయాల్సి ఉంటే ఇక్కడ ఆరు నెలలు నైట్ డ్యూటీ చేస్తున్నామని వాపోతున్నారు. నెల మార్చి నెల రాత్రిళ్ళు విధులకు హాజరు అవుతుండడంతో తాము కూడా రోగాల బారిన పడుతున్నట్లు పేర్కొంటున్నారు. ఒక నెల పగలు... మరొక నెల రాత్రి విధులకు హాజరు కావడంతో కుటుంబ సభ్యులతో గడపలేక పోతున్నట్లు స్టాఫ్ నర్సులు వాపోతున్నారు.

**చొరవ చూపితే సిబ్బంది వస్తారు :** జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇద్దరు ప్రభుత్వ ఆసుపత్రిపై కాస్త చొరవ చూపితే సిబ్బంది వచ్చే అవకాశాలు ఉన్నాయి. జిల్లా ఆసుపత్రి కోఆర్డినేటర్ తో సమన్వయం చేసుకొని పనిభారం తక్కువ ఉన్న ఆసుపత్రుల నుంచి డిప్యూటేషన్ విధానంలో నర్సింగ్ సిబ్బందిని నియామకం చేపడితే ఉన్న సిబ్బందిపై కాస్త పరిహారం తగ్గడానికి అవకాశం ఉంది. మడకశిర, పెనుకొండ, గోరంట్ల ప్రాంతాల నుంచి హిందూపురం ఆసుపత్రికి రెఫరల్ ద్వారా రోగులు అధిక సంఖ్యలో వస్తుంటారు. అదేవిధంగా ధర్మవరం సమీపంలో బత్తలపల్లి వద్ద ఆర్డీటి ఆసుపత్రి ఉండడంతో ధర్మవరం ఆసుపత్రిలో సిబ్బందికి పరిభారం తక్కువ ఉంటుంది. ఆయా ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య నిపుణులతో పాటు వైద్య ఆరోగ్య సిబ్బందిని హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి డిప్యూటేషన్ విధానంలో నియామకం చేపడితే సమస్య పరిష్కారానికి కాస్త ఊరట లభించే అవకాశాలు ఉన్నాయి. దీంతోపాటు ఇక్కడికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి అవకాశం ఉంది.

## స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమం నిర్వహణ

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



జిల్లా పోలీస్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సెల్ సిస్టం కార్యక్రమంలో 150 పిటీషన్లు స్వీకరణ, పిటీషన్లకు త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్. పిటీషనర్లు, వీరి వెంట వచ్చిన కుటుంబ సభ్యులకు ఇస్కాన్ సహకారంతో ఉచిత భోజన సదుపాయం కల్పించడమైనది. అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ సోమవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుండి వివిధ సమస్యలపై 150 అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటిని తక్షణమే పరిశీలించి చట్టపరిధిలో పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా...ఈ కార్యక్రమానికి హాజరైన పిటిషనర్లు, వారి వెంట వచ్చిన వారికి ఇస్కాన్ సంస్థ వారి సహకారంతో ఉచిత భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. పోలీసు అధికారులు పాల్గొని స్వయంగా వారే భోజనం వడ్డించారు. ఈసందర్భంగా ప్రజలు జిల్లా పోలీస్ యంత్రాంగానికి, ఇస్కాన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ ఆవిర్భావంతోనే బీసీలకు నిజమైన న్యాయం జరిగింది - ఎంపీ అంబికా

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



బీసీలకు అధిక అవకాశాలు, పదవులు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ - ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తో కలిసి హిందూపురం ఎంపీ పార్థసారథి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆదినారాయణ పాల్గొన్నారు. ఎంపీ అంబికా మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనతో పోలిస్తే ప్రస్తుత పాలనలో బీసీలకు మరింత ప్రాధాన్యం లభిస్తోందన్నారు. బీసీల అభివృద్ధి, సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందన్నారు. టీడీపీ ఆవిర్భావంతోనే బీసీలకు నిజమైన న్యాయం జరిగిందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన స్వర్గీయ నందమూరి తారకరామారావు రాజకీయాల్లో కొత్త చైతన్యాన్ని తీసుకువచ్చి బీసీల వర్గాలకు ప్రాధాన్యం కల్పించిన నాయకుడని ఆయన తెలిపారు. బీసీలను గుర్తించి వారిని చట్టసభల్లో రాణించేలా అవకాశాలు కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే జిల్లా పరిషత్‌లలో బీసీలకు చైర్మన్ పదవులు లభించాయని ఆయన గుర్తు చేశారు. నిన్న నిర్వహించిన బీసీ గర్జన సభలో వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విమర్శించారు. బీసీల ఎదుగుదలకు కృషి చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఎన్టీఆర్ చూపిన మార్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు.రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, మంత్రివర్గం, కార్పొరేషన్లు, ఇతర కీలక పదవుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని చెప్పారు. గత ఐదేళ్ల పాలనను ప్రస్తుత రెండు సంవత్సరాల పాలనతో పోల్చి చూస్తే ఎవరు బీసీలకు మేలు చేశారో ప్రజలకు స్పష్టంగా తెలుస్తుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల అభివృద్ధికి ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని, బీసీలను ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం చేయడమే పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు. వైసీపీ నాయకులు టీడీపీపై అనవసర విమర్శలు చేయకుండా గతంలో చేసిన తప్పులకు బీసీలకు క్షమాపణ చెప్పాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

మంగళవారం 28 ఏప్రిల్ 2026


# దివంగత వైయస్ అభిషేక్ రెడ్డి 38 వ జన్మదిన సందర్భంగా వేల్పుల రాము దివ్యాంగులకు చేయూత

### పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు - మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప

ప్రజాభూమి,పులివెందుల



ప్రజానాయకుడిగా,సౌమ్యుడిగా, సహృదయుడిగా, ముఖ్యంగా ప్రజానాడి తెలిసిన వైద్యుడిగా, యువసేవాతత్పరుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, నియోజకవర్గ ప్రజలందరి ఆదరాభిమానాలు చూరగొన్న అభిషేక్ రెడ్డి ఎంతో భవిష్యత్తు ఉన్న నాయకుడిగా ఎదుగుతున్న తరుణంలో, దురదృష్టవశాత్తు, విధి అయనను మన నుండి దూరంచేసినప్పటికీ, ఆయన జ్ఞాపకాలు, మధుర స్మృతులు, ఆయన చేపట్టిన ప్రజాసేవాకార్యక్రమాలు మన హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపో తాయని, జననాయకునికి మరణం లేదని, పులివెందుల ప్రజాబాహుల్యంలో ఆయనపేరు చిరంజీవిగా చిరకాలం నిలిచిపోతుందని, వైఎస్ కుటుంబ వినీలాకాశంలో చిరకాలం వెలుగొందే ధ్రువతారగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతా రని, అభిషేక్ 38వ జన్మదినం దివ్యాంగుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని,ఈసందర్భంగా ప్రజానేత వేల్పుల రాము దివ్యాంగులకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గోటూరు చిన్నప్ప అన్నారు.దివంగత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత డా.వైయస్ అభిషేక్ రెడ్డి 38వ జయంతిని పురస్కరించుకుని వేల్పుల రాము ఆధ్వర్యంలో స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో వైయస్ అభిషేక్ రెడ్డి సతీమణి డాక్టర్ సౌఖ్యరెడ్డి, వారి కుమార్తెలు ఆకర్ష, అక్షర తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించారు. అనంతరం వేల్పుల రాము సమకూర్చిన గృహోపకరణాలు, దివ్యాంగుల చేతివృత్తుల కేంద్రానికి ఆర్థిక సహాయం వైయస్అభిషేక్ రెడ్డి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగుల కు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందుగా పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో అంధులకు వైఎస్ అభిషేక్ రెడ్డి 38వ జన్మదినాన్ని పురస్కరించుకొని అంధు లకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి సునీల్, టైలరింగ్ శిక్షకురాలు మల్లీశ్వరి, వైఎస్ఆర్సిపి నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, దేరంగుల చంద్రమౌళి, షమీవుల్లా, కనక, శ్రీరాములు, సంపత్, నాగరాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి విజయానికి 7 సోపానాలు

### - విద్యార్థులు ప్రకృతి నుంచి పాఠాలు నేర్చుకోవాలి- డా. ఎన్. తులసి రెడ్డి




ప్రజాభూమి, వేంపల్లె



విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఏడు విజయ సోపానాలను అలవర్చుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి సూచించారు. స్థానిక పట్టణంలో శ్రీనివాస హై స్కూల్ 14వ వార్షికోత్సవం ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యాసంపదే అన్ని సంపదల్లో శ్రేష్ఠమని అన్నారు. గత 14 ఏళ్లుగా పరిసర ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్న ఈ విద్యాసంస్థను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. భవిష్యత్తులో పాఠశాల రజతోత్సవం, స్వర్ణోత్సవం, వజ్రోత్సవం, ప్లాటినం ఉత్సవం, శతాబ్ది ఉత్సవాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు ప్రకృతి నుంచి పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, జంతువులు, పక్షులు వంటి ప్రకృతిలోని ప్రతి అంశం గురువులాంటిదేనని తెలిపారు. విద్యార్థి విజయానికి అవసరమైన ఏడు సోపానాలు ఇవేనన్నారు---ఆత్మవిశ్వాసం, అవిశ్రాంత కృషి, ఏకాగ్రత, పవిత్ర భావన, ఉత్సాహం, కాలం విలువ తెలుసుకోవడం, చొరవ. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కేశవులు, డైరెక్టర్లు చంద్రబాబు, చంద్రకిరణ్, అకాడమిక్ డైరెక్టర్ బాబు, చైర్ పర్సన్ లక్ష్మీకాంతమ్మ, ఇతర విద్యాసంస్థల ప్రతినిధులు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత వైయస్ అభిషేక్ రెడ్డి 38 వ జన్మదిన వేడుకలు

### వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



దివంగత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ అభిషేక్ రెడ్డి 38 వ జయంతిని వీరనారాయణ అంధుల అనాథ ఆశ్రమంలో వైయస్ అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుకలు వైఎస్సార్సీపి పులివెందుల నియోజకవర్గం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి యువనాయకులు మహేష్ రెడ్డి,రాజేష్,ప్రదీప్ ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, షమీవుల్లా ,చంద్ర మౌళి, కనక,షాను,నాగరాజు యువ నాయకులు నంద,హరి,రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 266వ జయంతి ఉత్సవాలు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రముఖ జమిందారు, స్వాతంత్ర సమరయోధుడు, పేదల పక్షపాతి రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 266వ జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చరిత్ర, తెలుగు శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అనంతరం అతిథులు, కళాశాల సిబ్బంది వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ డా. జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు ప్రజల పక్షాన నిలిచిన గొప్ప నాయకుడని, స్వాతంత్ర ఉద్యమానికి నాంది పలికిన మహనీయుడని పేర్కొన్నారు. అమరావతి ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర మాట్లాడుతూ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు వంటి మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. చరిత్ర శాఖాధ్యాపకులు డా. బాలకొండ గంగాధర్ ఆయన చరిత్రలో విశిష్ట స్థానం పొందారని పేర్కొన్నారు. తెలుగు శాఖాధ్యక్షురాలు డా. ఎల్. నాగలక్ష్మి దేవి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. కొండ సతీష్, లైబ్రరీ శాఖాధిపతి డా. పి. మాధవరావు, భౌతిక శాస్త్ర శాఖాధిపతి ఓబుల రెడ్డి, గణిత శాస్త్ర శాఖాధిపతి డా. సుధాకర్, డా. రామకృష్ణ, డా. శ్రీకాంత్ రెడ్డి, డా. మల్లేశ్వరమ్మ, కిరణ్మయి, షఫీ వుద్దీన్, ప్లేస్మెంట్ ఆఫీసర్ అరవింద్, రాజారెడ్డి, పీడీ రాచవీటి తేజేంద్రతో పాటు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జై జవాన్ జై కిసాన్ చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ శ్రీరామ్

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న మెయిన్ బజార్లో సి ఆర్ పి ఎఫ్ జవాన్ ఉత్తమ రాజు ఏర్పాటుచేసిన జై జవాన్ జై కిసాన్ చలివేంద్రాన్ని పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్, ఎస్సై మధుసూదన్ రెడ్డిలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనికుడు ఉత్తమ రాజు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఎండల వేడిమినుండి ప్రజల దాహార్తి తీర్చేందుకే ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చలివేంద్రంలో ఒకరోజు చల్లటి నీళ్లు, ఒకరోజు మజ్జిగ, ఒకరోజు పానకం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉత్తమ రాజు బార్డర్ లో దేశాన్ని కాపాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీ యమన్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేయాల న్నారు. అంతకుముందుగా సిఐ శ్రీరామ్ ను, ఎస్సై మధుసూదన్ రెడ్డి లను ఆయన దుశాల్వతో, పూలహారాలతో సత్కరించి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మనోహర్ ,పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ రైతు బిడ్డ హరి,చంద్రమోహన్ రెడ్డి, పటాన్, చిక్కని హరి, మురళి, భాష, అంబకపల్లె బాలుడు, బాలి రెడ్డి, మాజీ సైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## వరప్రసాద్ నుసన్మానించిన ఎస్టీ సంఘ నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

మాజీ కౌన్సిలర్ సాతుపాటి వెంకట పతి ఆధ్వర్యం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిసి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియమితులైన మాజీ మునిసిపల్ చైర్మెన్ వల్లెపు వరప్రసాద్ సన్మాన కార్యక్రమా న్ని సోమవారం నగరిగుట్ట రాముల గుడి వద్ద నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వరప్రసాద్, పట్టణ కన్వీనర్ (హాల్) గంగాధర్ రెడ్డి , మాజీ కో ఆప్షన్ మెంబర్. దాసరి చంద్రమౌళి, కావేటి చలపతి, సాతుపాటిశివ, కావేటి గిరి,బలిజపల్లి చంద్రమోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వరప్రసాద్ చలపతి ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి వారికి పంపిణీ చేశారు. అనంతరం ఆయనను చలపతి, ఎస్టి సంఘ అధ్యక్షుడు చెన్నకేశవులు దుశాల్వాతో పూలహారంతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరప్రసాద్ ఇలాంటి మరెన్నో ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సంఘ నాయకులు, వైకాపా నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## కడపలో పెట్రోల్ డీజిల్ సరఫరాలో పారదర్శకత అవసరం

### బ్లాక్ మార్కెట్పై కఠిన చర్యలు తీసుకోవాలి

### కూటమి ప్రభుత్వం వైఫల్యమే ప్రస్తుత దుస్థితికి కారణం

### కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య

ప్రజా భూమి, కడప సిటీ :



కడప నగరంలో పెట్రోల్, డీజిల్ సరఫరా డిమాండ్కు అనుగుణంగా సమర్థంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ సమన్వయకర్త బండి జకరయ్య అన్నారు. సోమవారం కడపలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రస్తుతం నగరంలో ఇంధన సరఫరా విషయంలో ఏర్పడిన సమస్యలు ప్రజల్లో ఆందోళన, భయాందోళనలకు దారితీస్తున్నాయని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సరఫరా జరగకపోవడం వల్ల కొందరు ఈ పరిస్థితిని దుర్వినియోగం చేసుకుని బ్లాక్ మార్కెట్కు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి బ్లాక్ మార్కెట్పై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇంధన పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం, ఎన్నికైన ప్రజాప్రతినిధులుఈసమస్యపై ప్రత్యేకదృష్టిపెట్టాలని,ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని కోరారు. సమస్యలు ఉంటే వాటిని ప్రజలకు వెల్లడించాలని, దాచిపెట్టకుండా సమయానుకూలంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ,ఎన్డీఏ ప్రభుత్వాల వైఫల్యమే ఈ పరిస్థితికి కారణమని విమర్శించారు. ఇంధన సమస్యపై తక్షణ చర్యలు తీసుకుని ప్రజల భయాందోళనలను తొలగించాలని బండి జకరయ్య విజ్ఞప్తి చేశారు.

## సతీష్ రెడ్డివి ఊసరవెల్లి రాజకీయాలు

### -టిడిపి అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్

ప్రజాభూమి, కడప సిటీ:



వైకాపా నేత దస్తగిరి హత్య విషయంలో ఆ పార్టీ నేతలు సతీష్ రెడ్డి, ఇతర నేతలు చంద్రబాబు, జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి పై చేస్తున్న విమర్శలు సిగ్గుచేటని టీడీపీ అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ మండిపడ్డారు. టీడీపి జిల్లా కార్యాలయంలో టిడిపి నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. వైకాపా నేత దస్తగిరి హత్యోదంతంపై వాస్తవాలు మాట్లాడిన భూపేష్ రెడ్డి పై ఆపార్టీ నేతలు ఓర్వలేక విమర్శలకు దిగడం ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శన మన్నారు. భూపేష్ రెడ్డి జిల్లా అధ్యక్షులుగా నీతి, నిజాయితీ తో పనిచేస్తున్నారని, జరిగిన సంఘటన నేపథ్యంలో వైకాపా నేతల ప్రమేయం వెలుగులోకి వచ్చిన అంశాలను ప్రస్తావిస్తే వాటిని జీర్ణించుకోలేక ఎదురుదాడికి దిగడం దుర్మార్గమన్నారు. సతీష్ రెడ్డి టిడిపిలో రాజకీయంగా ఎదిగి పదవులు అనుభవించి ఇపుడు టిడిపి, ముఖ్యమంత్రి చంద్రబాబు పై ఆరోపణలు చేయడం చూస్తే ఊసరవెల్లి గుర్తు వస్తోందన్నారు. సొంతపార్టీ కార్యకర్త దస్తగిరి హత్య విషయం లో వైకాపా నేతల రోజు వారీ ప్రెస్ మీట్లు, చూసి ప్రజలు అసహించు కుంటున్నారని, ఇప్పటికైనా వైకాపా నేతలు వాస్తవాలు గ్రహించి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. సమావేశం లో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు జయ సుబ్బారెడ్డి, డాక్టర్ నజీముద్దీన్, పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్దన్ లు పాల్గొన్నారు.

## మాధవరంలో కన్నులపండువగా శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు






ప్రజాభూమి, సిద్ధవటం: మండల పరిధిలోని మాధవరం-1 గ్రామంలో వెలసిన పద్మశాలీయుల కులదైవం శ్రీ భద్రావతి సమేత భావనారాయణ స్వామి 29వ వార్షిక బ్రహ్మోత్సవాలు రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆది, సోమవారాల్లో జరిగిన ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజైన ఆదివారం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం వేళ అశేష భక్తజనం మధ్య, వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవాన్ని కన్నులపండువగా జరిపించారు. అనంతరం రాత్రి వేళ ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామివారికి హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. రెండవ రోజైన సోమవారం ఆలయంలో వసంతోత్సవం నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. రాత్రి ఏకాంత సేవతో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తి భావంతో, జైకారాలతో మారుమోగాయి.

## సీఐ వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకలంగా కలిసిన సిద్ధవటం యువత



ప్రజాభూమి, సిద్ధవటం:

ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి. వెంకటేశ్వర్లును సోమవారం సిద్ధవటం మండల యువత, చేనేత కార్మికులు మర్యాదపూర్వకలంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. యువత సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ పెడదారి పట్టకుండా ఉన్నతమైన మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. యువతకు ఏ అవసరం వచ్చినా, ఏవైనా సమస్యలు ఎదురైనా ధైర్యంగా తనను సంప్రదించవచ్చని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల టీడీపీ తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా సుధీర్ రాయల్, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగ కార్యదర్శి అవ్వారు రవిశంకర్, వార్డు మెంబర్ సామల చెంగయ్య, పుత్తా వెంకటసుబ్బయ్య, సాధు వెంకటేశు, ఉప్పల వెంకటేశు, టి. పెంచలయ్య, జింకా శివ తదితరులు పాల్గొన్నారు.

## 11వ పోలీస్ బెటాలియన్లో ఘనంగా రాజా వాసిరెడ్డి వెంకట్రాద్రి నాయుడు జయంతి వేడుకలు

ప్రజాభూమి, సిద్ధవటం: స్థానిక 11వ పోలీస్ బెటాలియన్లో సోమవారం రాజా వాసిరెడ్డి వెంకట్రాద్రి నాయుడు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్ పి. రాజశేఖర్ హాజరై, వెంకట్రాద్రి నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. అమరావతి జమీందార్గా వెంకట్రాద్రి నాయుడు గారు చేసిన ప్రజా సేవలు, ఆలయాల పునరుద్ధరణ పనులు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ధర్మం, దానగుణం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్/డి.ఎస్.పి శ్రీ కె. వెంకటప్ప, ఆర్ఐలు , ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు మరియు ఇతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కడప రిమ్స్లో గుర్తుతెలియని వ్యక్తి మృతి ఆచూకీ కోసం పోలీసుల గాలింపు



ప్రజాభూమి, సిద్ధవటం: అనారోగ్యంతో కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు సిద్ధవటం ఎస్ఐ హారిక తెలిపారు. ఏప్రిల్ 17న భాకరాపేట సమీపంలో అనారోగ్యంతో పడి ఉన్న ఈ వ్యక్తిని 108 అంబులెన్స్లో రిమ్స్కు తరలించగా, ఈ నెల 21న రాత్రి చికిత్స పొందుతూ మరణించారు. ప్రస్తుతం మృతదేహాన్ని కడప మార్చురీలో భద్రపరిచారు. మృతుని వివరాలు తెలిసిన వారు 9121100581 లేదా 9121100584 నంబర్లకు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

## గోమాతను 'జాతీయ ప్రాణి'గా ప్రకటించాలి -సిద్ధవటం తహాశీల్దార్కు వినతి



ప్రజాభూమి, సిద్ధవటం: గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరుతూ శ్రీ లక్ష్మీ ప్రసన్న గోశాల ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం సిద్ధవటం తహాశీల్దార్ ఆకుల తిరుమల బాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ నరసింహస్వామి మాట్లాడుతూ.. గోవును జాతీయ జంతువుగా గుర్తించాలనే డిమాండ్తో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి గోవుకు జాతీయ హోదా కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వెంకట రమణారెడ్డి, గంజి సుబ్బరాయుడు, రోశయ్య, శివ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి,పులివెందుల

నేడు పెద్ద రంగాపురం గ్రామంలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగనుందని పులివెందుల విద్యుత్ రూరల్ ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆర్ డి ఎస్ ఎస్ పనులు ఉన్నందున పెద్దరంగాపురం గ్రామానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని కావున దయచేసి విద్యుత్తు వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు

## డీజిల్ కొరతతో తొట్టంబేడు లో వాహనదారుల అవస్థలు -- పెట్రోల్ బంకుల వద్ద క్యూలు

**నాలుగు రోజులుగా డీజిల్ లభ్యం కాక ఆటో డ్రైవర్లు, వాహనదారులు ఇబ్బందులు.**

**ఉపాధి దెబ్బతినడంతో కుటుంబ పోషణపై ఆందోళన వ్యక్తం.**



ప్రజాభూమి ప్రతినిధి తొట్టంబేడు

తొట్టంబేడు మండలం, ఎంజీఎం హాస్పిటల్ సర్కిల్ పరిధిలో పెట్రోలు, ముఖ్యంగా డీజిల్ కొరత తీవ్రంగా ప్రభావం చూపుతోంది. గత నాలుగు రోజులుగా డీజిల్ అందుబాటులో లేకపోవడంతో వాహనదారులు పెట్రోల్ బంకుల వద్దకు పరుగులు తీస్తూ, గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రత్యేకంగా ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డీజిల్ లేక వాహనాలు నడపలేకపోతున్నామని, దీంతో రోజువారీ ఆదాయం పూర్తిగా ఆగిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఆటోలు నడపకపోతే మా కుటుంబాలను ఎలా పోషించాలి?" అంటూ డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ బంకుల వద్ద ఉదయం నుంచే పెద్ద ఎత్తున క్యూలు కనిపిస్తుండగా, కొంతమంది డ్రైవర్లు డీజిల్ కోసం రోజులు వేచి చూడాల్సి వస్తోందని తెలిపారు. ఈ పరిస్థితి కొనసాగితే జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటుందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం, ఆయిల్ కంపెనీలు వెంటనే స్పందించి డీజిల్ సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు. లేకపోతే ఈ సమస్య మరింత తీవ్రమై ప్రజలపై ఆర్థిక భారం పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.

## కల్తీ నెయ్యి కేసు కంచికి..? కమిషన్ రిపోర్ట్‌పై ఉత్కంఠ - - అసలు నిందితులు బయటపడతారా..?

**వారం రోజుల్లో దినేష్ కుమార్ ఏకసభ్య కమిషన్ నివేదిక సీఎంకు సమర్పణకు సిద్ధం**
**సిట్ నివేదికలో పెద్దల పేర్లు లేకపోవడంతో చర్యలపై అనుమానాలు**



ప్రజాభూమి ప్రతినిధి తిరుమల

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి సంబంధించిన కల్తీ నెయ్యి వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా కాకుండా దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. ఈ కేసుపై ప్రభుత్వం నియమించిన సిట్ నివేదిక ఆధారంగా విచారణ చేపట్టిన రిటైర్డ్ సీఎస్ దినేష్ కుమార్ ఏకసభ్య కమిషన్ తన నివేదికను తుది దశకు తీసుకువచ్చినట్లు సమాచారం. మరో వారం రోజుల్లో ఈ నివేదికను ముఖ్యమంత్రికు సమర్పించే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇప్పటికే వెలుగులోకి వచ్చిన సమాచారం ప్రకారం, సిట్ నివేదికలో కీలక రాజకీయ నాయకుల పేర్లు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. దీంతో అసలు నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటారా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కమిషన్ నివేదిక కూడా సిట్ నివేదిక పరిధిలోనే ఉండే అవకాశం ఉండటంతో, పెద్దలపై చర్యలు ఉండకపోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే భక్తుల మనోభావాలను దెబ్బతీసిన ఈ వ్యవహారంపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కీలకంగా మారింది. కమిషన్ నివేదిక నిజానిజాలను బయటపెడుతుందా లేక కేసును ముగించే దిశగా వెళ్తుందా అన్నది తేలాల్సి ఉంది.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు -- రాధాకృష్ణపై వెంటనే కేసు నమోదు చేయాలి: భూమన కరుణాకర రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాధాకృష్ణపై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు పోలీస్ అధికారి (ఏఎస్పీ)కు వినతిపత్రం అందజేశారు. జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, ఎంపీ గురుమూర్తి, తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి, చంద్రగిరి సమన్వయకర్త మోహిత్, సత్యవేడు సమన్వయకర్త నూకతోటి రాజేష్, గంగాధరనెల్లూరు సమన్వయకర్త కృపలక్ష్మి, మాజీ మేయర్ డాక్టర్ శిరీష, నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్ర రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. రాధాకృష్ణపై తక్షణ చర్యలు తీసుకుని మహిళల గౌరవాన్ని కాపాడాలని వారు పోలీస్ శాఖను కోరారు.

## "రాత్రి 10 గంటల తరువాత షాపులు తప్పనిసరిగా మూసివేయాలి" -- నాగలాపురం ఎస్ఐ సునీల్.

**తిరుపతి జిల్లా పోలీస్ శాఖ కఠిన నిర్ణయం**



ప్రజాభూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు నాగలాపురంలో రాత్రి 10 గంటల తరువాత అన్ని వ్యాపార సంస్థలు తప్పనిసరిగా మూసివేయాలని నాగలాపురం ఎస్ఐ సునీల్ స్పష్టం చేశారు. ఇటీవల పెరుగుతున్న చట్టవ్యవస్థ సమస్యలు, రాత్రివేళల్లో జరుగుతున్న అనుచిత కార్యకలాపాలను నియంత్రించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్ఐ సునీల్, ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని, అందుకోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. నిర్ణయాన్ని ఉల్లంఘించే షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, వ్యాపారులు సమయానికి షాపులు మూసివేసి పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయంతో నాగలాపురంలో రాత్రివేళల్లో శాంతి భద్రతలు మరింత మెరుగుపడతాయని పోలీస్ అధికారులు భావిస్తున్నారు.

## రేణిగుంటలో పెట్రోలు బంకులపై ,ఆకస్మికతనిఖీలు చేసిన, పోలీస్అధికారులు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట పట్టణంలోని పలు పెట్రోలు బంకులలో డీఎస్పీ శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వినియోగదారులకు నాణ్యమైన ఇంధనం అందుతున్నదా, కొలతల్లో ఎలాంటి అక్రమాలు జరుగుతున్నాయా అనే అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బంకులలో ఉన్న మీటర్ల సరిచూడడం, ధరల ప్రదర్శన, భద్రతా ప్రమాణాలు వంటి అంశాలను డీఎస్పీ ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ఎక్కడైనా లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెట్రోలు బంకు నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచిస్తూ, వినియోగదారులకు ఎలాంటి అన్యాయం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వినియోగదారులు కూడా ఇంధనం నింపేటప్పుడు ,మీటర్‌ను గమనించాలని సూచించారు.

## పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు వాహనదారుల ఆందోళన



ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలో ఇంధన కొరత వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. మండలంలోని కిసాన్ సేవా మిత్ర ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు చెందిన శ్రీధర్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పెట్రోల్, డీజిల్ పరిమితంగా అందుబాటులో ఉండడంతో ప్రజలు ఉదయం 6 గంటలకే బంక్ వద్ద బారులు తీశారు. ఇంధనం సరిపడా లభించకపోవడంతో కొన్ని బంకుల్లో "నో స్టాక్" బోర్డులు ఏర్పాటు చేయడం కనిపించింది. దీంతో అవసరమైన ఇంధనం కోసం వాహనదారులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ వాహనాలకు ఇంధనం నింపించుకోవడానికి తొందరగా బంక్ వద్దకు చేరుకుంటున్నారు. అయితే పరిమిత సరఫరా కారణంగా అందరికీ ఇంధనం అందకపోవడం వల్ల నిరాశ వ్యక్తమవుతోంది. ఇలాంటి పరిస్థితులు కొనసాగితే సాధారణ జీవనం దెబ్బతింటుందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఇంధన సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## దైవక్షేత్ర గౌరవానికి భంగం... జెండాల అడ్డంతో విగ్రహాలు మాయమైందా? బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మహాసభల పేరుతో దైవ విగ్రహాలు, సాంస్కృతిక చిహ్నాలు కప్పివేతపై ప్రజల ఆగ్రహం.**

**వెంటనే జెండాలు తొలగించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.**



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

దైవక్షేత్రంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన తిరుపతి మహానగరంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల పేరుతో నగర సౌందర్యం, ఆధ్యాత్మిక విలువలకు భంగం కలిగించే విధంగా జెండాలు ఏర్పాటు చేయడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. తిరుణామాల కింద ఫ్లైఓవర్ ప్రాంతం, పూర్ణకుంభం సర్కిల్, రామానుజ సర్కిల్, లక్ష్మీపురం సర్కిల్ వంటి కీలక కూడళ్లలో భారీగా జెండాలు, తీగలు కట్టడంతో అక్కడి విగ్రహాలు పూర్తిగా కనిపించకుండా మారాయి. ప్రత్యేకంగా రామానుజాచార్యుల విగ్రహం వంటి ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యం ఉన్న చిహ్నాలను కూడా కప్పివేసేలా ఏర్పాట్లు చేయడం ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని నగర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పూర్ణకుంభం సర్కిల్‌లోని కలశం కూడా జెండాల మధ్య కనిపించకుండా పోవడం నగర సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన లేకుండా చేసిన చర్యగా విమర్శిస్తున్నారు. సాధారణంగా కార్యక్రమాల కోసం జెండాలు ఏర్పాటు చేయడంలో ఎటువంటి అభ్యంతరం లేదని, కానీ దైవాంశాలకు సంబంధించిన విగ్రహాలను కప్పివేసే విధంగా చర్యలు తీసుకోవడం అసభ్యకరమని, అంగీకరించలేనిదని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ఇది కేవలం నగర సౌందర్యానికే కాదు, తిరుపతి ఆధ్యాత్మిక ప్రతిష్టకూ మచ్చ తెచ్చే చర్యగా భావిస్తున్నారు. ఇలాంటి ఘటనలపై అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంటనే జెండాలను తొలగించి విగ్రహాలు స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించి ఈ విధమైన కార్యక్రమాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన మార్గదర్శకాలు అమలు చేయాలని, దైవక్షేత్ర గౌరవాన్ని కాపాడాలని తిరుపతి ప్రజలు కోరుతున్నారు.

## తిరుపతి జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడుగా డాక్టర్ సుధాకర్, నెంబర్ మునిరత్నం ఎన్నిక

**-తిరువతి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సుధాకర్,మెంబర్ గా మునిరత్నం బాబు. -జూన్ 5 నుంచి రేణిగుంటలో సెవెన్స్ ఫుట్‌బాల్ టోర్నీ.**



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట

తిరుపతి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్‌లో నూతన నియామకాలు జరిగాయి. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా విశ్రాంతి పిడి డా.సుధాకర్, మెంబర్‌గా మునిరత్నం బాబు నియమితులయ్యారు. ఈ మేరకు అసోసియేషన్ కార్యవర్గం అధికారికంగా వెల్లడించింది. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఫుట్‌బాల్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు, ప్రతినిధులకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారు మాట్లాడుతూ.. జిల్లాలో ఫుట్‌బాల్ క్రీడకు పూర్వవైభవం తీసుకువస్తామని, యువ క్రీడాకారుల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు నిరంతరం కృషి చేస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగానే, జూన్ 5, 6 మరియు 7 తేదీల్లో రేణిగుంట రైల్వే ఇన్‌స్టిట్యూట్ మైదానంలో భారీ స్థాయిలో సెవెన్స్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని, జిల్లాలోని ఫుట్‌బాల్ జట్లు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మునిరత్నం బాబు కోరారు.

## రేణిగుంటలో మహిళలు,చిన్నారుల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

మహిళలు,చిన్నారుల భద్రతకు ప్రాధాన్య తనిస్తూ, రేణిగుంట అర్బన్,పోలీసుల ఆధ్వర్యంలో రేణిగుంట ఎంపీడీవో రవిచంద్ర,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చక్రపాణి,అంగన్వాడీ, ఆశా వర్కర్స్,మహిళలు పాల్గొని రేణిగుంటలో సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానికపోలీసు అధికారులు,మహిళా సిబ్బంది, విద్యార్థులు,గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా రేణిగుంట డీఎస్పీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ,మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలు,రక్షణ చర్యలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. మహిళలు ఎదుర్కొన్నా ఇబ్బందుల పై,వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా 'స్త్రీ రక్ష' పోర్టల్, 'శక్తి టీమ్' సేవలు, అత్యవసర సేవలైన 100,112 నంబర్ల వినియోగంపై స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. మొబైల్ యాప్‌ల ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని, మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లను వినియోగించుకోవాలని తెలిపారు. క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్ నియంత్రణలో భాగంగా మహిళలు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా రాత్రివేళల్లో ఒంటరిగా ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండటం,అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే సమాచారం ఇవ్వడం,సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలను పంచుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నారుల భద్రతపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, 'గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్'పై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో సన్నిహితంగా ఉండి వారి ప్రవర్తనలో మార్పులను గమనించాలని, ఎటువంటి అనుమానాస్పద ఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ జయచంద్ర, ఎస్ఐ ధర్మారెడ్డి,ఎంపీడీఓ రవిచంద్ర,పిహెచ్సి డాక్టర్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడు సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే ఆదిమూలం దృష్టి -- కలెక్టర్‌కు వినతి, త్వరిత చర్యల హామీ

**-పెండింగ్ పనులు, భూ ఆక్రమణలు, హాస్టల్ బిల్లులపై కలెక్టర్‌తో చర్చ.**
**-ఖాళీ పోస్టుల భర్తీ, సిబ్బంది రీపోస్టింగ్‌పై తక్షణ చర్యల డిమాండ్.**



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

సత్యవేడు నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల జాప్యంపై ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న కీలక అంశాలను ప్రస్తావిస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. కేవీబీ పురం మండలంలో టీటీడీ కళ్యాణ మండపం స్థలానికి సంబంధించిన ఫైల్‌ను త్వరగా టీటీడీ ఈఓకు పంపాలని సూచించారు. పిచ్చాటూరు మండలం వేలూరులో బినామీ రేషన్ షాప్ కేటాయింపుపై అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బీఎన్ కండ్రిగ మండలం కాంపాళ్లెంలో ప్రభుత్వ భూమి ఆక్రమణను వెంటనే తొలగించి పేదలకు న్యాయం చేయాలని కోరారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో హాస్టల్ భవనాల మరమ్మతులకు సంబంధించిన కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, వంట మనుషులు, స్వీపర్, వాచ్‌మెన్ పోస్టుల్లో ఖాళీలను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సత్యవేడు సీహెచ్‌సీ నుంచి డిప్యుటేషన్‌పై వెళ్లిన సిబ్బందిని తిరిగి స్థానికంగా నియమించాలని కోరారు. ఈ సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు.

## శ్రీకాళహస్తిలో ట్రాఫిక్ కష్టాలు -- యాత్రికుల సౌకర్యం కోసం హోటళ్ల సమయం పొడిగించాలని వినతి

**ట్రాఫిక్ సమస్యల నివారణతో పాటు రాత్రి 12 వరకు హోటళ్లకు అనుమతి కోరుతూ వినతిపత్రం**

**యాత్రికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పోలీసులు చర్యలు తీసుకోవాలని అభ్యర్థన.**



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

శ్రీకాళహస్తి పట్టణంలో రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు, యాత్రికుల రాకపోకల దృష్ట్యా రాత్రి వేళల్లో హోటళ్లు, టిఫిన్ సెంటర్ల పని సమయాన్ని పొడిగించాలని కోరుతూ మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు తిరుపతి జిల్లా అదనపు ఎస్పీ రవి మనోహార్ ఆచారికి వినతిపత్రం సమర్పించారు. పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తికి రాష్ట్రం తో పాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి పెద్ద ఎత్తున యాత్రికులు వస్తుంటారని, ముఖ్యంగా రాత్రి సమయంలో వారికి ఆహారం, పాలు వంటి అవసరాలు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం రాత్రి 10 గంటలకే దుకాణాలు మూసివేయాల్సిన పరిస్థితి ఉండటంతో యాత్రికులు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అలాగే పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్, ద్విచక్ర వాహనాల వేగం, ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన లోపం వంటి కారణాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. షాపింగ్ మాల్స్ వద్ద సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడం కూడా సమస్యను మరింత పెంచుతోందని చెప్పారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు కట్టుదిట్టం చేయడంతో పాటు, రోడ్డులపై మార్జిన్ లైన్లు ఏర్పాటు చేయడం, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించడం, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించడం వంటి చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా యాత్రికుల సౌకర్యార్థం హోటళ్లు, టిఫిన్ సెంటర్ల పని సమయాన్ని రాత్రి 12 గంటల వరకు పొడిగించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సురేష్, ఫరీద్, సుధీర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## డాలర్స్ దివాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి అన్నా అనిత దంపతులు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రమాణస్వీకారం చేసిన తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా తిరుపతిలోని దివాకర్ రెడ్డి .నివాసంలో వారిని కలిసిన అన్నా అనిత దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి, వారిని ఘనంగా సత్కరించి, ఆయనకు పుష్పగుచ్ఛం శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంతర్జాతీయ వేదికపై తిరుపతి కీర్తి - సౌత్ కొరియా 'వరల్డ్ క్లైమేట్ సిటీస్ ఫోరం'లో పాల్గొన్న తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, వి.సి. గోవిందరావు




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

ప్రపంచ పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర నగరాల నిర్మాణమే లక్ష్యంగా దక్షిణ కొరియాలోని యోసు నగరంలో నిర్వహించిన "వరల్డ్ క్లైమేట్ సిటీస్ ఫోరం" లో తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రతినిధి బృందం పాల్గొని తిరుపతి కి చేరుకున్నారు. తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి . మరియు తిరుపతి జాయింట్



కలెక్టర్ తుడా వైస్ ఛైర్మన్ ఆర్. గోవిందరావు గారు ఈ అంతర్జాతీయ సదస్సులో పాల్గొని, తిరుపతి ప్రాంతంలో చేపడుతున్న పర్యావరణ హిత అభివృద్ధి పనులను ప్రపంచ దేశాలకు వివరించారు. సదస్సులో భాగంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆధ్యాత్మిక నగరం తిరుపతిని పర్యావరణ పరిరక్షణలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు తుడా తరపున తీసుకుంటున్న చర్యలను వివరించారు. ముఖ్యంగా గ్రీన్ కవర్ పెంచడం, ఎనర్జీ ఎఫిషియంట్ ట్రాన్స్‌పోర్ట్ మరియు వ్యర్థాల నిర్వహణపై విదేశీ ప్రతినిధులతో చర్చించారు. వాతావరణ మార్పులను తట్టుకోగల మౌలిక సదుపాయాల కల్పనలో అంతర్జాతీయ నగరాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రపంచ స్థాయి నగరాల సరసన తిరుపతిని నిలబెట్టడమే మా లక్ష్యమని తెలిపారు. కొరియాలో మేము చూసిన అత్యుత్తమ పద్ధతులను మన ప్రాంతంలో అమలు చేయడానికి కృషి చేస్తామన్నారు. వివిధ దేశాల మేయర్లు, అర్బన్ ప్లానర్లు మరియు పర్యావరణ శాస్త్రవేత్తలతో వి.సి. గోవిందరావు భేటీ అయ్యారు. అధునాతన సాంకేతికతను ఉపయోగించి రూరల్ , అర్బన్ ప్రాంతాలను స్మార్ట్- క్లీన్ సిటీలుగా ఎలా మార్చవచ్చనే అంశంపై ఆయన అధ్యయనం చేశారు.

# చంద్రగిరి రైతాంగానికి భరోసా ఇచ్చిన దేవర మనోహర్..!

## - పవన్ కళ్యాణ్ దృష్టికి ఏనుగుల సమస్య..

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరిలో గజరాజుల బీభత్సంపై జనసేన పార్టీ ఇంచార్జ్ దేవర మనోహర్ నేరుగా క్షేత్రస్థాయిలోకి దిగి బాధితులకు భరోసా కల్పించారు. గత నాలుగు నెలలుగా కూచువారిపల్లి, ఎల్లంపల్లి, చిన్నరామాపురం గ్రామాల్లో ఏనుగుల గుంపు వరుస దాడులకు తెగబడుతూ పంట పొలాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి. రాత్రి వేళల్లో గ్రామాల్లోకి ప్రవేశిస్తున్న ఏనుగులు రైతులు ఎంతో కష్టపడి సాగు చేసిన పంటలను కాలితో తొక్కి పారేస్తుండటంతో స్థానిక రైతాంగం తీవ్ర భయాందోళనల మధ్య బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ఈ క్రమంలోనే ఏనుగుల దాడులతో నష్టపోయిన ప్రాంతాల్లో దేవర మనోహర్ పర్యటించి ధ్వంసమైన పంటలను స్వయంగా పరిశీలించారు. కూచువారిపల్లిలో రైతులు భాస్కర్ నాయుడు, సురేంద్ర నాయులకు చెందిన మామిడి తోటలతో పాటు బోరు మోటార్లను కూడా ఏనుగులు ధ్వంసం చేయగా,10 రోజుల్లో వరి పంట కోతకు వస్తుందనగా ఏనుగులు ధ్వంసం చేయడంతో రైతు జానకీరామ నాయుడు పూర్తిగా నష్టపోయారు. అలాగే ఎల్లంపల్లిలో కౌలు రైతు మునికృష్ణ యాదవ్‌కు చెందిన ఐదు ఎకరాల వరి పంట పూర్తిగా నాశనమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మునెమ్మ అనే మహిళా రైతుకు చెందిన మామిడి తోటలను కూడా గజరాజులు తొక్కి పారేసిన వైనాన్ని చూసి బాధితులను ఓదార్చారు. ఘటనా స్థలంలో ఉన్న సమయంలోనే దేవర మనోహర్ నేరుగా జిల్లా అటవీశాఖ అధికారి ( డి ఎఫ్ ఓ )కి ఫోన్ చేసి పరిస్థితి తీవ్రతను వివరించారు. మూగజీవాల దాడుల వల్ల ఆర్థికంగా చితికిపోతున్న రైతులకు తక్షణమే ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. పంటలు నాశనం కావడమే కాకుండా, ప్రాణనష్టం జరిగే అవకాశం కూడా ఉందని, అటవీశాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన స్పందించి ఏనుగుల దాడుల నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలని గట్టిగా కోరారు. అన్నదాతల కష్టాలను చూస్తూ ఊరుకోబోమని, ఈ సమస్యను వెంటనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని మనోహర్ రైతులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సాయాన్ని సత్వరమే అందేలా చూస్తామని, గజరాజుల భయం నుంచి ఈ గ్రామాలను విముక్తం చేసేలా గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాతో పాటు చంద్రగిరి మండల అధ్యక్షులు కిషోర్ ,మండల నాయకులు రాకేష్ ,సాయి,శివ ,సాయి,స్థానిక రైతులు మరియు బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.





# నేటి నుంచి స్విమ్స్‌లో వర్క్ టు రూల్ అమలు

- కార్మికుల సహనాన్ని పరీక్షించవద్దు, తక్షణం సమస్యలు పరిష్కరించాలి:
- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు డిమాండ్.
- 60 రోజుల నిరాహార దీక్షలు-యాజమాన్య నిర్లక్ష్యంపై సిఐటియు ఆగ్రహం.

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

స్విమ్స్ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నేటితో 60వ రోజుకు చేరుకున్నాయి. రెండు నెలలు పూర్తవుతున్నా యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని సిఐటియు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. "ఇవాళ చేస్తాం, రేపు చేస్తాం" అంటూ కాలయాపన చేయడం తప్ప ఎలాంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని విమర్శించింది. యాజమాన్యం నిర్లక్ష్య ధోరణికి నిరసనగా స్విమ్స్ కార్మికులు నేటి నుంచి వర్క్ టు రూల్ అమలు ప్రారంభించారు. కేవలం శానిటేషన్ పనులు మాత్రమే నిర్వహిస్తూ, తమ ఆందోళనను మరింత ఉధృతం చేశారు. ఇది సాధారణ నిరసన కాదని, సమస్యలు పరిష్కరించకపోతే తదుపరి దశలో పూర్తి స్థాయి సమ్మెకు వెళ్లే పరిస్థితి వస్తుందని కార్మికులు హెచ్చరిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు పాల్గొని ఘాటుగా స్పందించారు. దాదాపు 1000 మంది కుటుంబాలకు సంబంధించిన సమస్యను సంవత్సరాలుగా నాంచుతూ పరిష్కరించకుండా కాలయాపన చేయడం పూర్తిగా అన్యాయమని ఆయన మండిపడ్డారు. కార్మికుల సహనాన్ని పరీక్షించడం మానుకుని వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. టీటీడీ యాజమాన్యం తక్షణం జోక్యం చేసుకొని సమస్య పరిష్కారానికి ముందుకు రావాలని నర్సింగరావు పేర్కొన్నారు. ఇప్పటికే టీటీడీ ఈవో స్విమ్స్ యాజమాన్యంతో చర్చలు జరిపినప్పటికీ ఫలితాలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. 60 రోజులుగా ఎండ, వానలను లెక్కచేయకుండా రోడ్లపై నిరసన తెలుపుతున్న కార్మికుల పట్ల ఈ విధమైన నిర్లక్ష్యం అన్యాయమని తీవ్రంగా విమర్శించారు.





కార్మికులు ఇప్పటికే వర్క్ టు రూల్ చేపట్టారని, ఇంకా స్పందించకపోతే పూర్తి స్థాయి సమ్మెకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. అత్యవసర వైద్య సేవలు అందించే సంస్థలో కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం ప్రజల ఆరోగ్యానికే ముప్పు అని ఆయన స్పష్టం చేశారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ టీటీడీ, స్విమ్స్ యాజమాన్యాల వైఖరిని తీవ్రంగా ఖండించారు. కార్మిక సమస్యలను పట్టించుకోకుండా ఇంతకాలం కాలయాపన చేయడం పూర్తిగా అన్యాయమని, వెంటనే చర్చలు జరిపి స్పష్టమైన నిర్ణయం తీసుకొని కార్మికుల న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుబ్రహ్మణ్యం, నగర ప్రధాన కార్యదర్శి ఎం మాధవ్, నగర అధ్యక్షులు పి బుజ్జి, నగర ఉపాధ్యక్షులు కె వేణుగోపాల్, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి రవి, అధ్యక్షులు వి సూరి, గోపి, వెంకటేష్, జనార్దన్, వి వెంకటేష్, కోటయ్య, మునేంద్ర, మునికృష్ణ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గో-వద నిషేధించాలి-గోమాతను సంరక్షించాలి -: లక్ష్మీపతి నామామృత ప్రభువు..!

## -హరే కృష్ణ మందిరం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ..

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి:

నియోజకవర్గం పరిధిలోని, పాకాల మండలం, పాకాల పంచాయతీలో ఉన్న శ్రీకృష్ణ భక్తి ప్రేమ మందిరం నుండి పాకాల తాసిల్దార్, ఎంపీడీఓ కార్యాలయం వరకు లక్ష్మీపతి నామామృత ప్రభువు ఆధ్వర్యంలో సోమవారం గో-వద నిషేధించాలి,గోమాతను సంరక్షించాలనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టి.ఆర్.సి సురేంద్ర బాబు,ఆర్.వి ప్రసాద్, మహేంద్ర, సుబ్బారావు, చండీ దాస్ రావు,వై.బాలాజీ కలిసి గో-వద నిషేధించాలని, గోమాతను సంరక్షించాలని తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ తులసికి,ఎంపీడీఓ వాసుదేవరావు'కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీపతి నామామృత ప్రభువు మాట్లాడుతూ భారతదేశంలో ఆరాధించే దైవంగా గోమాతను పూజిస్తారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు క్షేత్రస్థాయిలో గోమాతను సంరక్షించే విధానంలో ఒక జీవో ని తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతి మండలంలో గోశాలను ఏర్పాటు చేయాలని,వాటి అభివృద్ధికి,సంరక్షణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మంజుల,నాగరాజ,అనసూయ, రెడ్డమ్మ,ప్రమీల,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.





# పెట్రోల్, డీజిల్ కొరతపై వస్తున్న వదంతులను నమ్మవద్దని విజ్ఞప్తి.

## - జిల్లాలో అవసరానికి సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నట్లు స్పష్టం

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి.

ఈ సాయంత్రానికి అన్ని పెట్రోల్ బంకులు పూర్తిస్థాయిలో పనిచేయనున్నాయి. అవసరానికి మించి ఇంధనం తీసుకోవడం వల్ల కృత్రిమ కొరత ఏర్పడుతున్నట్లు గుర్తింపు. సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, ఐపిఎస్., తిరుపతి నగరంలో పెట్రోల్, డీజిల్ కొరతపై వస్తున్న వదంతులపై స్పందించారు. ప్రజలందరూ సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అవసరానికి సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం తిరుపతి పరిధిలో ఉన్న 189 పెట్రోల్ బంకుల్లో కేవలం 26 బంకులు మాత్రమే తాత్కాలికంగా డ్రై అవుట్ అయ్యాయని, వాటికి కూడా ఈరోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల మధ్యలో ఇంధనం సరఫరా చేయబడుతుందని తెలిపారు. ఈ సాయంత్రానికి అన్ని పెట్రోల్ బంకులు పూర్తిస్థాయిలో పనిచేయనున్నాయని వెల్లడించారు. అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకోవడం వల్ల కృత్రిమ డిమాండ్ ఏర్పడి కొన్ని ప్రాంతాల్లో క్యూలైన్లు కనిపిస్తున్నాయని, ప్రజలు తమ అవసరానికి సరిపడా మాత్రమే ఇంధనం వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హెచ్చరిస్తూ, సోషల్ మీడియాలో ఎవరైనా వదంతులు వ్యాప్తి చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు..



# ఎస్ కే ఆర్ కళాశాల సమస్యల పరిష్కారానికి కృషి ఎమ్మెల్యే సునీల్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న ఎస్ కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ను ప్రభుత్వం సస్పెండ్ చేసిందని ఉపాధ్యాయులు పురపు విద్యార్థులు కళాశాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని దానికి మామ వంతు సహకారం అందిస్తామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ఎస్ కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇటీవల ఫీజులు చెల్లించాలని విద్యార్థులను ప్రిన్సిపాల్ ఇబ్బంది పెట్టడంతో ఈ సమస్యను ప్రభుత్వానికి ఎమ్మెల్యే తెలియజేయడంతో ప్రిన్సిపాల్ వైఖరి సక్రమంగా లేకపోవడంతో ప్రభుత్వం ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసింది కళాశాల నిర్వహణపై అధ్యాపకులు విద్యార్థులతో ఎమ్మెల్యే సునీల్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు పలు అంశాల గురించి చర్చించారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇదే కళాశాలలో చదువుకొని ఈ స్థాయిలో ఉన్నానని ఇటీవల విద్యార్థిల పట్ల ప్రిన్సిపాల్ వైఖరి బాధ కలిగించిందని అన్నారు ఎంతో ఘన చరిత్ర కలిగిన ఎస్ కే ఆర్ కాలేజీలో ఎక్కువ అడ్మిషన్లు జరిగేలా విద్యార్థులు వారికి తెలిసిన వారికి చెప్పాలని సూచించారు. కళాశాల పూర్వపు విద్యార్థిగా ఎటువంటి సహకారం కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు ఈ సమావేశంలో చెంచురామయ్య ,రహీం ,నాగేంద్ర ప్రసాద్ ,పెంచలయ్య, సురేంద్ర, మస్తాన్ నాయుడు ,తదితరులు పాల్గొన్నారు.





# నాయుడుపేటలో పెట్రోల్ కొరతపై అధికారుల ఉక్కుపాదం

## - ఎస్.కె.ఎల్.ఎస్ బంకు ను తనిఖీ చేసిన ఆర్డీఓ దేవేందర్ రెడ్డి

**బంకుల్లో తనిఖీలు చేపట్టిన ఆర్డీఓ, తహాశీల్దార్ మరియు పోలీస్ యంత్రాంగం.**

**కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు – వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశం.**

**పెట్రోల్ బంకు వద్ద భారీ రద్దీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించిన అధికారులు**

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

నాయుడుపేట పట్టణంలోని పెట్రోల్ బంకుల్లో గత కొద్దిరోజులుగా ఇంధన కొరత ఏర్పడి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. సోమవారం సూళ్లూరుపేట ఆర్డీఓ దేవేందర్ రెడ్డి , నాయుడుపేట తహాశీల్దార్ యువరాజు మరియు సిఐ వెంకటేశ్వర్లు తో కలిసి స్థానిక ఎస్.కె.ఎల్.ఎస్ పెట్రోల్ బంకును ఆకస్మికంగా తనిఖీ చేశారు. బంకు వద్ద కిలోమీటర్ల మేర బారులు తీరిన వాహనాలను, గంటల తరబడి నిల్చున్న వాహనదారుల అవస్థలను ఆర్డీఓ స్వయంగా పర్యవేక్షించారు. చుట్టుపక్కల బంకుల్లో స్టాక్ లేకపోవడం వల్ల ఇక్కడికి రద్దీ పెరిగిందని గుర్తించిన అధికారులు, బంకులో ఉన్న నిల్వలను మరియు కంపెనీ నుండి అందుతున్న సరఫరాను రికార్డుల ద్వారా పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆర్డీఓ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇంధన సరఫరా సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎవరైనా కావాలని కృత్రిమ కొరత సృష్టించినా లేదా నిల్వలను దాచిపెట్టినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బంకు వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా మరియు వినియోగదారులకు త్వరగా పెట్రోల్ అందేలా సిబ్బందిని పెంచుకోవాలని యాజమాన్యానికి సూచించారు. భద్రతా చర్యలపై సిఐ ఆదేశాలు: బంకు వద్ద తోపులాట జరగకుండా మరియు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీస్ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తుందని సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజలు సంయమనం పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



# వృద్ధాశ్రమంలో అన్నదానం,, అమరయ్య నాయుడు సేవాగుణం అభినందనీయం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు శ్రీ పేపళ్ల అమరయ్య నాయుడుడ శ్రీమతి పావని గార్ల తనయుడు పేపళ్ల భరత్ కుమార్ చౌదరి జన్మదిన సందర్భంగా గూడూరు పట్టణంలోని ఓం శ్రీ సాయిరాం చారిటబుల్ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఆర్యవైశ్య ప్రముఖులు, గూడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, శ్రీ సోమి శెట్టి చెంచురామయ్య మాట్లాడుతో, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకమండల సభ్యులు, మా మిత్రుడు శ్రీ పేపళ్ల అమరయ్య నాయుడు కుమారుడి జన్మదిన సందర్భంగా, వృద్ధాశ్రమంలో భోజనాలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమానికి నన్ను ప్రత్యేకంగా ఆహ్వానించినందుకు అమరయ్య నాయుడు కు, నేను ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు వారికి ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలియజేశారు,, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పచ్చవ నరసింహనాయుడు మాట్లాడుతూ, అమరయ్య నాయుడు కుమారుడు జన్మదిన సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం చేయడం మంచి ఆలోచన అని చెప్పారు, అమరయ్య నాయుడు మాట్లాడుతో మా కుమారుడు జన్మదిన సందర్భంగా ఇక్కడికి విచ్చేసి ఆశీశులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా దన్యవాదలు తెలియజేసారు, ఈ కార్యక్రమంలో సరుపూరు వెంకటేశ్వర్లు నాయుడు, ఆరికట్ల మధుసూదన్ నాయుడు ,మోహన్ చౌదరి,కెఆర్య య, గోపాల్, వెంకటేశ్వర్లు నాయుడు,గోపాలయ్య తదితరులు,పాల్గొన్నారు,



# అంతర్జాతీయ వేదికపై తిరుపతి ప్రతిష్ట -- విదేశీ పర్యటన ముగించుకుని చేరుకున్న తుడా చైర్మన్‌కు ఘన స్వాగతం

ప్రజాభూమి తిరుపతి ప్రతినిధి

విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకుని తిరుపతి నగరానికి చేరుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని తుడా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా దుశ్శలవా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. వరల్డ్ క్లైమేట్ సిటీస్ ఫోరంలో పాల్గొని దక్షిణ కొరియా పర్యటనను పూర్తి చేసిన సందర్భంగా, అంతర్జాతీయ వేదికపై తిరుపతి ప్రాంత అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణపై తుడా చేస్తున్న కృషిని ప్రతిపాదించడం సంస్థకు గర్వకారణమని అధికారులు పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రముఖ నగరాల ప్రతినిధులు పాల్గొన్న ఈ ఫోరంలో తిరుపతి తరపున ప్రాతినిధ్యం వహించడం విశేషమని తెలిపారు. వాతావరణ మార్పులు, హరిత నగరాల నిర్మాణం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అంతర్జాతీయ నిపుణులతో జరిగిన చర్చలు భవిష్యత్తులో ఉపయోగకరంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా, అక్కడ నేర్చుకున్న ఆధునిక సాంకేతికతలు, పర్యావరణ పరిరక్షణ విధానాలను తుడా పరిధిలో అమలు చేసి తిరుపతిని మోడల్ సిటీగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ డా. యన్.వి. శ్రీకాంత్ బాబు, ఎస్.ఈ. రవీంద్రయ్య, సీ.పి.ఓ దేవికుమారి, భూసేకరణ అధికారి సుజన, హార్టికల్చర్ అధికారి మాలతి, పరిపాలన అధికారి శైలజతో పాటు జెపీఓ, ఏపీఓ, ఇంజనీరింగ్, ప్లానింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.





# పన్ను చెల్లించని కాంట్రాక్టు క్యారేజి బస్సు స్వాధీనం

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

తిరుపతి జిల్లాలో ప్రయాణికుల భద్రత మరియు మోటర్ వాహన నియమ నిబంధనల పాటింపు దృష్ట్యా కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులపై రవాణా శాఖ అధికారులు నిత్యం విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలలో భాగంగా, ఈరోజు ఉదయం చెన్నై నుండి జమ్మలమడుగు వైపు ప్రయాణిస్తున్న ఒక కాంట్రాక్ట్ క్యారేజీ బస్సును తనిఖీ చేయగా, ఆ వాహనం ఆల్ ఇండియా పర్మిట్‌కు సంబంధించిన పన్ను చెల్లించకుండా నడుపుతున్నట్లు గుర్తించబడింది. ఈ నేపథ్యంలో, మోటార్ వాహన తనిఖీ అధికారి అతికా నాజ్ తక్షణమే స్పందించి, సంబంధిత నిబంధనల ప్రకారం వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆ వాహనంపై పన్ను మరియు పెనాల్టీ కలిపి మొత్తం రూ. 2,69,000/- విధించబడింది. భువనేశ్వర్ నుండి బెంగళూరు వెళ్తున్న మరో ట్రావెల్స్ బస్సు స్పీడ్ గవర్నర్ ని ట్యాంపరింగ్ చేశారని గుర్తించి మోటర్ వాహనాల తనిఖీ అధికారి ఆంజనేయ ప్రసాద్ స్వాధీనం చేసుకున్నారు. ఈ నెలలో ఇప్పటివరకు చెన్నై, బెంగళూరు, విజయవాడ, హైదరాబాదు వంటి ప్రధాన నగరాల నుండి తిరుపతి మీదుగా ప్రయాణిస్తున్న సుమారు 1750 బస్సులను తనిఖీ చేయడం జరిగింది. వీటిలో 95 వాహనాలపై మోటార్ వాహన చట్టం మరియు సంబంధిత నియమ నిబంధనల ఉల్లంఘనలకు గాను వాహన తనిఖీ రసీదులు నమోదు చేయబడినవి. ఇప్పటివరకు ఈ తనిఖీల ద్వారా మొత్తం రూ. 10 లక్షలకుపైగా పన్ను మరియు అపరాధ రుసుములు విధించబడినవి. ఈ తనిఖీలలో పాల్గొన్న తిరుపతి జిల్లా మోటార్ వాహన తనిఖీ అధికారులందరినీ ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ అభినందించారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ఇటువంటి వాహన తనిఖీలు నిరంతరంగా కొనసాగించబడతాయని ఆయన తెలిపారు. రవాణా నిబంధనలు పాటించని వాహనాలపై భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. వాహన యజమానులు, ఆపరేటర్లు అన్ని పత్రాలు, పన్నులు సక్రమంగా చెల్లించి, నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడపవలసిందిగా సూచించారు.







# వ్యవసాయ శాఖ సిబ్బందికి శిక్షణ తరగతులు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్మెంట్ న్యాచురల్ ఫార్మింగ్ ఆధ్వర్యం లో గూడూరు మండల వ్యవసాయ శాఖ సిబ్బంది వి ఏ ఏ వీ హెచ్ ఏ వి ఎస్ ఏలకు మరియు ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది కి రెండు రోజుల శిక్షణా కార్యక్రమం లో భాగంగా మొదటి రోజు శిక్షణా కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి ,గూడూరు వి.రమేష్ , ఏపీ సీఎం ఎఫ్ ఎం టి పూర్ణిమ, మెంటార్ విజయకుమారి , హాజరై ఏపీ సిఎన్ఎఫ్ యొక్క ప్రాముఖ్యతను మరియు రానున్న ఏలినో ను ఎదుర్కోవడం లో సిఎన్ఎఫ్ పాత్రను వివరించారు. వ్యవసాయంలో ఘన, ద్రవ జీవామృతాలు, విత్తన గుళికలు యొక్క ఉపయోగాలను వివరించి , వాటి తయారు విధానాన్ని డెమో గా చూపించడం జరిగింది. అలాగే రానున్న ఎల్నీనో యొక్క ప్రభావాన్ని ఎదుర్కోవడానికి పీఎండిఎస్ ఎంతగానో ఉపయోగపడుతుందని కావున రైతులను పి ఎమ్ డి ఎస్ వాడేలా చూడాలని తెలియజేశారు. రైతుకు నిరంతర ఆదాయాన్నిచ్చే ( ఎనీ టైమ్ మని ) మోడల్ పై శిక్షణ మరియు క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు ఏపీ సీఎం ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు..





ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

మంగళవారం 28 ఏప్రిల్ 2026

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 303 అర్జీలు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి-:జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



తిరుపతి, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన



పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డి.ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రోజ్ మాండ్, అనురాధ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ -177, సెర్ప్ -12, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్- 11, హోమ్- 14, పంచాయతీరాజ్- 21, హార్టికల్చర్- 3, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు- 2, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్- 3, సర్వే -18, అగ్రికల్చర్- 1, ఫ్యామిలీ వెల్ఫేర్ -2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ -3, విద్యుత్ శాఖ -2, ఆర్టీసి -3, సివిల్ సప్లై -4, తుడా -3, రుయా -1, స్కూల్ ఎడ్యుకేషన్- 7, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ -3, జల వనరుల శాఖ -4, గిరిజన సంక్షేమ శాఖ -1, సాంఘిక సంక్షేమ శాఖ- 1, సమగ్ర శిక్ష అభయాన్ -1, రూరల్ వాటర్ సప్లై -1, టిడ్కో -1, మత్స్య శాఖ -1, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ -1, ఐ సి డి ఎస్ -1, అటవీశాఖ -1 మొత్తం 303 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# చిల్లకూరులో పెట్రోల్ బంకుల ఆకస్మిక తనిఖీ: క్యాన్లలో పెట్రోల్ పోస్తే చర్యలు తప్పవు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



నెల్లూరు జిల్లా చిల్లకూరు మండల పరిధిలోని ఏడు పెట్రోల్ బంకులను రెవెన్యూ మరియు పోలీసు అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ పూర్ణచంద్ర రావు మాట్లాడుతూ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బంకుల్లోని స్టాక్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, ప్రతిరోజూ ఓపెనింగ్ మరియు క్లోజింగ్ స్టాక్ నివేదికలను పై అధికారులకు సమర్పిస్తామని వెల్లడించారు. ముఖ్యంగా భద్రతా కారణాల దృష్ట్యా బాటిళ్లు, క్యాన్లలో పెట్రోల్ విక్రయించకూడదని యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ప్రభుత్వ బడి పిలుస్తోంది, విద్యార్థుల చేరికకు విద్యాశాఖ అధికారుల ప్రత్యేక కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలో ప్రభుత్వ బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి ఎ. ముని సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పడి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుచ్చినాయుడు కండ్రిగకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు ధనంజయులు, మోడల్ ప్రాథమిక పాఠశాల కంచనపుత్తూరు ఉపాధ్యాయుడు ఆర్. రామచంద్రయ్యమోడల్ ప్రాథమిక పాఠశాల నీర్పకోట వైసీ కి చెందిన ఉపాధ్యాయుడు మీర్జాన్ బి తదితరులు ఈ బృందంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీర్పకోట యానాది కాలనీలో ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థుల ఇళ్లను సందర్శించి, తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందించే సౌకర్యాలు, నాణ్యమైన బోధన, ఆంగ్ల మాధ్యమంలో పాఠాలు ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫాంలు, బూట్లు సాక్సులు అలాగే మధ్యాహ్న భోజన పథకం వంటి అంశాలను వారికి వివరించారు. అలాగే పేద విద్యార్థులకు ప్రభుత్వం హాస్టల్ వసతి కల్పిస్తున్న విషయాన్ని తెలియజేస్తూ, ప్రైవేట్ పాఠశాలల నుంచి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.

# ఘనంగా ధ్వజారోహణం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు అనుబంధ ఆలయమైన ఊరందూరు గ్రామంలో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారము ధ్వజారోహణ కార్యక్రమం ఆలయ అర్చకులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బీకే వెంకటేశులు, శ్రీకాళహస్తి శాసనసభ్యులు సతీమణి శ్రీమతి బొజ్జల రిషితమ్మ, అనుబంధ ఆలయాల ఏఈఓ హేమమాలిని, గుమస్తా లక్ష్మయ్య, దుర్గా ప్రసాద్, రికార్డు అసిస్టెంట్, ఆలయ అర్చకులు మరియు ఉభయ దాతలు కందాటి మునిరెడ్డి, ఊరందూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ ను బ్లాక్ మార్కెట్లో అమ్మితే కేసులు .... డి.ఎస్.పి కె నరసింహమూర్తి

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తి పట్టణంలో డిఎస్పి కే నరసింహ మూర్తి పలు పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీజిల్, పెట్రోల్ నిల్వలపై ఆరా తీసి, రికార్డులను పరిశీలించారు. నిర్వాహకులకు సూచనలు చేస్తూ, ప్రభుత్వ నిబంధనల మేరకు వినియోగదారులకు ఇంధనాన్ని విక్రయించాలని సూచించారు. అతిక్రమించి పెట్రోలు డీజిల్ బ్లాక్ మార్కెట్లో అమ్మితే కేసులు నమోదు చేస్తామని డిఎస్పీ హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలో మేరకు వినియోగదారులకు ఇంధనాన్ని విక్రయించాలని సూచించారు. డీఎస్పీ దగ్గరుండి వాహనాలను క్రమబద్ధరించి ఇంధన నిలవలను అందజేసే విధంగా చేశారు. ఈ కార్యక్రమంలో వన్ సిఐ ప్రకాష్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జల ఆదర్శం.. యల్లంపాటి దాతృత్వం

## ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేసిన కోటేశ్వరబాబు

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళుతున్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకున్నారు. ఆ కుటుంబంతోనున్న సన్నిహితం నేపథ్యంలో ఆయన



సతీమణి బొజ్జల రిషితారెడ్డి సూచనలతో వేసవి ఎండల నుంచి ఉపసమనం కోసం మజ్జిగ పంపిణీకి ప్రముఖ సంఘ సేవకులు, ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, సీనియర్ జర్నలిస్టు, ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు శ్రీకారం చుట్టారు. వారంలో మూడు రోజులు ఈ పంపిణీ చేయాలని నిర్ణయించి సోమవారం పట్టణంలోని వెంకటగిరి బస్టాండ్, బీపీ అగ్రహారం కూడలి, అక్కుర్తి ఆటో స్టాండ్ తదితర ప్రాంతాల్లోని ప్రయాణికులకు, పాదచారులకు ఆయన మజ్జిగ పంపిణీ చేశారు. సుమారు 525 మందికి ఈ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జాబ్ మేళాల ద్వారా ఎంతో మందికి ఎమ్మెల్యే ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. మరోపక్క ఆధ్యాత్మిక కేంద్రానికి అందాలు అద్దుతూ మోడల్ టౌన్ గా తీర్చి దిద్దడానికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఆ మేరకు అభివృద్ధిని పరుగులు తీయిస్తూ సేవాభావం కలిగిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ మేరకు ఈ వేసవి రీత్యా ఎండల నుంచి ఉపసమనం కోసం శ్రీకాళహస్తీశ్వరుని భక్తులకు, ప్రయాణికులు, పాదచారులకు, విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రతి శనివారం, ఆదివారం, సోమవారం ఈ పంపిణీకి చేయనున్నట్లు వివరించారు. భగవంతుడు ప్రతి ఒక్కరిలో ఉన్నాడని తోటి వారికి నిష్ష?వర్థంగా సేవలు అందిస్తే భగవంతున్ని ఆరాధించినట్లేనని పేర్కొన్నారు. నేను అనే భావన లేకుండా చేసే సేవే నిస్వార్థ సేవ అని అదే మానవ పరమార్థం కావాలని అకాంక్షించారు. ప్రతి మనిషి జీవితంలో ప్రేమ, నిజాయితీ, సిస్వార్థ సేవ అనే మూడు అంశాలు ముఖ్యమైనవిగా చెప్పారు. వీటిని ఆచరణలో పెట్టగలిగితే భగవంతుని ఆశీస్సులు తప్పకుండా లభిస్తాయని తెలిపారు. ఆ దిశగా ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నేత సాలపాక్షి నవీన్, పవన్, పురుషోత్తం రాయల్ పాల్గొన్నారు.

# ఉచిత వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి



శాఖా గ్రంథాలయము,శ్రీకాళహస్తి నందు వాసిరెడ్డి నాయక రాజులలో ప్రసిద్ధి పొందిన ప్రభువు, అమరావతి సంస్థాన పాలకుడు, కవి పండిత పోషకుడు, మంచి పరిపాలనాదక్షుడు రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి వేడుకలను ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రెడ్డి వారి గురవారెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించడమైనది. రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చిత్రపటము నకు పులహారము వేసి జ్యోతి ప్రజ్వలనం గావించి కొబ్బరి కాయ కొట్టి వారి గురించి స్మరించుట జరిగినది. తదుపరి చైర్మన్ గ మాట్లాడుతూ 28-04-2026 వ తేది నుండి 06-06-2026 వ తేది వరకు ఉదయం 8.00 గంటల నుండి 11.00 గంటల వరకు "ఉచిత వేసవి విజ్ఞాన శిబిరాలను" నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి తెలిపారు. ఈ సందర్భముగా ఉచిత వేసవి విజ్ఞాన శిబిరాలకు సంభందించిన బ్రోచర్లను ఆయన విడుదల చేశారు. రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ఈ సంవత్సరం వేసవి విజ్ఞాన శిబిరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. పిల్లలు గ్రంధాలయాలకు వేచ్చేలా వారిలో పుస్తక పఠనంతొ పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకునేలా వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, వారిలో శారీరక మానసిక వికాసాన్ని పెంచే కృషిలో భాగంగా ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరం నందు 5 నుండి 10వ తరగతి వరకు చదువుచున్న విద్యార్థులకు మెడిటేషన్, డ్రాయింగ్,స్పోకెన్ ఇంగ్లీష్,ఇంగ్లీష్ గ్రామర్,కథలు చెప్పడం వారిచే చెప్పించడం, పేపర్ క్రాఫ్ట్,గుడ్ హ్యాండ్ రైటింగ్, తెలుగు పద్యాలు,తెలుగు గ్రామర్,వ్యక్తిత్వ వికాసం, జనరల్ నాలెడ్జ్ మరియు ఇతర అంశాలపై ఉచితముగా శిక్షణ ఇస్తామన్నారు. కావున పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం వారు వారి పిల్లలను ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొనేల ప్రోత్సహించవలసినదిగా తెలిపారు. ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొనుటకు ఆసక్తి వున్న విద్యార్థిని, విద్యార్థులు, పై తెలిపిన అంశాలలో ఉచితముగా శిక్షణ ఇవ్వడానికి ఆసక్తిగల టీచర్లు,రిటైర్డ్ ఉద్యోగులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థలు రిసోర్స్ పర్సన్స్ ఎవరైనా వుంటే వారు స్థానిక గ్రంథాలయ అధికారి హరిక్రిష్ణ ని సంప్రదించవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి చెన్ను రాఘవులు యాదవ్ ఆర్ పి బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు పులి రాధాకృష్ణయ్య ,ఈ . ఆనందయ్య. ఎస్ ఎస్ ఆర్ . అకాడమీ మంజునాథ్, హ్యాండ్ రైటింగ్ ఉపాధ్యాయులు మెరుం మహావీర్ ,గ్రంథాలయ అధికారి ఎ.హరికృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు విద్యకు బలమైన పునాది అంగన్వాడి - ఐసిడిఎస్ జిల్లా అధికారి వసంతాబాయి

## -సృజనాత్మకంగా పిల్లలకు బోధించాలి - డీఈఓ కెవిఎన్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.




తిరుపతి జిల్లాలో పాఠశాల విద్యాశాఖ మరియు మహిళా అభివృద్ధి డ శిశు సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం భాగంగా "స్కూల్ ఎడ్యుకేషన్ -- ఆంధ్రప్రదేశ్ లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఎస్ ఏ ఎల్ టి " ప్రోగ్రామ్ కింద జ్ఞానజ్యోతి 120 రోజుల సర్టిఫికేట్ కోర్సు లో భాగమైన డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ కు 6 రోజుల రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమం మెడ్జీ స్కూల్, సి. రామాపురం రోడ్, తిరుపతి రూరల్‌లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ తిరుపతి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి వసంతాబాయి మాట్లాడుతూ, చిన్నపిల్లల సమగ్ర అభివృద్ధికి ఈ సి సి ఈ అత్యంత కీలకమని పేర్కొన్నారు. అంగన్‌వాడి కేంద్రాలలో పిల్లలకు నాణ్యమైన ప్రాథమిక సంరక్షణతో పాటు అభ్యాస వాతావరణం కల్పించడం ద్వారా వారి భవిష్యత్తు విద్యకు బలమైన పునాది వేయవచ్చని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా డి ఆర్ పి ఎస్ . తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకొని, మండల స్థాయిలో అంగన్‌వాడి కార్యకర్తలకు సమర్థవంతమైన శిక్షణ అందించాలని సూచించారు. ముఖ్యంగా ఆట ఆధారిత బోధన, అనుభవాత్మక అభ్యాసం, సమగ్ర శిశు అభివృద్ధి వంటి అంశాలను ప్రాముఖ్యంగా అమలు చేయాలని ఆమె ఆదేశించారు. ఈ ప్రారంభ సమావేశానికి గౌరవ జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ ముఖ్య అతిథిగా హాజరై డి ఆర్ పి ఎస్ .ను ఉద్దేశించి మాట్లాడారు. ప్రాథమిక స్థాయిలోనే పిల్లలకు పఠన, లెక్కల ప్రాథమిక నైపుణ్యాలు బలంగా ఉండటం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. అలాంటి పునాది బలంగా ఉంటే విద్యార్థుల భవిష్యత్తు విద్యాభ్యాసం సులభతరం అవుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ శిక్షణా కార్యక్రమం ఉపాధ్యాయుల నైపుణ్యాలను పెంపొందించి, బోధనను మరింత సృజనాత్మకంగా మరియు ఫలప్రదంగా మార్చే ఒక ముఖ్యమైన కార్యక్రమమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డి ఆర్ పి ఎస్ .అందరూ శిక్షణలో చురుకుగా పాల్గొని, 6 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి, నేర్చుకున్న అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ జిల్లా అధికారి వసంతాబాయి,నోడల్ ఆఫీసర్ శ్రీమతి ఏ. వాసంతి సమగ్ర శిక్ష ఎ.ఎం.ఓ చంద్ర శేఖర్ నాయుడు, కె.ఆర్. పి దేవేంద్ర,సంబంధిత అధికారులు, శిక్షణ నిపుణులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వెలుగు సంఘమిత్రులకు సెల్ ఫోన్లు పంపిణీ

## సాంకేతిక పరిజ్ఞానాన్ని మహిళ లోకానికి చేరవేయటమే మా కూటమి ప్రభుత్వం లక్ష్యం - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మహిళల ఆర్థిక అభివృద్ధి, సామాజిక సాధికారత కోసం మా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఇందులో భాగంగా నేడు వెలుగు సంఘమిత్రులకు సెల్ ఫోన్లను పంపిణీ చేసే శుభ కార్యక్రమాన్ని మన కార్యకర్తలు మరియు నాయకుల సమక్షంలో ఘనంగా ప్రారంభించడం జరిగింది. శ్రీకాళహస్తి, తొట్టంబేడు, రేణిగుంట మరియు ఏర్పేడు మండలాల్లోని 200 మంది సంఘమిత్రులకు సుమారు రూ. 37 లక్షల వ్యయంతో అత్యాధునిక సాంకేతికత కలిగిన మొబైల్ ఫోన్లను అందజేశాము. మహిళా లోకానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఈ అడుగు వేశాము. ప్రభుత్వ పథకాలు మరియు సమాచారం వేగంగా ప్రతి ఇంటికీ చేరాలనే ఉద్దేశంతో ఈ సెల్ ఫోన్ల పంపిణీని చేపట్టాము. పొదుపు సంఘాల నిర్వహణలో మహిళలు మరింత పారదర్శకంగా, వేగంగా రాణించేందుకు ఈ మొబైల్ ఫోన్లు ఎంతో దోహదపడతాయి. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ మేరకు ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడమే మా లక్ష్యం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్.మున్సిపల్ శాఖ అధికారులు.ఏపిఎం నరసింహులు. మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు. పట్టణ అధ్యక్షులు విజయకుమార్. నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వాహన త్రైమాసిక పన్నులను సకాలంలో చెల్లించండి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి జిల్లాలోని మోటార్ క్యాబ్‌లు, మ్యాక్సీ క్యాబ్‌లు, బస్సులు, లారీలు, ట్రాక్టర్-ట్రైలర్లు మరియు టిప్పర్ వాహన యజమానులకు తెలియజేయునది ఏమనగా, వాహనాలకు సంబంధించిన త్రైమాసిక పన్ను ను పెనాల్టీ లేకుండా ఈ నెల 31వ తేదీ లోపు చెల్లించుకొనే అవకాశం కల్పించబడినది. అందువల్ల వాహన యజమానులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని, గడువులోపు పన్నులు చెల్లించవలసిందిగా కోరడమైనది. పన్ను సకాలంలో చెల్లించలేకపోయిన వారి వాహనాలు తనిఖీల సమయంలో పట్టుబడిన పక్షంలో తదుపరి మే మాసము నుండి 100% పెనాల్టీ మరియు జూన్ మాసంలో 200% పెనాల్టీ విధించబడుతుందని ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలియచేశారు. అలాగే, గతంలో రవాణా శాఖ అధికారులు వాహనాలపై నమోదు చేసిన తనిఖీ రసీదులకు సంబంధించిన అపరాధ రుసుములు మరియు బకాయి పన్నులు ఉంటే, వాటిని కూడా తక్షణమే చెల్లించవలసిందిగా సూచించడమైనది. గడువు తేదీ అనంతరం పన్నులు చెల్లించని వాహనాలపై, మోటార్ వాహన చట్టం ప్రకారం, రవాణా శాఖ అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలు కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే వాహనాలను స్వాధీనం చేసుకునే అవకాశం ఉన్నదని హెచ్చరించడమైనది. అలాగే, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం మరియు మోటార్ వాహన చట్టంలోని అన్ని నియమ నిబంధనలను పాటించడం ద్వారా రోడ్డు భద్రతకు సహకరించవలసిందిగా సూచించడమైనది. రహదారి భద్రత దృష్ట్యా, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి.

# మే డేను జయప్రదం చేయండి

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి



కార్మికుల స్ఫూర్తి దినం మే డేను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో సోమవారం మే డే జయప్రదంపై సీఐటీయూ డివిజన్ నేతల సమీక్షా సమావేశం నిర్వహించారు. పుల్లయ్య మాట్లాడుతూ చికాగో కార్మికుల త్యాగాల ఫలితంగా 8 గంటల పని విధానాన్ని సాధించుకున్నామని అన్నారు. అయితే నేడు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మేలు చేకూర్చేలా 13 గంటల పని విధానానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్ళీ కార్మిక ఉద్యమం తప్పదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో కార్మికుల మధ్య స్ఫూర్తిని రగిలించేందుకు నియోజకవర్గం వ్యాప్తంగా మే మొదటి తారీఖున ఎర్ర జెండాలను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ కార్యదర్శి పెనగడం గురవయ్య, అధ్యక్షులు గురునాథం, కోశాధికారి రేవతి, గంధం మణి, రాపూరు సుబ్రమణ్యం, వెంకటేష్, వెలివేంద్రం తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నిరుపేద ప్రజల దాహార్తిని తీర్చడమే ఎం.వి. రావు ఫౌండేషన్ లక్ష్యం.

## నిరుపేదలకు బిచ్చగాళ్లకు మజ్జిగ, కూల్ డ్రింక్స్, లస్సీ ప్యాకెట్లు. పంపిణీ .

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



నిరుపేద ప్రాంతాల్లో నివసించే బిచ్చగాళ్లకు, పేద ప్రజల దాహార్తిని తీర్చడమే ఎం వి రావు ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ అన్నారు. స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు ఆదిలక్ష్మి ముద్దుల మనవడు ఆల్వార్ శెట్టి ప్రీతం బాబు వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని నిరుపేదలకు వేసవి తాపం తీర్చేందుకు ఎంవి రావు ఫౌండేషన్ కృషిచేసింది. అందులో భాగంగా బాటసారులు, బిచ్చగాళ్లు, నిరుపేదల నివసించే ప్రాంతాల్లోకి వెళ్లి మండుటెండలో వేసవి తాపాన్ని నుంచి ఉపశమనం పొందేలా వారికి మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి ప్యాకెట్లు, కూలింగ్ డ్రింక్స్, లస్సీ ప్యాకెట్లను దాదాపు 100 మందికి పైగా నిరుపేదలకు ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ పంపిణీ చేశారు . వారి దాహార్తిని కీర్తి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీ రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి బాటసారి నిరుపేదలు పాల్గొన్నారు.

# మే 5 నుండి 13 వరకు తాతయ్యగుంట గంగమ్మ జాతర నిర్వహణ

- అంగరంగ వైభవంగా జాతర నిర్వహణకు చర్యలు చేపట్టండి
- జాతరలో విద్యుత్, పుష్ప అలంకరణలతో పండుగ వాతావరణం ప్రతిబింబించాలి
- వివిధ శాఖల సమన్వయంతో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి
- వివిఐపి లకు ఉదయం 6 నుండి 8, మధ్యాహ్నం 3 నుండి 5 గం.ల మధ్య దర్శనానికి అవకాశం
- జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్
- అమ్మవారి దర్శనం సాఫీగా సాగేలా భక్తులకు క్యూ లైన్లు ఏర్పాటు చేయాలి
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా బందోబస్తు ఏర్పాటు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి, మే 5 తేదీ నుంచి 13 వ తేదీ వరకు జరిగే శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పి ఎల్ సుబ్బరాయుడు, జె సి ఆర్. గోవిందరావు, తాతయ్య గుంట గంగమ్మ దేవస్థానం బోర్డు ఛైర్మన్ ఎన్. మహేష్ యాదవ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బ్యూటిఫికేషన్ మరియు గ్రీనరీ కార్పొరేషన్ ఛైర్మన్ సుగుణమ్మ లతో కలసి తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 5 తేదీ నుంచి 13 వ తేదీ వరకు జరిగే తాతయ్య గుంట గంగమ్మ జాతరకు వేలాదిగా భక్తులు అమ్మవారి దర్శనం కోసం తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల రద్దీకి తగినట్లు సౌకర్యాలను కల్పించాలన్నారు. అలాగే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా దర్శన సౌకర్యాలు ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో ఈ ఏడాది సమర్థవంతంగా ఏర్పాట్లను చేపట్టాలని అధికారులకు సూచించారు. జాతర సందర్భంగా శానిటేషన్ నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్యూ లైన్ నియంత్రణ, పట్టణంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. వాటిని కంట్రోల్ రూంతో అనుసంధానం చేసుకుని పర్యవేక్షించాలన్నారు. పార్కింగ్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు, అంబులెన్స్ లు అందుబాటులో ఉంచాలన్నారు. తాగునీరు, మజ్జిగ అందించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ఫైర్ సేఫ్టీ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ అనౌన్స్మెంట్, రవాణా సౌకర్యం తదితర అంశాలపై ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. శానిటేషన్, మొబైలు పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాట్లపై నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జాతర సందర్భంగా తిరుపతి పట్టణంలో పండుగ వాతావరణం ప్రతిబింబించేలా విద్యుదీకరణ, పుష్పాలంకారణ చేపట్టాలని టిటిడి అధికారులకు సూచించారు. సామాన్య భక్తుల దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వివిఐపి లకు ఉదయం 6 నుండి 8, మధ్యాహ్నం 3 నుండి 5 గం. ల మధ్య దర్శనానికి అవకాశం కల్పించడం జరిగిందని ఆ సమయం లోనే వారు దర్శనానికి రావాల్సి ఉంటుందన్నారు. తాతయ్య గుంట గంగమ్మ దేవస్థాన బోర్డు మెంబర్లకు ప్రత్యేక ఐడి కార్డులు జారీ చేయాలన్నారు. విశ్వరూప దర్శనం రోజున అమ్మవారిని తీర్చిదిద్దే సాంప్రదాయ వంశీకులు మరియు పేరంటాళ్లకు ప్రత్యేక డ్రస్ కోడ్ ను రూపొందించి ఇవ్వాలన్నారు. పట్టణ ప్రధాన కూడళ్లలో విద్యుత్ దీపాలతో అమ్మవారి ప్రతిమలను రూపొందించి ఆర్చ్ లుగా ఏర్పాటుచేయాలన్నారు. జాతర నిర్వహణ విజయవంతంగా జరిగేలా ఒక ప్రత్యేక వాట్స్ అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి ఉన్నతాధికారులు, దేవస్థానం ఛైర్మన్, ఇతర అధికారులు ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనల మేరకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు మాట్లాడుతూ గంగ జాతరలో భక్తులు తొందరగా, సరళంగా అమ్మవారి దర్శనం చేసుకుని వెళ్ళేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారికి పొంగల్లు సమర్పించే వారికి ప్రత్యేక దారి ఏర్పాటు చేయాలన్నారు. పొంగల్లు పెట్టేందుకు ఒక ప్రదేశాన్ని నిర్దేశించాలన్నారు. టిటిడి వారిని సంప్రదించి బ్యాటరీ వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నడవలేని భక్తులకు వీల్ చైర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలన్నారు. బ్యారికేడింగ్ సక్రమంగా ఏర్పాటు చేయాలన్నారు. సిసి కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు రద్దీని పర్యవేక్షిస్తూ క్యూలైన్ లను నిర్వహించాలన్నారు. పోలీస్, రెవెన్యూ ఇతర శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకుని గంగ జాతరను విజయవంతం చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళికలు రూపొందించి పాత్రికేయుల ద్వారా ప్రజలకు తెలియజెప్పాలన్నారు. తాతయ్య గుంట గంగమ్మ దేవస్థాన ఛైర్మన్ ఎన్. మహేష్ యాదవ్ మాట్లాడుతూ అధికార యంత్రాంగం సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని కోరారు. సెంట్రల్ పార్క్ నుండి తుడా కార్యాలయం వరకు చలువ పందిల్లు, పెండాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆలయ కమిటీని ఏర్పాటు చేసినందున జాతర నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులకు పూర్తి సహాయ సహకారాలను అందిస్తామన్నారు.

గంగమ్మ జాతర ఉత్సవములు వివరాలు.

మే 5 మంగళవారం చాటింపు, 6వ తేదీ బుధవారం బైరాగి వేషం, 7 వ తేది గురువారం బండ వేషం, 8వ తేది శుక్రవారం తోటి వేషం, 09 వ తేది శనివారం దొర వేషం, 10 వ తేదీ ఆదివారం మాతంగి వేషం, 11 వ తేది సోమవారం సున్నపు కుండలు, 12 వ తేది మంగళవారం గంగమ్మ జాతర సప్పరం,




పేరంటాళ్ల వేషం, మే 13 వ తేది బుధవారం విశ్వరూప దర్శనం ఉంటుందని అందుకు తగినట్లు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో ఈఓ జయ కుమార్, అడిషనల్ ఎస్ పి రవి మనోహరాచారి, నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ శారదా దేవి, డిస్ట్రిక్ట్ ఎండోమెంట్ ఆఫీసర్ రామకృష్ణ, డి ఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, ఆర్ డి ఓ రామ్మోహన్, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ రమణయ్య, పాలక మండలి సభ్యులు, ఆర్ టి సి డి వి ఎం విశ్వనాథ్, టిటిడి అధికారులు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోమాతను జాతీయ జంతువుగా గుర్తించాలి

### విశ్వహిందూ పరిషత్ నాయకుల డిమాండ్

### గూడూరు తహశీల్దార్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేసిన నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గోవును దేశ జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ నాయకులు నెల్లూరు జిల్లా గూడూరులో సోమవారం డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేసిన అనంతరం విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు మల్లెమాల మురళి రెడ్డి మరియు పద్మ గోశాల నిర్వాహకురాలు మాతాజీ శ్రీదేవి మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిలో గోవుకు విశిష్ట స్థానం ఉందని, సకల దేవతల స్వరూపమైన ఆవును రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గోవధలు పెరిగిపోవడం, పశువుల మేత కోసం కేటాయించిన భూములు ఆక్రమణకు గురవ్వడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. గోమాత గౌరవాన్ని చాటేలా జాతీయ జంతువుగా ప్రకటించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని, ఇందులో భాగంగా చేపట్టిన సంతకాల సేకరణను రాష్ట్రపతి మరియు ప్రధానమంత్రికి పంపనున్నట్లు వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణయ్య, బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు గుమ్మడి శ్రీనివాస్ యాదవ్ , ఎస్ ఎల్ వి ప్రసాద్, శ్రీకృష్ణ గోశాల నిర్వాహకులు ఆచారి, ఆర్.కృష్ణంరాజు, సంపత్, పవన్, మోహన్, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రమాణ స్వీకారం చేసిన నాయకులకు అభినందనలు తెలియజేసిన రెడ్డి వారి గురువారెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

సోమవారం ఏర్పుడుకు చెందిన గాలి కృష్ణవేణి పార్లమెంట్ పార్టీ కార్యనిర్వక కార్యదర్శిగా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన అనిత పార్లమెంట్అధికార ప్రతినిధి గా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన వారు ఇరువురుని ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి వారిని శాలువాలతో సత్కరించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఏర్పేడు పిఎసిఎస్ అధ్యక్షులు కందటి మహేష్ రెడ్డి ఏర్పేడు ఎక్స్ వైస్ ఎంపీపీ మురుగన్ పార్లమెంటరీ పార్టీ యువత అధికార ప్రతినిధి రాఘవులు యాదవ్ నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి కుమారి అంజిమేడు ఆయకట్టు సంగ అధ్యక్షుడు కే సురేందర్ రెడ్డి పట్టణ యువత సలీం తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పులివెందుల మెడికల్ కాలేజీ సమీపంలో హైవే ఎగ్జిట్ పాయింట్ ను ఏర్పాటు చేయాలి- బీటెక్ రవి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల నుండి కడప కు వెళ్లే రహదారి మార్గంలో బెస్తవారిపల్లె గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అమరావతి – బెంగ ళూరు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే పైకి వాహనాలు ఎక్కేందుకు ఎంట్రన్స్,ఎగ్జిట్ పాయింట్ లు ఏర్పాటు చేయాలని బీటెక్ రవి పులివెందుల ఆర్డీవో చిన్నయ్యను, హైవే అధికారులను కోరారు. సోమ వారం ఉదయం బెస్తవారిపల్లె వద్ద జరుగుతున్న హైవే పనులను ఆర్డీవో చిన్నయ్య, హైవే అధికారు లతో కలిసి బీటెక్ రవి పరిశీలించారు. అనంతరం అక్కడే అధికారులతో మాట్లాడుతూ మెడికల్ కాలేజీకి సమీపంలో వెళ్తున్న ఈ హైవేకి ఎగ్జిట్ పాయింట్ ఉండడం ద్వారా ఏదైనా అత్యవస రమైతే సమీపంలోని మెడికల్ కాలేజీకి రావచ్చని అలాగే ఈ ప్రాంత అభివృద్ధికి ఈ ఎగ్జిట్ పాయింట్ అత్యంత కీలకమని ఈ ఎగ్జిట్ పాయింట్ తో పాటు భారీ వాహనాల డ్రైవర్ల రెస్ట్ రూములు, పెట్రోల్ బంక్, హోటల్స్ ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని కావున హైవే అధికారులు స్పందించి పులివెందుల కడప రహదారికి హైవేకి ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేయాలని పులివెందుల మెడికల్ కాలేజీ వద్ద ఎగ్జిట్ ఉంటే ఈ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అత్యధిక స్థాయిలో విజయవాడ,బెంగళూరుకి ఉద్యోగులు,ప్రయాణికులు, వ్యాపారస్తులు, విజయవాడ రాజధానికి వెళ్తుంటారని కడప,కదిరి వెళ్లే వారికి స్థానికులకు సౌకర్యంగా ఉంటుందని కావున హైవే అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేయాలని ఈ విషయ మై త్వరలోనే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిసి ఈ ప్రాంతంలో ఎగ్జిట్ పాయింట్, రెస్ట్ రూములు గురించి చర్చిస్తామని తెలిపారు.

## నేటి తరానికి స్ఫూర్తిదాయకం వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు

### జయంతి వేడుకల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హన్నా




ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హన్నా చెప్పారు.సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఓ.హరి ప్రసాద్ ఆధ్వర్యంలో వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ హన్నా మాట్లాడుతూ ప్రజాహిత పరిపాలన అందించిన మహనీయుడు వెంకటాద్రి నాయుడు అన్నారు.అమరావతిలో శ్రీవేణుగోపాల స్వామి, ఇతర దేవాలయము కూడా నిర్మాణం చేపట్టి అభివృద్ధి చేసిన ఘనత వెంకటాద్రి నాయుడుకే దక్కిందన్నారు. ప్రజా సంక్షేమం,ధార్మిక పరిరక్షణ,పరిపాలన దక్షతకు వెంకటాద్రి నాయుడు నిదర్శనంగా నిలిచినట్టు ఆమె గుర్తు చేశారు.నేటి యువత ఆయన ఆశయాలకు తగ్గట్టు ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతిని అధికారిక రాష్ట్ర ఉత్సవంగా జరపాలని ప్రభుత్వం ఆదేశించింది అన్నారు. ఈ నేపథ్యంలోనే వెంకటాద్రి నాయుడు జయంతిని జరుపుకున్నామన్నారు.అంతకుమునుపు కళాశాల అధ్యాపకులతో కలిసి రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చిత్రపటానికి పూలమాల వేసే ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హరిప్రసాద్,మురళి మోహన్,వెంకటేశ్వర్లు,రవిశంకర్, సుధాకర్,పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపాలెం గ్రామంలో నూతన ఆర్వోవాటర్ ప్లాంట్ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం కొత్తపాలెం గ్రామస్తుల తాగునీటి కష్టాలను తీర్చేందుకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మల్లాడి డ్రగ్స్ సంస్థ సహకారంతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఆయన సోమవారం సాయంత్రం ఘనంగా ప్రారంభించారు. గ్రామంలో ప్రజల ఆరోగ్యానికి అత్యంత కీలకమైన స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో.. మల్లాడి డ్రగ్స్ కంపెనీ సౌజన్యంతో ఇక్కడ నూతనంగా ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్‌ను రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన స్వయంగా వాటర్ ప్లాంట్ పనితీరును పరిశీలించి, నీటి నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మల్లాడి డ్రగ్స్ వంటి సంస్థలు ముందుకు వచ్చి సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. కొత్తపాలెం గ్రామంలో మల్లాడి డ్రగ్స్ వారి సహకారంతో ఆర్వో ప్లాంట్ ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉంది. గతంలో ఇక్కడ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు ఈ ప్లాంట్ ద్వారా ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన, సురక్షితమైన నీరు అందుతుంది. ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గవ్యాప్తంగా చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర, తాహసిల్దార్ శ్యాం ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో ప్రభురావు,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శిద్దారెడ్డి, ఈవో సుజాత,మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, మాజీ జడ్పిటిసిలీలావతి, హేమ,వీరేంద్ర, సింగల్ విండో భాస్కరెడ్డి,బూత్ కన్వీనర్ బాల, క్లస్టర్ ఇంచార్జ్ పుష్పనాధన్ నాటక అకాడమీ డైరెక్టర్ లువినా మేరీ, మహిళా మండల అధ్యక్షులు కుమారి స్థానిక నాయకులు, మల్లాడి డ్రగ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## వాయులింగేశ్వరుడి సన్నిధిలో అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మన్

**–కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు**
**–ఆలయ అధికారుల ఘన స్వాగతం.. వేద పండితుల ఆశీర్వచనం**



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి

దక్షిణ కాశీగా పేరుగాంచిన జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ శ్రీ సోమిశెట్టి వెంకటేశ్వర్లు సోమవారం దర్శించుకున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన ఆయనకు.. ఆలయ కార్యనిర్వాహణాధికారి బీకే వెంకటేశులు , ట్రస్ట్ బోర్డు సభ్యులు గుర్రప్ప శెట్టి సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం సోమిశెట్టి వెంకటేశ్వర్లు శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారలను అంతరాలయంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, ఏపీఆర్ఓ రవి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## టీబి రహిత దేశంగా "భారత్ను" మార్చడమే ఎంబీఏ 2.0 కార్యక్రమం

### ఉచిత చెస్ట్ ఎక్స్రే శిబిరంలో దాసుకుప్పం పిహెచ్ సి వైద్యాధికారి క్రిస్టల్ దాస్.



ప్రజాభూమి ప్రతినిధి సత్యవేడు.

టీబి రహిత దేశంగా భారత్ను మార్చాలన్న ఉద్దేశంతో ప్రధానమంత్రి టీబి ముక్తభారత్ అభియాన్ 2.0 కార్యక్రమాన్ని చేపట్టినట్టు తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ క్రిస్టల్ దాస్ పేర్కొన్నారు. జిల్లా ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ఉచిత చెస్ట్ ఎక్స్రే శిబిరాలు సోమవారం ప్రారంభమయ్యాయి.ఇందులో భాగంగా తొలి రోజు మదనంబేడు గ్రామసచివాలయంలో గుర్తించిన పలువురు టీబీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా చెస్ట్ ఎక్స్రే స్కీనింగ్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ క్రిస్టల్ దాస్ మాట్లాడుతూ ఇప్పటికే టీబి ప్రాథమికంగా లక్షణాలు ఉన్నవారిని క్షేత్రస్థాయి సర్వే ద్వారా గుర్తించడం జరిగిందన్నారు.వారందరికీ షెడ్యూల్ ప్రకారం ఉచితంగా చెస్ట్ ఎక్స్రే స్కీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.దీంతోపాటు టీబి రోగులకు అవసరమైన పోషకాహార కిట్లను అందించడం,చికిత్స ప్రక్రియను వేగవంతం చేయడమే లక్ష్యమన్నారు. ముఖ్యంగా ఇది ప్రభుత్వ-ప్రజా భాగస్వామ్యంతో జరుగుతున్న ఒక భారీ కార్యక్రమంగా ఆయన వివరించారు.టీబి లక్షణాలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచితంగా చెస్ట్ ఎక్స్రే స్కీనింగ్ పరీక్షలు చేసుకోవాలని ఆయన కోరారు.ఈ నేపథ్యంలో మదనంబేడు గ్రామ సచివాలయంలో నిర్వహించిన ఎంబీఏ 2.0 కార్యక్రమంలో 80 మందికి ఉచితంగా చెస్ట్ ఎక్స్రే స్కీనింగ్ పరీక్షలు జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యవేడు టీబి యూనిట్ సూపర్వైజర్ అనూష,ఎస్టిఎల్ఎస్ శివ,దాసుకుప్పం పిహెచ్సి ఎంపిహెచ్ఈఓ సుబ్రమణ్యం, ఎంపిహెచ్ఎస్ మురళి,ఏఎన్ఎం సరస్వతి,ఎంఎల్ హెచ్పి భాను,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయలోకంలో తీరని లోటు..

**– డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పసల పొన్నారావు కన్నుమూత**
**– శ్రీకాళహస్తిలో విషాద ఛాయలు.. నేడు వియ్యంపల్లిలో అంత్యక్రియలు**



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి

ప్రముఖ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో భారత ప్రభుత్వ డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పసల పొన్నారావు సోమవారం ఆకస్మికంగా కన్నుమూశారు. ఆయన మరణవార్త తెలియగానే న్యాయవాద లోకంతో పాటు శ్రీకాళహస్తి పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సామాన్య న్యాయవాదిగా ప్రస్థానం ప్రారంభించి, కేంద్ర ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడే అత్యున్నత పదవికి ఎదిగిన ఆయన ప్రయాణం అందరికీ స్ఫూర్తిదాయకం. పసల పొన్నారావు 2024 ఆగస్టులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు భారత డిప్యూటీ సొలిసిటర్ జనరల్‌గా నియమితులయ్యారు. అమరావతిలోని హైకోర్టులో కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ న్యాయపరమైన అంశాలలో సమర్థవంతంగా వాదనలు వినిపించి, ప్రభుత్వ ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని తోటి న్యాయవాదులు గుర్తు చేసుకుంటున్నారు. పొన్నారావు స్వస్థలమైన శ్రీకాళహస్తి పట్టణంలోని 1వ వార్డు వియ్యంపల్లినందు మంగళవారం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన పార్థివ దేహాన్ని దర్శించుకుని నివాళులర్పించేందుకు పలువురు ప్రముఖులు, న్యాయవాదులు, రాజకీయ నేతలు తరలివస్తున్నారు. ఆయన మృతి పట్ల పలువురు న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు సంతాపం వ్యక్తం చేశారు.

## అనుపల్లె ప్రత్యేక అధికారిగా పులి రాంసింగ్ బాధ్యతలు స్వీకరణ

**ప్రత్యేక అధికారి పులి రాంసింగ్ కు సత్కారం, అభినందనలు**



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం


మండలంలోని అనువల్లె పంచాయతీ ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో పులిరాం సింగ్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో పులిరాం సింగ్ను మాజీ ఎంపీపీ డి బిందు మాధవి, పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి, సచివాలయ సిబ్బంది, స్థానిక టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువులతో సత్కరించి , అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామాలలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, ప్రజా ఆరోగ్యంపై మొదట ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని గ్రామాల్లో పర్యటించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంతల వెంకటేష్ నాయుడు, బండి విజయ్ కుమార్ రెడ్డి, అక్కా దేవరాజులు , పి చిట్టిబాబు, యారం జవహర్ రాయల్, గుర్రం దేవరాజు రెడ్డి, బండి లీలా ప్రకాష్ రెడ్డి, పచ్చర్ల జగదీష్, జి మహేష్ రాయల్, బీసీ సెల్ నాయకుడు కుమార్, గుర్రం నరేష్, కే మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్
మంగళవారం, ఏప్రిల్ 28, 2026 12

# ఇంధన సరఫరాలో తాత్కాలిక రేషనలైజేషన్ విధానం అమలు

**జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జేసీ డా. నిధి మీనా లతో కలిసి పాత్రికేయుల సమావేశం**

**జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఫోన్ 08562-246344 ఏర్పాటు**



ప్రజాభూమి,కడప సిటీ:
జిల్లాలో ఇటీవల పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సమానంగా, నిరంతరంగా ఇంధనం అందించేందుకు తాత్కాలిక రేషనలైజేషన్ విధానం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లాలో ఇంధన సరఫరాపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి,జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జేసీ డా. నిధి మీనా లతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు అయిన ఐఓసీల , హెచ్పిసిఎల్,బీపీసీఎల్ , నయారా, రిలయన్స్ సంస్థలకు చెందిన పలు రిటైల్ అవుట్‌లెట్లలో ఇంధనం కొరత ఏర్పడటం జరిగిందన్నారు. ఇంధన సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సమానంగా, నిరంతరంగా ఇంధనం అందించేం దుకు ఇంధన సరఫరాలో రేషనలైజేషన్ విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 242 పెట్రోల్ బంకులు ఉండగా, వీటికి వివిధ డిపోల నుంచి ట్యాంకర్ లారీల ద్వారా సరఫరా జరుగుతోందన్నారు. అయితే గ్లోబల్ స్థాయిలో క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో బల్క్ వినియోగదారులు రిటైల్బంకులపైఆధారపడటం పెరిగిందన్నారు. దీని వల్ల కొద్దిసమయంలోనే కొన్ని బంకులలో డీజిల్ పూర్తిగా అయిపోవడం, తద్వారా సరఫరా జాప్యం ఏర్పడి ఇతర బంకుల పై ఒత్తిడి పెరగడం వంటిసమస్యలుతలెత్తుతున్నాయని కలెక్టర్ వివరించారు.జిల్లాలో హెచ్పిసిఎల్ కు చెంది న 95 బంకుల్లో 31 బంకులు, ఐఓసీల కు చెందిన 67 బంకు ల్లో 17 బంకులు, బీపీసీల్ కు చెందిన 63 బంకుల్లో 19 బంకులు, ఎస్సార్ /నయారా సంస్థకు చెందిన 14 బంకుల్లో 3 బంకులు, రిలయన్స్‌కు చెందిన 3 బంకుల్లో 1 బంకులో నిల్వలు లేకపోవడం గమనార్హం అన్నారు. మొత్తం 242 బంకుల్లో 71 బంకుల్లో ఇంధన కొరత ఉన్నట్లు అధికారులుగుర్తించారన్నారు.ఈ పరిస్థితినిఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాధారణ వినియోగానికి 10 శాతం అదనంగా ఇంధన సరఫరా చేయాలని ఆయిల్ కంపెనీలను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే రెవెన్యూ డివిజనల్ అధికారుల ఆధ్వర్యంలో ప్రతి పెట్రోల్ బంక్‌పై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసి, సరఫరా మరియు అమ్మకాలపై నిఘా ఉంచుతున్నట్లు చెప్పారు.
జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ఫోన్:08562-246344 ఏర్పాటు చేయగా, ప్రతి ఆయిల్ కంపెనీకి ఉప కలెక్టర్లను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించి సమన్వయం కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.ఇంధన సరఫరా సమానంగాజరిగేలాతాత్కాలికంగా రేషనలైజేషన్ విధానం అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విధానం ప్రకారం మూడు చక్రాల ప్యాసింజర్ ఆటోలకు ఎలాంటి పరిమితి లేకుండా డీజిల్ అందించనుండగా, కార్లు మరియు చిన్న సరుకు వాహనాలకు గరిష్టంగా 30 లీటర్లు, ప్రైవేట్ బస్సులు, సరుకు రవాణా లారీలకు 100 లీటర్లు, వరికోత యంత్రాలకు 80 లీటర్ల వరకు మాత్రమే డీజిల్ ఇవ్వాలని నిర్ణయించారన్నారు.అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా అంబులెన్స్‌లు, ప్రజా రవాణా వాహనాలు, నీరు, పాలు ట్యాంకర్లు, గ్యాస్ సిలిండర్ సరఫరా వాహనాలకు నిరంతర ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ అవసరాల కోసం డీజిల్ సరఫరా తహసీల్దార్ల సిఫార్సు మేరకు అనుమతించబడుతుందని తెలిపారు. ఇకపై పెట్రోల్ బంకుల వద్ద బాటిల్స్, క్యాన్లు, డ్రమ్స్‌లో ఇంధనం నింపడం పూర్తిగా నిషేధించబడిందని హెచ్చరించారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేయకుండా ప్రభుత్వ చర్యలకు సహకరించాలని జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేసింది.జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. ఇంధన కృత్రిమ కొరత అనేది తాత్కాలిక సమస్య మాత్రమే అని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా సమస్యాత్మకంగా ఇంధన సరఫరా జరగ బోదని తెలిపారు. అందుకుంతగిన అన్ని రకాల భద్రతా చర్యలను పోలీసు యంత్రాంగం చేపట్టిందన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు గమనిస్తే, వదంతులు ఉంటే వెంటనే జిల్లా కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు. సోషల్ మీడియా ద్వారా ఎవరైనా ప్రజాలను అనవసరంగా భయాందోళనకు గురిచేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. రైతులు మరియు వాహనదారులు తదితర వినియోగదారులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# డీజిల్, పెట్రోల్ కొరత ఉందంటూ ప్రజలు భయాందోళన చెందొద్దు.!

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
జిల్లాలో డీజిల్, పెట్రోలు కొరత ఉందంటూ ప్రజలు భయాందోళనకు గురి కావద్దని, ఎవరు కూడా అవసరానికి మించి ఎక్కువగా నిల్వలు పెట్టుకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ హెచ్చరించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ వీ. విద్యాసాగర్ నాయుడు తో కలిసి పామర్రు, గూడూరు మండలాలు, మచిలీపట్నం నగరంలో పెట్రోల్ బంకులను ఆకస్మిక తనిఖీలు చేశారు. తొలుత జాతీయ రహదారి మార్గంలో పామర్రు మండలంలోని కురుమద్దాలి రెహమాన్ బీపీసీఎల్ పెట్రోల్ బంక్ తదుపరి జుజ్జువరం లక్ష్మీ నరసింహ బిపిసిఎల్ పెట్రోల్ బంకులను ఆకస్మిక తనిఖీ చేశారు. పెట్రోల్ బంక్ లోని డీజిల్ ఆయిల్ సరఫరా నమోదు చేసే రిజిస్టర్లను పరిశీలించారు. సంబంధిత యజమానులు రెహమాన్ , పవన్ కుమార్ లతో కలెక్టర్, ఎస్పీ నేరుగా మాట్లాడారు. అడిగినంత డీజలు, పెట్రోలు రావడంలేదని మరి ముఖ్యంగా డీజిల్ తగ్గించి సరఫరా చేస్తున్నారని, ఇంకొక చోట అసలు డీజిల్ తీసుకురావడానికి వెళ్లిన వాహనం ఇంకా ఇంతవరకు రాలేదని పెట్రోల్ బంక్ యజమానులు చెప్పడంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత బిపిసిఎల్ సేల్స్ అధికారులతో సెల్ఫోన్ లో నేరుగా మాట్లాడారు. వెంటనే డీజల్ వాహనాలను పంపించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ యుద్ధం నేపథ్యంలో డీజిల్ పెట్రోల్ ఆయిల్ దొరుకు తుందో? లేదో? అని భయాందోళనతో కొంత మంది ప్రజలు అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారని, అంతే కాకుండా ఆదివారం సాధారణంగా డీజిల్ ఆయిల్ సరఫరా ఉండద న్నారు. ఈ సమస్యలు కలిసి రావడం వలన అక్కడక్కడ కొంత ఇబ్బంది వచ్చిందన్నారు. వాస్తవానికి జిల్లాలో డీజిల్ కొరత లేదని స్పష్టం చేశారు.ఇప్పటికే జిల్లా కేంద్రంలో ఒక వార్ రూము ఏర్పాటు చేశామని డీజిల్ , పెట్రోల్ కొరతపై ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాస్తవంగా డీజల్ అందించే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు.ఆయిల్ కంపెనీ మార్కెటింగ్ యజమానులందరితో మాట్లాడామని ఇప్పటికే డీజిల్ సరఫరా మొదలైందన్నారు.డీజిల్ ఆయిల్ కావాల్సినంత సరఫరా చేయడం జరుగుతుందని, ప్రజలు ఎవరూ కూడా భయాందోళనకు గురికావద్దన్నారు.ఎవరైనా అవసరానికి మించి అధికంగా పెట్రోలు డీజిల్ నిల్వ చేసుకుంటే అటు వంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జాతీయ రహదారి మార్గంలో గూడూరు లోని ఐఓసీఎల్ గోల్డ్ ప్రిన్స్ పెట్రోల్ బంక్ ను కలెక్టర్, ఎస్పీ తో కలిసి తనిఖీ చేశారు. పెట్రోల్ బంక్ మేనేజర్ దామోదర్ తో మాట్లాడి డీజిల్ పెట్రోల్ స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు.



స్టాక్ ఉందని వినియోగదారులకు సజావుగా పంపిణీ చేస్తున్నామని అతను కలెక్టర్ కి వివరించారు.అనంతరం కలెక్టర్, ఎస్పీ అక్కడి వినియోగదారులతో ముఖాముఖి మాట్లా డారు. డీజలు, పెట్రోలు అవసరం ఉండి తీసుకుంటున్నారా? లేక ఆందోళన చెంది తీసు కుంటున్నారా? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందరూ అవసరం ఉండి తీసుకుంటున్నామని చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయిల్ కంపెనీ లారీ టాంకర్ల డ్రైవర్లతో కూడా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. గతంలో ఎలా సరఫరా చేస్తున్నారు, ఇప్పుడు ఎలా సరఫరా చేస్తున్నారు, ఎంత సమయం పడుతుంది అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు.మచిలీపట్నం నగరంలోని రేవతి సెంటర్ వద్ద ఉన్న హెచ్పీసీఎల్ డీలర్ బాలేశ్వర రావుకు చెందిన పెట్రోల్ బంకును కలెక్టర్ ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేశారు.అక్కడ స్టాక్ లేదని గమనించి కలెక్టర్ మేనేజర్ రాముతో వివరాలు అడిగి తెలుసుకున్నారు దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత సేల్స్ అధికారితో మాట్లాడి వెంటనే స్టాకు పంపిం చాలని ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ ఎస్పీ వెంట డిఎస్ఓ మోహన్ బాబు, ఉయ్యూరు ఇంచార్జ్ ఆర్డీఓ, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు , తహసిల్దార్ రవికాంత్, మచిలీ పట్నం సిఐ అబ్దుల్ నబీ, పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# మదర్ థెరీసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వెటర్నరీ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ళ :
మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వెటర్నరీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజానికి అమూల్యమైన సేవలు అందిస్తున్న వెటర్నరీ డాక్టర్లను ఘనంగా సన్మానించారు. జంతు సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణలో వారు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, మండల వైస్ ఎంపీపీలు సి. బాషా, చెన్ను రాజశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పశుసంవర్ధక రంగానికి సేవలు అందించడం గర్వకారణమని, తమ బాధలను చెప్పలేని మూగజీవుల బాధలను అర్థం చేసుకుని సేవలు అందిస్తున్న వెటర్నరీ వైద్యులను అభినందించారు. ఫౌండేషన్ చైర్మన్ డా. చిత్తా రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, వరల్డ్ వెటర్నరీ డే సందర్భంగా మరణించిన పశువైద్యులు డా. అంబవరపు లక్ష్మి రెడ్డి స్మారకంగా అవార్డులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఆయన సేవలను స్మరించుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆయన కూతురు సుధారాణి ఆయన సేవలను వివరించగా, అందరూ శ్రద్ధగా విని నివాళులు అర్పించారు.



సన్మాన గ్రహీతలు: డా. కత్తి చంద్రశేఖర్, డా. కలవకూరి వెంకటసుబ్బయ్య, డా. బండి శివ శ్రీనివాసుల రెడ్డి, డా. చల్లా చెన్నారెడ్డి, డా. ఆకుల వెంకటేశ్వరరావు, డా. చొక్కం రామారావు, డా. వర అశోక్ కుమార్, డా. ఎం. భరద్వాజ్ కృష్ణఈ సన్మాన గ్రహీతలకు ముఖ్య అతిథులు మరియు ఫౌండేషన్ సభ్యులు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చాపాటి నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకట రెడ్డి, పాలకొలను రమణారెడ్డి, నారాయణ రెడ్డి, రాజా రెడ్డి, సుబ్బారెడ్డి, తులసి సురేష్, దూల్ల రఘునాథ రెడ్డి, ఇండ్ల చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బందరు రాజకీయాల్లో సెగలు


## మంత్రి కొల్లు రవీంద్రపై పేర్ని కిట్టు నిప్పులు



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
మచిలీపట్నం బందరు రాజకీయాల్లో మాటల యుద్ధం ముదిరింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తనయుడు పేర్ని వెంకటరామయ్య (కిట్టు), ప్రస్తుత టీడీపీ మంత్రి కొల్లు రవీంద్ర లక్ష్యంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. వాస్తవాలను పక్కనబెట్టి, వ్యక్తిగత విమర్శలకు దిగడం మంత్రి పదవిలో ఉన్న వ్యక్తికి తగదని ఆయన హితవు పలికారు.అధికారుల సాక్షిగా అక్రమాలు వెలుగులోకి..ఇటీవల నిర్వహించిన ప్రెస్ మీట్‌లో కిట్టు మాట్లాడుతూ, బందరు పరిసరాల్లో జరిగిన అక్రమాలను తాము ఆధారాలతో సహా బయటపెట్టామని తెలిపారు.అక్రమ రహదారి రైల్వే ట్రాక్ నుండి బందరు కోట వరకు అధికారులకు తెలియకుండానే కార్యకలాపాలు సాగుతున్నాయని ఆరోపించారు. ఈ అంశంపై తాము అధికారులను ప్రజల ముందే నిలదీశామని, కానీ సమాధానం చెప్పాల్సిన మంత్రి మాత్రం సంబంధం లేని వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు."మేము పూర్తి అవగాహనతోనే మాట్లాడుతున్నాం. మీరు ఎక్కడెక్కడ, ఏ పరిస్థితుల్లో భూములు కొనుగోలు చేశారో బందరు ప్రజలందరికీ తెలుసు.పేర్ని కిట్టుప్రాజెక్టులపై అవగాహన లేదుసెంట్రల్ మరియు స్టేట్ గవర్నమెంట్ ప్రాజెక్టుల మధ్య తేడా తెలియకుండా మంత్రి మాట్లాడుతున్నారని కిట్టు ఎద్దేవా చేశారు.అమలు బాధ్యత ప్రాజెక్టులకు కేంద్రం అనుమతులు ఇస్తుంది, కానీ వాటిని అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు.మెడికల్ కాలేజీలు మెడికల్ కాలేజీల నిర్మాణంలో కేంద్ర-రాష్ట్ర భాగస్వామ్యం గురించి మంత్రి సరైన అవగాహన పెంచుకోవాలని సూచించారు.అభివృద్ధికి అడ్డంకి గత ప్రభుత్వం ప్రారంభించిన పనులను ఆపివేయడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధిని అడ్డుకుంటోందని మండిపడ్డారు.భూసేకరణలో ద్వంద్వ వైఖరి గతంలో టీడీపీ హయాంలో వేల ఎకరాల భూమిని రైతుల నుండి బలవంతంగా సేకరించి ఇబ్బందులకు గురి చేశారని, ఇప్పుడు మాత్రం ప్రభుత్వ భూముల్లోనే ప్రాజెక్టులు చేస్తామనడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని కిట్టు ధ్వజమెత్తారు. అలాగే, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టే ప్రయత్నాలను ప్రజల తరపున అడ్డుకుంటామని హెచ్చరించారు.ప్రచారానికే ప్రాధాన్యమా?హాస్పిటల్స్, గ్రామీణ సమస్యలు, సిబ్బంది కొరత వంటి గడ్డు పరిస్థితులను పట్టించుకోకుండా, మంత్రి కేవలం ఫోటోలు, వీడియోలకే ప్రాధాన్యమిస్తున్నారని కిట్టు విమర్శించారు. ఎంఓయూల పేరుతో ఒప్పందాలు చేసుకోవడం వల్ల అభివృద్ధి రాదని, క్షేత్రస్థాయిలో ఉద్యోగాల సృష్టి జరిగినప్పుడే ప్రజలు నమ్ముతారని స్పష్టం చేశారు.

# కలెక్టర్ డీకే బాలాజీని కలిసిన ట్రైనీ కలెక్టర్ నమ్రతా అగర్వాల్

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో శిక్షణలో ఉన్న కలెక్టర్ (ట్రైనీ కలెక్టర్) నమ్రతా అగర్వాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న పాలనా పరమైన అంశాలు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీ కోసం నిర్వహణ మరియు వివి ధ ప్రభుత్వ పథకాల అమలు తీరుపై వారు చర్చించారు. జిల్లా యంత్రాంగం పనితీరును, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సవాళ్లను కలెక్టర్ డీకే బాలాజీ ఆమెకు వివరించారు. ఈ మర్యాదపూర్వక భేటీలో పలువురు జిల్లా అధికారులు కూడా పాల్గొన్నారు.



# మే 1న జిల్లాకు ముఖ్యమంత్రి రాక

**పమిడిముక్కలలో కలెక్టర్, ఎస్పీల సుడిగాలి పర్యటన**

**హెలిప్యాడ్, సభా ప్రాంగణ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ డీకే బాలాజీ**

**భద్రతా చర్యలపై ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సమీక్ష.**

**లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి యోగక్షేమాలను ఆరా తీసిన అధికారులు**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
పమిడిముక్కల మండలంలో మే 1 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారైన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేం దుకు సీఎం వస్తున్న దృష్ట్యా, అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ఆయన జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార రాజాలతో కలిసి పమిడిముక్కల మండలంలో విస్తృతంగా పర్యటించారు.క్షేత్రస్థాయిలో ఏర్పాట్ల పరిశీలనముందుగా కపిలేశ్వరపురం గ్రామ పొలాల్లో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. మ్యాపులను క్షుణ్ణంగా పరిశీలించి స్థలాన్ని ఖరారు చేశారు.బారికేడింగ్ హెలిప్యాడ్ నుండి సభ ప్రాంగణం వరకు ఇరువైపులా పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అప్రోచ్ రోడ్లు ప్రధాన రహదారి నుండి పొలాల్లోకి వాహనాలు వచ్చేందుకు వీలుగా అప్రోచ్ రోడ్లు నిర్మించాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు.పమిడిముక్కల గ్రామం లో 'ప్రజా వేదిక' ఏర్పాట్లను పరిశీలించి, ఎక్కడా చిన్న లోటుపాట్లు కూడా లేకుండా పక్కాగా పనులు పూర్తి చేయాలన్నారు.లబ్ధిదారులతో ముఖాముఖిపర్యటనలో భాగంగా అధికారులు వీరంకి లాకులు లోని ఎన్టీఆర్ కాలనీని సందర్శించారు. అక్కడ పింఛను లబ్ధిదారులు చాగంటిపాటి సాయి ప్రసన్న, గు ర్రం జగదీశ్వరి, కట్ట సుబ్బమ్మ తదితరుల ఇళ్లకు వెళ్లి వారితో ముచ్చటించారు.పింఛను సక్రమంగా అందుతుందా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని వారి బాగోగులను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసు కోవడం గమనార్హం. భారీగా తరలివచ్చిన యంత్రాంగంఈ పర్యటనలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తితో పాటు జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో పా ల్గొ న్నారు. ఉయ్యూరు ఇన్చార్జ్ ఆర్డీవో పోతురాజు, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, అగ్నిమాపక అధి కారి ఏసురత్నం, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, ఎన్ఐసి అధికారి ఫణి కుమార్ మరియు పలు శాఖ ల ఎస్.ఈలు, అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షించారు.ముఖ్యమంత్రి పర్యటనను విజ య వంతం చేసేందుకు ప్రతి అధికారి అంకిత భావంతో పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



# జగనన్న ఇళ్లు క్యాన్సిల్ చేస్తే చూస్తూ ఊరుకోం


**మాజీ మంత్రి పేర్ని నాని ఘాటు హెచ్చరిక**

**చిన కరగ్రహారం జగనన్న కాలనీలో పేర్ని నాని పర్యటన.**

**లబ్ధిదారులతో ముఖాముఖి.. సమస్యలపై ఆరా.**

**మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యలపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు , మాజీ మంత్రి పేర్ని నాని చిన కరగ్రహారం సమీపంలోని జగనన్న కాలనీలో పర్యటించారు. కాలనీలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడిన ఆయన, అక్కడ నెలకొన్న పరిస్థితులపై ఆరా తీశారు. ప్రజలకు అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.సమస్యలపై ఆరా.. ప్రజలకు భరోసాపర్యటనలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించిన పేర్ని నాని, మంచినీటి సదుపాయం, విద్యుత్ సరఫరా మరియు ఇతర మౌలిక సదుపాయాల గురించి లబ్ధిదారులను అడిగారు. ప్రజల సమస్యలను ఓపికగా విన్న ఆయన, వారికి ధైర్యం చెప్పారు. ఇంకో రెండు సంవత్సరాల్లో మళ్ళీ మన ప్రభుత్వం వస్తుంది, అప్పటి వరకు ఎవరూ అధైర్యపడకండి.. మేమంతా మీకు అండగా ఉంటాం"అని భరోసా కల్పించారు.మంత్రి కొల్లు రవీంద్రకు స్ట్రాంగ్ కౌంటర్సంవత్సరంలోపు ఇల్లు కట్టుకోకపోతే పట్టాలను క్యాన్సిల్ చేస్తామంటూ మంత్రి కొల్లు రవీంద్ర చేసిన వ్యాఖ్యలపై పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పకడ్బందీగా జియో ట్యాగింగ్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యంత పారదర్శకంగా, జియో ట్యాగింగ్ ద్వారా పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు.దమ్ముంటే క్యాన్సిల్ చేయండి: దమ్ముంటే ఇళ్ల పట్టాలను రద్దు చేసి చూడండి.. చూస్తూ ఊరుకోవడానికి ఇక్కడ ఎవరూ సిద్ధంగా లేరు అని మంత్రికి సవాల్ విసిరారు.ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగితే ఊరుకునేది లేదని, అవసరమైతే కోర్టుల ద్వారా న్యాయ పోరాటం చేస్తామని, బాధితుల తరపున నిలబడతామని స్పష్టం చేశారు.ప్రభుత్వం పేదల ఇళ్లపై రాజకీయం చేయడం మానుకోవాలని, లబ్ధిదారులను భయభ్రాంతులకు గురిచేయడం సరైంది కాదని ఈ సందర్భంగా పేర్ని నాని ఎద్దేవా చేశారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు వైఎస్ఆర్సిపి మాజీ మేయర్లు సర్పంచులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.



# అర్జీదారుల పట్ల ఆప్యాయత.. పరిష్కారంలో వేగం

**కలెక్టర్ డీకే బాలాజీ మార్క్ పాలన**

**కలెక్టరేట్‌లో మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక**

**104 అర్జీల స్వీకరణ - అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
సమస్య ఏదైనా సకాలంలో పరిష్కారం కావాల్సిందేమచిలీపట్నంప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీ ఒక నమ్మకమని, ఆ నమ్మకాన్ని నిలబెడుతూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీ కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలతో నేరుగా ముచ్చటించి వారి విన్నపాలను స్వీకరించారు.ఓపికగా ఆలకన.. తక్షణ ఆదేశంఈ రోజు జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ డీకే బాలాజీ గారి పనితీరు అందరినీ ఆకట్టుకుంది. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలను ఆయన ఎంతో ఓపికగా ఆలకించారు.ప్రత్యేక శ్రద్ధ అర్జీదారుల సమస్య తీవ్రతను బట్టి వెంటనే సంబంధిత అధికారులను అక్కడికక్కడే పిలిపించి, ఆ సమస్యను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.మర్యాదపూర్వక ప్రవర్తన అధికారులు అర్జీదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, వారికి వాస్తవ విషయాలను స్పష్టమైన ఎండా ర్స్ మెంట్ ద్వారా తెలియజేయాలని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. జిల్లా యంత్రాంగం ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, ప్రతి సమస్యకు సరైన పరిష్కారం చూపాలి.- డీకే బాలాజీ, జిల్లా కలెక్టర్.104 అర్జీల నమోదుసోమవారం నాటి మీ కోసం కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా మొత్తం 104 అర్జీలు నమో దయ్యాయి. రెవెన్యూ, సంక్షేమ పథకాలు, సాగునీరు, మరియు మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారు.పాల్గొన్న ఉన్నతాధికారులుఈ కార్యక్రమంలో శిక్షణలో ఉన్న కలెక్టర్ నమ్రత అగర్వాల్, డిఆర్ఓ చంద్రశేఖర రావులతో పాటు వివిధ శాఖల జిల్లా అధికా రులు పాల్గొన్నారు. డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, వ్యవసాయ అధికారి పద్మావతి మరియు సంక్షేమ శాఖ అధికారులు కలెక్టర్ ఆదేశాల మేరకు అర్జీలను పరిశీలించారు.సమస్యల పరిష్కారంలో కలెక్టర్ చూపిస్తున్న వేగం పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

ప్రజాభూమి

జనరల్ 13

మంగళవారం 28, ఏప్రిల్ 2026


# ప్రతి గింజా కొనుగోలు చేస్తాం



- రైతులకు మంత్రి కందుల దుర్గేష్ భరోసా
- ధాన్యం కొనుగోలుపై మంత్రి కందుల దుర్గేష్ స్పెషల్ ఫోకస్..సమిశ్రగూడెం వద్ద రోడ్డుపై ఆగి ధాన్యం రాశులను పరిశీలించిన మంత్రి దుర్గేష్

ప్రజాభూమి ప్రతినిధి - నిడదవోలు

ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. నిడదవోలు నియోజకవర్గ పర్యటనలో భాగంగా సోమవారం సమిశ్రగూడెం మీదుగా ప్రయాణిస్తున్న మంత్రి కందుల దుర్గేష్ రోడ్డు పక్కన ఆరబోసిన ధాన్యం బస్తాలను చూసి తన వాహనాన్ని ఆపి రైతుల వద్దకు వెళ్లారు. నేరుగా రైతులు, కూలీలతో ముచ్చటించిన మంత్రి దుర్గేష్ ధాన్యం కొనుగోలులో వారికి ఎదురవుతున్న ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణలో జాప్యం జరగకూడదని, అక్కడి నుంచే సివిల్ సప్లై డీఎం, జిల్లా ఉన్నతాధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మిల్లర్ల వల్ల ఎదురవుతున్న సమస్యలను రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి దుర్గేష్ తమ వద్దకు వచ్చి సమస్యలు వినడం పట్ల రైతులు, కూలీలు సంతోషం వ్యక్తం చేశారు. వారితో సరదాగా ముచ్చటించిన మంత్రి .. తనతో ఫోటో దిగాలని కోరిన కూలీలు, రైతుల విన్నపాన్ని మన్నించి వారితో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ "తూర్పుగోదావరి జిల్లాలోనే అత్యధిక ధాన్యం పండించే ప్రాంతం నిడదవోలు. ఇక్కడి రైతులకు ఏ చిన్న సమస్య వచ్చినా నా కార్యాలయ అధికారులకు నేరుగా ఫోన్ చేయవచ్చు. ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా చూసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది." అన్నారు.

జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్పీ

## పెట్రోల్ కొరత దృష్ట్యా ఏలూరులో సుడిగాలి పర్యటన

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఏలూరు జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందనే వదంతుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, జిల్లా అధికారులతో కలిసి ఏలూరు పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఏలూరులోని ఫైర్ స్టేషన్ భారత్ పెట్రోలియం బంకును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పెట్రోల్ బంకులో ఉన్న డీజిల్, పెట్రోల్ నిల్వలపై యజమానిని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి, సర ఫరాలో ఎటువంటి అంతరాయం లేదని నిర్ధారించారు. ఈ పర్యటనలో ఆయిల్ కంపెనీ ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొని ప్రస్తుత డిమాండ్, సరఫరా గొలుసు గురించి వివరించారు. జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ సంయుక్తంగా ప్రజలకు సూచనలు చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న పెట్రోల్ కొరత వార్తలు కేవలం వదంతులే. వాటిని నమ్మి ఆందోళన చెంద వద్దన్నారు. జిల్లా ప్రజల అవసరాలకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ఆయిల్ కంపెనీల నుండి నిరంతరం సరఫరా జరుగుతుందని వివరించారు. డీజిల్ కొరత ఏర్పడుతుందనే భయంతో ట్యాంకులు నింపుకోవద్దు. మీ నిత్య అవసరాలకు ఎంత కావాలో అంత మాత్రమే కొనుగోలు వాహనదారులకు తెలియజేశారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించినా లేదా వదంతులు వ్యాప్తి చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్, ఏలూరు డీఎస్పీ డి శ్రావణ్ కుమార్ ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా ప్రజల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచుతుంది. ఇంధన సరఫరాలో ఎటువంటి ఆందోళన అవసరం లేదు. అని జిల్లా ఎస్పీ కలెక్టర్ భరోసా ఇచ్చారు.

చల్లని మజ్జిగతో మర్యాద....

## మంత్రి నిమ్మల ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లులో ధర్మారావు ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఏటా వేసవిలో ఏర్పాటు చేసే మజ్జిగ చలివేంద్రాలను సోమవారం మూడు ముఖ్య కూడలి ప్రాంతంలో కూటమి నాయకులతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభించారు. స్థానిక భీమవరం రోడ్డులో ఛాంబర్స్ కళాశాల ఆర్చి వద్ద, గాంధీ బొమ్మల సెంటర్, పెద్ద గోపురం సెంటర్లలో మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేసి మండుటెండలో బాటసారుల దాహార్తిని తీరుస్తున్నారు. ఆయన స్వయంగా అందరికీ మజ్జిగ ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండుటెండలో బాటసారులు, గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు చల్లని మజ్జిగతో మర్యాద చేసి దాహార్తిని



తీర్చాలన్న ఆశయంతోనే చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ధర్మారావు ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, వాడపల్లి దేవస్థాన ట్రస్ట్ సభ్యురాలు పెండ్యాల భవాని, క్షీరా రామలింగేశ్వర




స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మీసాల రాము, కూటమి నాయకులు గండేటి వెంకటేశ్వరావు, ఉన్నమట్ల కబర్ది, బోనం చినబాబు, కర్నేన గౌరు నాయుడు, తులా రామలింగేశ్వరరావు, బోనం నాని,పీతల శ్రీనివాస్, మామిడి శెట్టి పెద్దిరాజు, రుద్రరాజు సత్యానారాయణ రాజు, పొట్నూరి శ్రీనివాస్, పసుపులేటి రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఇబ్బందులు పట్టించుకోని కూటమి ప్రభుత్వం

రాష్ట్రంలో డీజిల్ సంక్షోభం -ప్రజల కష్టాలపై మండిపడ్డ డాక్టర్ పినిపే శ్రీకాంత్

ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం



రాష్ట్రంలో నెలకొన్న డీజిల్ కొరతపై కూటమి ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ అమలా పురం నియోజకవర్గం అసెంబ్లీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. సోమవారంఅమలాపురం స్థానిక రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్దకు స్వయంగా వెళ్లిన ఆయన, డీజిల్ కోసం గంటల తరబడి వేచిచూస్తున్న వాహన దారుల ఇబ్బందులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా డాక్టర్ పినిపే శ్రీకాంత్ మాట్లాడుతూ. "రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే పాలనా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. డీజిల్ వంటి నిత్యావసర ఇంధనం లభించక రవాణా రంగం కుదేల వుతుంటే, ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం దురదృష్టకరం. బంకుల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ప్రజలు అల్లాడు తున్నా పట్టించుకునే నాథుడే లేడు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని తక్షణమే ఇంధన సరఫరాను పునరుద్ధ రించాలని, ప్రజల ఇబ్బందులను తొలగించాలని" డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు ,గన్నవరం నియోజకవర్గ కో-ఆర్డినే టర్ గన్నవరపు శ్రీనివాసరావు ,రాజోలు నియోజకవర్గ కో ఆర్డినేటర్ పాముల రాజేశ్వరి ,రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జిన్నూరి బాబీ అమలాపురం పరిశీల కులు కటకంశెట్టి ఆదిత్య రాష్ట్ర కార్య దర్శులుశ్రీనురాజు, వంటెద్దు వెంకన్నాయుడు, పాటి శివ, సంసాని నాని పొగాకు శ్రీను, కొనుకు బాపూజీ ,ఇళ్ల శేషారావు ,కొనుకు గౌతమి,మట్టపర్తి నాగేంద్ర ,తిక్క ప్రసాద్ మరియు రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ, మండల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాల ఏర్పాటులో దాతల సేవలు అభినందనీయం

-ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ప్రజాహిత సేవలను ముందుకు నడిపించేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. నగరంలోని 34వ డివిజన్ లో శ్రీ విజయగణపతి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. తొలిరోజు వాహనదారులు, పాదచారులకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేసిన ఎమ్మెల్యే, నగరంలోని ప్రధాన కూడళ్లతో పాటు అవసరమైన ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పేదలు అధికంగా నివసించే ప్రాంతాల్లో ఈ సేవలు అందించడం ముఖ్యమని పేర్కొన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన టిడిపి నాయకులు మరియు దాతలను ఆయన అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

## పేదలకు ఉచితంగా కళ్ల జోళ్ల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామంలో గాంధీ మెగా ఫౌన్ డేషన్ వ్యవస్థాపకులు గొట్టు ముక్కల గాంధీ భగవాన్ రాజు సోమవారం అమరావతి కంటి ఆసుపత్రి ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి నిరుపేదలు అయిన వారికి గాంధీ భగవాన్ రాజు సొంత ఖర్చు తో139మందికి ఉచితంగా కళ్ల జోళ్లు ఉచితం గా పంపిణీ చేశారు .అలాగే పూలపల్లి గ్రామ పంచాయితి పారిశుధ్య సిబ్బంది కి గాంధీ మెగా ఫౌన్ డేషన్ ద్వార 8మంది కి ఒక్కొకరికి 2 జతలు చొప్పున బట్టలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జేపీ, శ్రీహరి రాజు, గుబ్బల ప్రసాద్ నిన్నబోయిన నాగరాజు గూడూరి లక్ష్మణ్ గోనేటి రామకృష్ణ పంచాయతీ కార్యదర్శి పాల శ్రీనివాస్, అమరావతి కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువుల పూడిక తీత పనులు వేగవంతం

జల్ ధార్ జల హారతి కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

జల్‌ధార్ జలహారతి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆగిరిపల్లి మండల పరిధిలో చెరువులు, ఫీడర్ చానళ్ల పనులు వేగంగా కొనసాగుతున్నాయి. శోభనాపురం గ్రామంలో చెరువు పూడిక తీత పనులను ఏపీఓ షిఖా వలి, ఎంపీడీవో అబ్దుల్ సలాం పర్యవేక్షించారు. పూడిక తీత కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నక్కన బోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులకు వచ్చిన కార్మికులకు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో డోర్ టు డోర్ కలెక్షన్, శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అబ్దుల్ సలాం మాట్లాడుతూ చెరువుల పూడిక తీత వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి రైతులకు సాగునీరు సమృద్ధిగా అందుతుందని తెలిపారు. అలాగే భూగర్భ జలాలు పెరిగి పంటల ఉత్పత్తి మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

# రైతాంగానికి డీజిల్, పెట్రోల్ కొరత రానివ్వద్దు - మంత్రి నిమ్మల

ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

రైతాంగానికి, ఆక్వా, ఇతర అత్యవసర వినియోగాలకు డీజిల్, పెట్రోలు కొరత లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన సోమవారం పశ్చిమగోదావరి జిల్లాలో బంకుల్లో డీజిల్,పెట్రోల్ కొరతపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కృత్రిమ కొరతను అదునుగా తీసుకొని పెట్రోల్ డీజిల్ బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల అనంతరం పెట్రోలు డీజిల్ ధరలు పెరుగుతాయని సోషల్ మీడియాలో వస్తున్న అపోహలు నమ్మవద్దన్నారు. గత సంవత్సరం ఇదే ఏప్రిల్ నెలలో 92లక్షల 59 వేల లీటర్ల డీజిల్ వాడితే నేడు 74 లక్షల 23 వేల లీటర్లు సప్లై జరిగిందన్నారు. అర్థాంతరంగా హెచ్.పీ. పి ఎల్, బిపిసిఎల్, ఐఓసీ, జియో వంటి కంపెనీలు రెండు రోజులుగా సప్లై తగ్గించడంతో కొంత సమస్య వచ్చిందన్నారు. సాంకేతిక కారణాలతో మూడు రోజు



లు పవర్ కట్, ఆక్వా మరియు ధాన్యం కోతలు వంటి పనులతో తాత్కాలిక డిమాండ్ పెరిగిందన్నారు. రైతులకు, ఆక్వాకు ప్రాధాన్యత ఇస్తూ కూపన్ సిస్టం పెట్టడం జరిగిందన్నారు. రెవెన్యూ, వ్యవసాయ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. డీజిల్ బ్లాక్ చేసి ప్రజలను ఇబ్బంది పెడితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. వాస్తవ డిమాండ్ కంటే సప్లైను పెంచడం వల్ల ఒకటి రెండు రోజుల్లో సమస్య తీరిపోతుందన్నారు.

## దళిత డప్పు కళాకారుడిపై దాడి ఆరోపణలపై స్పీకర్‌పై చర్యలు తీసుకోవాలి

-దళిత సేన వినతి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

దళిత డప్పు కళాకారుడిపై దాడి జరిగిన ఘటనపై రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని జగ్జీవన్ రామ్ చర్మకారుల కార్మిక సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఏలూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవి ప్రకాష్, పశ్చిమగోదావరి జిల్లా దళిత సేన అధ్యక్షుడు చీలి మోహనరావు, ఏలూరు జిల్లా దళిత సేన ఇంచార్జ్ గుంటూరు నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో డప్పు కళాకారులు మరియు చర్మకారుల హక్కుల పరిరక్షణలో భాగంగా ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో దళిత డప్పు కళాకారుడిపై బహిరంగంగా దాడి జరిగిందని ఆరోపించారు. ఈ ఘటనపై సంబంధిత అధికారుల ద్వారా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కేసు నమోదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ అంశంపై జోక్యం చేసుకుని దళిత కళాకారుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం అభివృద్ధి కోసం తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

## జగన్‌పై అసత్య ప్రచారాలపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు


ప్రజాభూమి ప్రతినిధి - తుని



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాకినాడ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు అందింది. సోమవారం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జులు ఎస్పీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈనెల 9వ తేదీన జగన్‌పై తప్పుడు ప్రచారం చేసిన ఏబీఎన్ రాధాకృష్ణ మరియు ఇతర వ్యక్తులపై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పోలీస్ స్టేషన్లలో ఇప్పటికే ఫిర్యాదులు చేసినట్లు నేతలు పేర్కొన్నారు. అయితే ఫిర్యాదులు అంది రోజులు గడుస్తున్నా పోలీసులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో మరోసారి ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం అసత్యాలు ప్రచారం చేసే వారిని చట్టపరంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు నియోజకవర్గాల ఇంచార్జులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సవరప్పలెంలో స్వామి వార్ల కళ్యాణ ఆహ్వాన మహోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం



అమలాపురం రూరల్ మండలం సవరప్పలేం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ సత్య నారాయణ ఆదిత్య విశ్వేశ్వర అంబిక గణపతి పంచాయతనం పురాతన ఆలయంలో సోమవారం ఉదయం నుంచి ఏకాదశి అభిషేఖం తదుపరి గణపతి పూజ పుణ్యాహవాచనం, పంచ క్వయం, ఆరాధన ప్రాసన, మార్గిన,త్రిశూల పూజ, చక్ర అర్చన, ధ్వజ రోహణ. కల్యాణ మూల మంత్ర హోమాలు, సాయత్రం శ్రీ రమా వీరవెంకట సత్యనారా యణ స్వామి మరియు శ్రీ పార్వతీ విశ్వేశ్వర స్వామి దివ్య కల్యాణం అంగ రంగ వైభవంగా బ్రహ్మశ్రీ వెలవల పల్లి వీర వెంకట సత్యనారా యణ శివచార్య ( శర్మ) , కల్యాణబ్రహ్మ శ్రీ మగాపు సూర్య మల్లేశ్వర శర్మ ( సురేష్) తాత పూడి అయిన పాల గోత్రికులు, గ్రామ ప్రజలు, మహిళలు,భక్తులు ఆలయ కమిటీ సభ్యులు అధవర్యం లో అంగ రంగ వైభవంగా జరిగిందని. వచ్చే శుక్రవారం ఉదయం శ్రీ చక్ర స్నానం పూజ,వచ్చే శనివారం ఉదయం 8.30 నుండి శ్రీ సత్య నారాయణ స్వామి వారి సామూహిక వ్రతాలు, అనంతరం 11.00 గంటల నుండి అన్న సమారధన తదుపరి సాయంత్రం 7.00 గంట లకు శ్రీ పుష్ప యాగం జరుగును. కావున ఈ పవిత్ర మాహోత్యం లో భక్తులు తప్పక విచ్చసి స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామికి సప్త ప్రదక్షిణ సేవ

అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పాలకొల్లు పట్టణంలో వేం చేసి యున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము నందు తేదీ 27.4.2026 సోమవారం అనగా ఈరోజు సాయంత్రం గం. 5.30 నిమిషాలకు మాడవీధులలో శ్రీ స్వామివారి చుట్టూ ఏడు ప్రదక్షిణాలు పూర్తిచేసి శ్రీ స్వామివారిని అమ్మవార్లను దర్శించుకున్నారు. సప్త ప్రదక్షిణాలలో పాల్గొన్న భక్తుల సంఖ్య 250 మంది పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ మీసాల రామచంద్ర రావు, ఆలయ సూపరింటెండెంట్ పి . వాసు,ఆలయ ప్రధాన అర్చకులు సూర్య అనిల్ కుమార్, అర్చకులు వీరబాబు, పాల్గొన్నారు. తద నంతరం రాత్రి గం. 7.00 లకు దూపాసేవ, మరియు రాత్రి గం. 7.30 నిమిషాలకు పంచహారతుల సేవ జరిగింది .

## ప్రజలకు మౌలిక వసతులు కల్పనకు అధికారులు కృషి చేయాలి



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్ళపూడి లోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల పంచాయతీ సెక్రటరీలు, స్పెషల్ ఆఫీసర్లు మరియు పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో వీధులలో తగినంత స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని కచ్చితంగా నిర్వహించాలని, ప్రజలకు ఎక్కడా మంచినీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ లక్ష్యమని, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య సంఘం..




ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అమలాపురం వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘ పచ్చిగోళ్ళ జనార్దన రావు కళ్యాణ మండపం వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. బాటసారులు దాహార్తిని తీర్చేందుకై ఈ మజ్జిగ చలివేంద్రము వేసవి కాలం ఉన్నంతకాలం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు నంబూరి విశ్వనాథం, అధ్యక్షుడు యర్రమిల్లి విశ్వేశ్వరరావు, కార్యదర్శి నూలు సూరిబాబు, కోశాధికారి శ్రీఖాకోలపు రాంపండు తదితరులు పాల్గొని వారి సేవలను అందించారు.

## విఆర్ పురం పి డి ఎఫ్ ఆప్షన్ ఫారమ్‌ల గడువు పెంపు

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.



విఆర్‌పురం మండలానికి చెందిన నాన్-ఎస్టీ ప్రాజెక్ట్ డిస్ప్లేస్డ్ ఫ్యామిలీస్ (పి డి ఎఫ్ స్) పునరావాస ప్రక్రియలో భాగంగా సమర్పించవలసిన ఆప్షన్ ఫారమ్‌ల గడువును పెంచుతున్నట్లు, చింతూరు ఐటీడీఏ పీవో శుభాంనోక్వల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విఆర్‌పురం మండలానికి చెందిన నాన్-ఎస్టీ ప్రాజెక్ట్ డిస్ప్లేస్డ్ ఫ్యామిలీస్ (పి డి ఎఫ్ స్) పునరావాస ప్రక్రియ లో భాగంగా సమర్పించవలసిన ఆప్షన్ ఫారమ్‌ల గడువును ముందుగా 28.04.2026 వరకు నిర్ణయించబడిందని అన్నారు. కానీ కొంతమంది లబ్ధిదారులు తమ ఆప్షన్ ఫారమ్‌లను ఇంకా సమర్పించకపోవడం గమనించబడినందున వారికి మరో అవకాశం కల్పించేందుకు గడువును 30.04.2026 వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు. కాబట్టి విఆర్‌పురం మండలానికి చెందిన నాన్-ఎస్టీ (పి డి ఎఫ్ స్) అందరూ ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకొని, తమ ఆప్షన్ ఫారమ్‌లను పూర్తిగా నింపి 30.04.2026 తేదీ లోపు సంబంధిత ఎంఆర్‌ఓ కార్యాల యంలో తప్పనిసరిగా సమర్పించవలసిందిగా కోరారు. అందువల్ల లబ్ధిదారులందరూ ఈ విష యాన్ని అత్యంత ప్రాముఖ్యతతో తీసుకొని, వెంటనే తమ ఆప్షన్ ఫారమ్‌లను సమర్పించి పునరావాస ప్రక్రియను వేగవంతం చేయడానికి సహకరించవలసిందిగా పేర్కొన్నారు.

## కొత్తపేట పెట్రోల్ బంకుల్లో డీజిల్ కొరత

-నిరసనకు దిగిన రైతులు, వాహనదారులు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



కొత్తపేటలోని పెట్రోల్ బంకుల్లో డీజిల్ కొరత ఏర్పడడంతో వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ వరి కోత మిషన్లకు అవసరమైన డీజిల్ పోయకుండా ఇబ్బందులు పెడుతున్నారంటూ ఆదివారం రైతులు కొత్తపేటలోని ఒక పెట్రోల్ బంక్ వద్ద ధర్నాకు దిగారు. స్థానిక మారుతి సెంటర్లో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వద్దకు డీజిల్ కోసం రైతులు టిన్నులతో రాగా డీజిల్ పోయకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీం తో వాహనదారులు, రైతులు కలిసి రోడ్ పై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో రోడ్డుపై. వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలిసిన వెంటనే కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తక్షణమే స్పందించి రైతులకు డీజిల్ సక్రమంగా సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్, పోలీసులను ఎమ్మెల్యే ఆదేశించారు. దీంతో అధికారులు రంగప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి, ప్రాణాలను రక్షించుకోండి

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.



రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అతివేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వాడకం వంటి వాటిని పూర్తిగా మానేయాలి. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చు అని ఎటపాక సీఐ కన్నప్పరాజు అన్నారు. స్థానిక విఆర్ పురం గ్రామంలో ఉన్న సంత యందు హెల్మెట్ అవేర్నెస్ మీటింగ్ మైనర్ డ్రైవింగ్ అవేర్నెస్ మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సోమవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనాలను నడిపే ప్రతి ఒక్కరూ ట్రాపిక్ రూల్స్ పాటించాలని, పరిమితి వేగంతోనే వాహనం నడపాలనీ, మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరం అని, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడటం, మెసేజ్ చేయడం వంటివి చేయకూడదనీ, మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సాదిక్, స్తానిక ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు బాసటగా- కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రాష్ట్రంలో ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మొక్కజొన్న పంట సాగు గణనీయంగా పెరిగినప్పటికీ, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే విషయ మై కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల బాబ్జి ఆధ్వర్యంలో మాట్లాడుతూ వరి పంటతో పాటు మొక్కజొన్నను కూడా పెద్ద ఎత్తున పండించిన రైతులకు సరైన మార్కెట్ లభించకపోవడంతో నష్టాలు వాటిల్లుతున్నాయని, ప్రస్తుతం మొక్కజొన్నకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ.2400 ఉన్నప్పటికీ, డిమాండ్ లేకపోవడం కారణంగా మధ్యవర్తులు రూ.1500 నుంచి రూ.1600 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. దీంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాల్లో కూరుకుపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మార్చి నెలలోనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం కేంద్రాన్ని కోరినప్పటికీ, ఇప్పటివరకు చర్యలు చేపట్టకపోవడం రైతుల్లో ఆందోళనకు దారితీసింది. ముఖ్యంగా కోనసీమ జిల్లాలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలో కొత్తపేట



నియోజకవర్గానికి చెందిన పలువురు రైతులు ఎమ్మెల్యే బండారు సత్యానందరావును కలిసి తమ సమస్యలను వివరించారు. ఆయన ఈ అంశాన్ని రాష్ట్ర వ్యవసాయ మంత్రికి తెలియజేసినట్లు సమాచారం. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి, త్వరితగతిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. ముఖ్యంగా నాబార్డు ద్వారా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మొక్కజొన్న పంటకు సరైన ధర లభించేలా చర్యలు తీసుకోకపోతే రైతుల పరిస్థితి మరింత విషమించే ప్రమాదం ఉందని వ్యవసాయ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వీరేష్, కాసా విద్యాసాగర్, పల్లి కుమార్ రాజా (యేసు) తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వాటర్ ప్లాంట్ కబ్జాను కాపాడండి.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

వైయస్సార్ కాలనీలో ప్రభుత్వ వాటర్ ప్లాంట్ కబ్జా నుండి కాపాడి ప్రజలకు త్రాగునీర్ వసతులు కల్పించాలని డివైఎఫ్ఐ ఏలూరు నగర కార్యదర్శి పి శివశంకర్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆ వివరాలను పి శివశంకర్ ఏలూరులో పత్రికలకు విడుదల చేశారు. వైయస్సార్ కాలనీ ప్రజల త్రాగునీటి అంశాల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ విషయంలో అక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు.

కాలనీ ప్రజలకు ఉచితంగా లేదా నాన్న మాత్రం త్రాగునీ రంజాన్ ప్రభుత్వం వాటర్ ప్లాంట్ ను కొంతమంది అధికార పార్టీ నాయకులు కబ్జా చేసి వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్నా రని చెప్పారు వాటర్ ప్లాంట్ అద్దెకు తెచ్చుకుని ఆ ప్లాంట్ ను ప్రైవేట్ వ్యక్తుల ద్వారా వచ్చే అద్దెను దుర్వినియోగ పరుస్తున్నారని చెప్పారు. ఇంతకుముందు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఏమాత్రం స్పందించలేదని, అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ వ్యవహరించాలని విమర్శించారు వైయస్సార్ కాలనీలో ప్రజలకు త్రాగునీటి వసతిని ఉచితంగా కల్పించాలని ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ఈ సందర్భంగా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు.

## పెట్రోల్ డీజిల్ సరఫరాపై మండల స్థాయి అధికారులతో సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

పెట్రోల్, డీజిల్ సరఫరాపై రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాలో డీజిల్ సమస్యపై జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ తో కలిసి డివిజినల్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ఇతర రాష్ట్రాలకు తరలిపోకుండా చెక్ పోస్ట్ లు ఏర్పాటుచేసి పటిష్టమైన నిఘా పెట్టాలన్నారు. తహసీల్దార్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు తమ




పరిధిలోని బంక్ లలో పెట్రోల్, డీజిల్ నిల్వలు పూర్తిగా అయిపోకుండా ముందుగానే ట్యాంకర్లు ఇండెంట్ చేసేలా బంక్ యజమానులతో మాట్లాడాలన్నారు. బంక్ ల వద్ద ఎక్కువ రద్దీ లేకుండా చూడాలన్నారు. రబీ ధాన్యం రవాణా చేసే వాహనాలకు, ఆక్వా చెరువుల అవసరాలకు ప్రాధాన్యతను ఇచ్చి డీజిల్ అందిస్తున్నాని, మీ కోసం మేమున్నామని, మీకు ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్న సందేశాన్ని రైతులు, ఆక్వా రైతులకు రైతు సేవా కేంద్రాల సిబ్బంది ద్వారా తెలియజేయాలన్నారు. రైతుల సమస్యలను రైతు సేవ కేంద్రాల సిబ్బంది ద్వారా తెలుసుకుని వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, ట్రైనీ కలెక్టర్ సిహెచ్. శ్రవణ్ కుమార్ రెడ్డి, డిఎస్ఓ బాబు విలియమ్స్, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, ప్రభృతులు పాల్గొన్నారు.

కాకినాడ పట్టణంలోని పెట్రోల్ బంకులను తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్

- బంకుల వద్ద ఇంధన వినియోగదారులతో నేరుగా మాట్లాడి ఇంధన అవసరతను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్..
- అపోహలు నమ్మకండి.. పెట్రోల్ డీజిల్ సరఫరా సక్రమంగా జరుగుతుంది..
- ప్రజలు అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయవద్దని వాహనదారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్, ఎస్పీ బిందు మాధవ్..
- బంకు యజమానులు బల్క్ అమ్మకాలకంటే సాధారణ వాహన వినియోగదారులకు, వరి పంట కోతలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాని ఆదేశించిన జిల్లా కలెక్టర్..
- బంకులకు వచ్చిన స్టాక్ ను సక్రమంగా పంపిణీ జరిగేలా జిల్లాలో బంకుల వద్ద రెవిన్యూ, పౌరసరఫరాలు, పోలీస్ అధికారులతో నిరంతరం పర్యవేక్షణ..



కాకినాడ

ఇంధన కొరతపై ప్రజలు అపోహలు నమ్మి భయాందోళనకు గురికావద్దని, జిల్లాలో ఇంధన కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కాకినాడ పట్టణం జీజీహెచ్ దగ్గర ఉన్న జ్యోతి బాపూలే విగ్రహం వద్ద ఉన్న హెచ్పీసీఎల్, కల్పన సెంటర్ వద్ద ఉన్న ఐఓసీఎల్ పెట్రోల్ బంకులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఇతర అధికారులతో కలిసి తనిఖీ చేసారు. బంకు యజమానులతో మాట్లాడి స్టాకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బంకుల వద్ద ఇంధన వినియోగదారులతో జిల్లా కలెక్టర్, ఎస్పీ నేరుగా మాట్లాడి ఇంధన అవసరతను అడిగి తెలుసుకున్నారు. అవసరానికి మించి ఎవరు పెట్రోల్, డీజిల్ కనుగోలు చేయవద్దని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఇంధన కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇంధన కొరతపై ప్రజలు అపోహలు నమ్మవద్దని.. జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా సక్రమంగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రధానంగా బంకు యజమానులు బల్క్ అమ్మకాలకంటే సాధారణ వాహన వినియోగదారులకు, వరి పంట కోతలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వినియోగదారులు ఇబ్బందులు పడకుండా సజావుగా పెట్రోల్, డీజిల్ సరఫరా చేయాలని, బంకులకు వచ్చిన స్టాక్ ను సక్రమంగా పంపిణీ జరిగేలా జిల్లాలో బంకుల వద్ద రెవిన్యూ, పౌరసరఫరాలు, పోలీస్ అధికారులతో నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్, ఎస్పీ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్ఎస్ఎస్ సత్యనారాయణ రాజు, ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజు, కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజా భూమి ప్రతినిధి-ఏర్పేడు.

సోమవారము శాఖా గ్రంథాలయము, శ్రీకాళహస్తి నందు వాసిరెడ్డి నాయక రాజులలో ప్రసిద్ధి పొందిన ప్రభువు, అమరావతి సంస్థాన పాలకుడు, కవి పండిత పోషకుడు, మంచి పరిపాలనాదక్షుడు రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు .జయంతి వేడుకలను ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రెడ్డి వారి గురవారెడ్డి .సమక్షంలో ఘనంగా నిర్వహించడమైనది. రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు . చిత్రపతము నకు పులహారము వేసి జ్యోతి ప్రజ్వలనం గావించి కొబ్బరి కాయ కొట్టి వారి గురించి స్మరించుట జరిగినది. తదుపరి చైర్మన్ మాట్లాడుతూ 28-04-2026 వ తేది నుండి 06-06-2026 వ తేది వరకు ఉదయం 8.00 గంటల నుండి 11.00 గంటల వరకు "ఉచిత వేసవి విజ్ఞాన శిబిరాలను" నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి తెలిపారు. ఈ సందర్భముగా ఉచిత వేసవి విజ్ఞాన శిబిరాలకు సంభందించిన బ్రోచర్లను ఆయన విడుదల చేశారు.

రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ .సారధ్యంలో ఈ సంవత్సరం వేసవి విజ్ఞాన శిబిరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. పిల్లలు గ్రంథాలయాలకు వేచ్చేలా వారిలో పుస్తక పఠనంతొ పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకునేలా వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, వారిలో శారీరక మానసిక వికాసాన్ని పెంచే కృషిలో భాగంగా ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరం నందు 5 నుండి 10వ తరగతి వరకు చదువుచున్న విద్యార్ధులకు మెడిటేషన్, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీష్,ఇంగ్లిష్ గ్రామర్,కథలు చెప్పడం వారిచే చెప్పించడం, పేపర్ క్రాఫ్ట్,గుడ్ హ్యాండ్ రైటింగ్, తెలుగు పద్యాలు,తెలుగు గ్రామర్,వ్యక్తిత్వ వికాసం, జనరల్ నాలెడ్జ్ మరియు ఇతర అంశాలపై ఉచితముగా శిక్షణ ఇస్తామన్నారు. కావున పిల్లల తల్లిదండ్రులు,పాఠశాల యాజమాన్యం వారు వారి పిల్లలను ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొనేల ప్రోత్సహించవలసినదిగా తెలిపారు. ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొనుటకు ఆసక్తి వున్న విద్యార్థిని, విద్యార్థులు, పై తెలిపిన అంశాలలొ ఉచితముగా శిక్షణ ఇవ్వడానికి ఆసక్తిగల టీచర్లు,రిటైర్డ్ ఉద్యోగులు, రచయితలు, కవులు, స్వచ్చంద సంస్థలు రిసోర్స్ పర్సన్స్ ఎవరైనా వుంటే వారు స్థానిక గ్రంథాలయ అధికారి హరిక్రిష్ణ ని సంప్రదించవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి చెన్ను రాఘవులు యాదవ్ .హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు పులి రాధాకృష్ణయ్య ,ఆనందయ్య. ఎస్ ఎస్ ఆర్. అకాడమీ మంజునాథ్, హ్యాండ్ రైటింగ్ ఉపాధ్యాయులు మెరుం మహావీర్ ,గ్రంథాలయ అధికారి ఎ.హరికృష్ణ , పాఠకులు పాల్గొన్నారు.

## నాటు సారా పై దాడి కేసు నమోదు



ప్రజా భూమి ప్రతినిధి - నూజివీడు

నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా చాట్రాయి మండలం పోతనపల్లి పెద్ద తండా గ్రామంలో దాడులు నిర్వహించి సారా తయారికి సిద్ధంగా ఉంచిన 50 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలిపాడు, అలాగే ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలాల్లో నాటు సారా తయారీ, నిల్వ, విక్రయాలు, బెల్ట్ షాపుల నిర్వహణపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ బెల్లం సరఫరాదారులు, ఊట నిల్వ చేసే భూ యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రీ సెల్విని కలిసిన అసిస్టెంట్ కలెక్టర్.




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

అసిస్టెంట్ కలెక్టర్ గా నియమితులైన శ్రవణ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కి పూలమొక్కను అందించి శ్రవణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ఆదేశాలతో ఆయన జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్ గా వివిధ శాఖల పనితీరు గురించి శిక్షణ తీసుకుంటారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులు.




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లా కలెక్టరు ఛాంబర్లో సోమవారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్విని మర్యాద పూర్వకంగా కలిసి ఏపి చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులు వి.గాంధీబాబు పూలమొక్కను అందజేసారు. జిల్లాలో ఒక్కరోజు కార్యక్రమంలో భాగంగా పర్యటించిన కార్యక్రమాలు, అధికారులతో రివ్యూచేసిన అంశాలను జిల్లా కలెక్టరుకు వివరించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి పి.శారద, జిల్లా బాలల సంరక్షణ అధికారి సి. హెచ్.సూర్యచక్రవేణి పాల్గొన్నారు.